తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 106, పేజీలు : 10+4 వెల : 6.50



ఆదివారం గత వారంలో ముఖ్యమైన పరిణామాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


## ఆర్జేడి ఎమ్మెల్యే, ఎంపి ఇళ్లలో సిబిఐ సోదాలు

5లో

## బెంగాల్‌ను త్యాగం చేస్తే కాంగ్రెస్‌కు మద్దతు: మమత

## జూన్ 15 లోగా ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

### -మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,మే16, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్‌ల కోసం దరఖాస్తులన్నింటిని పరిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు అందిన అభ్యర్ధనలన్నింటిని పరిశీలిస్తున్నామన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు అందివ్వాలనే ఉద్దేశానికి అనుగుణంగా కరెంటు కనెక్షనులను జూన్ 15లోగా మంజూరు చేస్తామన్నారు. ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంగళవారం ఇంధనశాఖ నుంచి విడుదలైన ప్రకటనలో సీఎం జగన్ తీసుకుంటున్న పకడ్బంది చర్యలతో రైతులకు వ్యవసాయానికి పగటిపూట విద్యుత్తును తొమ్మిది గంటలపాటు నిరాటకంగా అందిస్తోందన్నారు. రైతులకు పగటిపూటఅందించే విద్యుత్తు విషయంలో ఇబ్బందులుండకూడదన్నారు. ≫2



## వడగాడ్పులతో విలవిల

### నిప్పుల కొలిమిలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

$48^0$లకు చేరిన ఉష్ణోగ్రతలు

వడదెబ్బకు ఏపిలో ఆరుగురు, తెలంగాణలో ముగ్గురు మృతి

పోలవరంలో వంద ఎకరాల్లో వరికుప్పలకు మంటలు

మరో 3 రోజులు ఇదే పరిస్థితి

**న్యూస్‌నెట్ వర్క్/ప్రభాతవార్త**

వాయువ్య భారతదేశం నుంచి వీస్తున్న ఉష్ణగాలుల ప్రభావంతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు స్థాయిని మించి గరిష్టానికి చేరుకున్నాయి. ఏకంగా 45 నుంచి 48 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు రోడ్లపైకి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర తీరంలోని ప్రాంతాల్లో తేమతో కూడిన వాతావరణం కొనసాగడంతో ఉక్కపోతలు అధికంగాఉన్నాయి. రాత్రివేళల ఉష్ణోగ్రత్తల్లో కూడా స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్రప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. తెలంగాణలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నల్గొండ ప్రాంతాల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంది. మంచిర్యాలలో ≫2



## నైరుతి పవనాలు 4 రోజులు ఆలస్యం!

### జూన్ 4న కేరళలోకి ప్రవేశం?

ఈ యేడు సగటున సాధారణ వర్షపాతమే

సీజన్ ద్వితీయార్థంలో 67% వర్షపాతం ఉండొచ్చని అంచనా

కొన్నిచోట్ల అధిక వర్షపాతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కేరళలోకి కొంచెం ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. జూన్ 4వ తేదీకి నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉందని వెల్లడించింది. సాధారణంగా ఏటా జూన్ 1నకేరళలోకి రుతుపవనాలుప్రవేశిస్తాయి. ఈఏడాది మాత్రం కాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్1న కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ≫2

# ప్రతి అడుగులోనూ మంచి చేస్తున్నాం



మంగళవారం బాపట్ల జిల్లా నిజాంపట్నంలో 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' సాయం లబ్దిదారుల ఖాతాల్లో జమచేసిన సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్ మోహన్ రెడ్డి

వైఎస్సార్ మత్స్యకార భరోసా సభలో సిఎం జగన్

ఐదో విడత నిధులు విడుదల

చంద్రబాబు అంటే గుర్తుకొచ్చేది వెన్నుపోటే

**గుంటూరు- ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష నేత చంద్రబాబు పొత్తులు, ఎత్తులు,కుయుక్తులనే నమ్ముకున్నారని, ఆయనకు ఒంటరిగా 175 స్థానాల్లో పోటీ చేసే దమ్ములేదని సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉంటే అమరావతి, అధికారంపోతే జూబ్లీహిల్స్‌లో ఉంటారన్నారు. ఎపిలో దోచుకుని హైదరాబాద్‌లో ఉండటం వీరిపని అని విమర్శించారు. ఎపిలోనే నా శాశ్వత నివాసం ఉంది.. ప్రతిపక్షంలో ఉన్నపుడే తాడేపల్లిలో ఇళ్లుకట్టుకుని ఉంటున్నానని ఆయన గుర్తుచేశారు. ప్రధానులు, రాష్ట్రపతులను చేశానన్న పెద్ద మనిషి, ఒంటరిగా బరిలోకి దిగే దమ్ముందా? అని సవాలు విసిరారు. 175 స్థానాల్లో పోటీ చేసే సత్తా చంద్రబాబుకు లేదని, ఆయనకు మైదానాల్లో సభలు పెట్టే ధైర్యం కూడా లేదన్నారు. చంద్రబాబు, ఆయన పార్టీ వెంటిలేటర్‌పై ఉందని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్లు ప్రజలకు మంచి చేయగలరా? అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా నిజాంపట్నం వేదికగా ఐదో విడత వైఎస్సార్ మత్స్యకార భరోసా నిధులను సిఎం జగన్ విడుదల చేశారు. కంప్యూటర్‌లో బటన్ నొక్కి 1,23,519 మత్స్యకార కుటుంబాల ఖాతాల్లో రూ.231 కోట్లు జమచేశారు. నిజాంపట్నం బహిరంగ సభలో సిఎం జగన్ ప్రజల నుద్దేశించి మాట్లాడారు. దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం నిజాంపట్నం నుంచి చేస్తున్నామన్నారు. చేపల వేట నిషేధ సమయంలో సముద్రాన్నే నమ్ముకున్న మత్స్యకార అన్నదమ్ముల కుటుంబాలన్నింటికీ కూడా ఎలాంటి ఇబ్బంది రాకూడదని, వారికి అన్నిరకాలుగా తోడుగా ఉండాలని, సముద్రానికి వెళ్లే పరిస్థితి వారికి ఉండదు కాబట్టి ≫2



## నిరుద్యోగ రహితం చేయడమే ప్రధాని లక్ష్యం

### కేంద్రమంత్రి కౌశల్ కిశోర్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో నిరుద్యోగంలేకుండా చేయాలనే లక్ష్యంతోనే ప్రధాని నరేంద్రమోడీ సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వహిస్తున్నారని కేంద్ర మంత్రి కౌశల్ కిశోర్ అన్నారు. విజయవాడ రైల్వే డీఆర్ఎం కార్యాలయంలో 5వ రోజ్‌గార్(జాబ్) మేళాకు ముఖ్యఅతిధి ఆయన హాజరయ్యారు. విజయవాడ డివిజన్ పరిధిలో వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో 300మందికి నియామక పత్రాలు కౌశల్ కిశోర్ అందజేసారు. రోజ్‌గార్ కింద దేశ వ్యాప్తంగా 10లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారన్నారు. అందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక నియామక పత్రాలు అందజేస్తున్నారన్నారు. రోజ్‌గార్‌మేళాలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా నియమితులైన సుమారు 71,000 మంది యువతకు ఆన్‌లైన్ ద్వారా నియామక పత్రాలు ఇచ్చారని తెలిపారు. ఆత్మనిర్భర భారతదేశాన్ని తయారు చేయడమే లక్ష్యం అన్నారు. 5కోట్ల మందికి గృహనిర్మాణం చేయడం, ప్రతి ఇంటికి నీటి వసతి ఉండేలా పైప్ లైన్లు వేయడం లక్ష్యంగా వెల్లడించారు. నియామక పత్రాలు తీసుకునే వాళ్ళు మాదక ద్రవ్యాలు తీసుకోకుండా సంబరాలు చేసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళ 45 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. ≫2




# ప్రతి అడుగులోనూ మంచి చేస్తున్నాం



మంగళవారం నిజాంపట్నంలో జరిగిన మత్స్యకార భరోసా సభలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

≫ వారి కోసం మంచి ఆలోచన చేసి వైఎస్సార్ మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నాలుగేళ్ల గడవక ముందే వరుసగా ఇవాళ ఇస్తే ఈ సొమ్ముతో ప్రతి మత్స్యకార కుటుంబానికి కేవలం మత్స్యకార భరోసా కార్యక్రమం ద్వారా రూ.50వేలు వారి చేతిలో పెట్టామన్నారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు సముద్రంలోకి వెళ్లేపరిస్థితి ఉండదని, వేట నిషేధ సమయ పరిస్థితుల్లో ఎవరూ ఇబ్బందిపడకూడదని, ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఇస్తున్నామన్నారు.. ఇవాళ అదే కార్యక్రమంలో భాగంగా 1,23,519 మంది మత్స్యకార సోదరులకు, ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.123 కోట్లు వారి ఖాతాల్లో జమచేస్తున్నామని తెలిపారు.

**ఇప్పటి వరకు గంగపుత్రులకు రూ.538 కోట్ల సాయం:** ఇవాళ జమ చేస్తున్న ఈ రూ.123 కోట్లతో కలుపుకుని ఇప్పటి వరకు కేవలం ఒక్కపథకానికే రూ.538 కోట్లు నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశామని అన్నారు. కదలిని నమ్ముకున్న కుటుంబాల కోసం ఇంతమంచి కార్యక్రమం దేవుడి దయతో ఈ రోజు మీ బిడ్డ చేయగలుగుతున్నాడని అన్నారు. ఇంత మంచి అవకాశం నాకు ఇచ్చినందుకు దేవుడికి సదా రుణపడి ఉంటానని అన్నారు.

**మత్స్యకార భరోసా నాడు-నేడు తేడా:** గతంలో కేవలం రూ.4వేలు ముష్టివేసినట్టు ఇస్తూ..వాన్ని కూడ కొద్దిమందికే ఇవ్వటంతోపాటు ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి ఉండేదని సిఎం జగన్ అన్నారు. నేడు ఎలా ఉందోగమనించాలని కోరుతున్నానని అన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో వేట నిషేధ సమయం లో మత్స్యకారులకు చేసినసాయం కేవలం రూ.104కోట్లు అది సగటున 60వేల మంది మత్స్య కారులకు ఇస్తే..ఈవాడు వైకాపా ప్రభుత్వం 1.23లక్షల మందికి ఇస్తోందని అన్నారు. అప్పుడిచ్చిన రూ. 4వేలకు ఇప్పుడిస్తున్నరూ.10వేలకుతేడా మీరే చూడండి అని అన్నారు. అప్పుడు చంద్రబాబు హయాంలో ఐదేళ్లకు రూ.104 కోట్లు ఇస్తుంటే. ఇపుడు ఏడాదిలోనే రూ.123 కోట్లు ఇస్తున్నామని తెలిపారు.

**బాధిత పరివారంలో పరిహారం:** గతంలో చంద్రబాబు హయాంలో సముద్రంలో వేటకెళ్లిన మత్స్య కారులు ఎవరైనా ప్రమాదవశాత్తూ చనిపోతే వారి కుటుంబానికి పేరుకు రూ.5లక్షలు ఇస్తామని చెప్పి వారిని, అది ఎప్పుడంటే దురదృష్టవశాత్తూ సముద్రంలో గల్లంతైనా ఆ మత్స్యకార సోదరుడి మృతదేహం కన్పిస్తే తప్ప పరిహారం ఇవ్వని పరిస్థితి అన్నారు. కానీ ఈరోజున వైకాపా ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఎక్కడ ప్రమాదం వచ్చినా కుటుంబం తల్లడిల్లుతుందని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉం దన్న ఉద్దేశ్యంతో ఆ కుటుంబాలకు తోడుగా ఉండేందుకు పరిహారాన్ని రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడమే కాకుండా, దురదృష్టవశాత్తు జరిగిన వారం రోజుల్లోనే రూ.5లక్షలు ఇవ్వటంతోపాటు, ఆరు నెలలు తిరక్కమునుపే మరో రూ.5లక్షలు కలిసి రూ.10లక్షలు ఇస్తున్నామన్నారు. ఇలా ప్రతి మత్స్య కార కుటుంబాన్ని ఆదుకుంటూ ఇప్పటి వరకు ఈ ఒక్క దానికే రూ.13.50 కోట్లు ఖర్చుపెట్టామని సిఎం జగన్ వివరించారు.

**రూ.400 కోట్లతో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్:** పక్కనే నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ రూ.400 కోట్లతో పనులు వాయువేగంతో జరుగుతున్నాయని సిఎం జగన్ తెలిపారు. ఎక్కడెక్కడికో పోవాల్సిన అవసరం లేకుండా మనబోట్లతో మనం ఇక్కడే వ్యాపారం చేసుకునే పరిస్థితుల్లోకి ఆలోచనలు ఎపుడూ జరగలే దన్నారు. ఇవాళ అలాంటి వాటిపై ఏంచేస్తే ఈపరిస్థితులు మారుతాయని మనసు పెట్టి ఆలోచన చేశామని అన్నారు.

**రూ.16వేల కోట్లతో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, షిప్ ల్యాండింగ్ సెంటర్లు:** సముద్రంలో వేటలేనప్పుడు వెళ్లే మత్స్యకారులకు అందరికీ మంచి జరగాలని , ఈ సమస్యలన్నింటికీ కూడ శాశ్వత పరిష్కారం చూపాలని ఇవాళ రాష్ట్రంలో ఎప్పుడు కనీవినీ ఎరుగని విధంగా ఇవాళ్ల ప్రపంచస్థాయిలో 4 కొత్తపోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు,6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. వీటి కోసం రూ.16వేల కోట్లు ఖర్చుపెడుతున్నట్టు సిఎం తెలిపారు. అందులోకేవలం 10 ఫిషింగ్ హార్బర్లకు, 6 షిప్ ల్యాండింగ్ సెం టరలకు మాత్రమే చూసుకుంటే రూ.3,800 కోట్లు ఖర్చుచేసి మత్స్యకార కుటుంబాలకు మంచి జరగా లని తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్నామన్నారు.

**నైపుణ్యం కోసం ఫిషరీస్ యూనివర్సిటీ:** మన మత్స్యకారులందరూ ఇక్కడే ఫిషింగ్ హార్బర్లువస్తున్నాయని ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు రాబోతున్నాయని తెలిపారు. ఉన్న 6పోర్టులకు అదనంగా మరో 4 పోర్టులు కొత్తగా వస్తున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మన వాళ్లకు చదువులు నేర్పాలని, మన మత్స్య కారుల నైపుణ్యాలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా వారి నైపుణ్యాన్ని మత్స్యకార కుటుం బాలకు మెరుగైన జీతాలతో ఈ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లలో ఉపాధి లభించేలాగే కాకుండా , వాళ్ల స్వయం, ఉపాధితో బోటులు కొనుగోలుచేసి అడుగులు ముందుకు వేయగలుగుతారని అన్నారు. వీళ్లం దరికీ శాశ్వతంగా మంచి జరగాలని ఫిషరీస్ యూనివర్సిటీ నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు.

**ఆక్వా పార్కుకు శంకుస్థాపన:** ఆక్వా కల్చర్ అభివృద్ధిలో భాగంగా ఇక్కడ నుంచి 5 కి.మీ దూరంలో దిండి గ్రామం, వలసవారి పాలెంలో 280 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి రూ.185 కోట్లు ఖర్చుచేస్తూ ఆక్వాపార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు.దీనివల్ల ఆక్వా రైతులకు నాణ్యమైన ఫీడ్, సీడ్‌అందించటం జరుగుతుందన్నారు.



మంగళవారం నిజాంపట్నంలో ఆక్వా పార్కుకు శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు

## నిరుద్యోగ రహితం చేయడమే ప్రధాని లక్ష్యం

≫ ఈ సంకల్పానికి ఉపాధి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వ విభాగాలు ప్రభుత్వరంగ సంస్థలలో నియామకాలు చేసారని తెలిపారు. ఉపాధి కల్పనకు ఉన్నత ప్రాధాన్యతను ఇవ్వాలనదే ప్రధాని నరేంద్రమోదీ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. భవిష్యత్తులో ఉద్యోగకల్పనకు ఈ ఉద్యోగ మేళా ఆదర్శ కార్యక్రమంగా నిలుస్తుం దన్నారు. దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావడానికి ఇదొక మంచి అవకాశంగా తెలిపారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో కొత్త గా నియమితులైన వారు ఆన్‌లైన్ ఓరిఎంటేషన్ కోర్సు కర్మయోగి ప్రారంభ్ ద్వారా శిక్షణ తీసుకుని వస్తారని తెలిపారు. భారత దేశాన్ని మరింతగా ప్రగతి దిశలో ముందుకు తీసుకుని వెళ్ళేందు నరేంద్రమోదీ స్థిరచిత్తంతో ఆయన పనిచేస్తున్నారన్నారు. భారత్ ప్రధాని మోడీ ఉండటం ప్రతి ఒక్కరికి గర్వకారణమన్నారు. ప్రపంచదేశాల్లో భారత్ ఇప్పుడు శాస్త్ర సాంకేతికరంగాల్లో అగ్రదేశాల పాటుగా నిలిచిందన్నారు. పేదలకు, మధ్యతరగతి వర్గాలకు మోడీ అనేక పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలన్ని ప్రధాని నరేంద్రమోదీ ఏర్పాటు చేసినవన్నారు. దేశాన్నిపూర్తిగా సమర్ధవంతంగా, నిర్మాణాత్మకంగా తీర్చిదిద్దాలన్నదే ప్రధాని లక్ష్యమన్నారు.



ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంటి వద్ద సిబిఐ అధికారులు

## వైఎస్ అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు

**పులివెందుల, మే 15, ప్రభాతవార్త:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసుకు సంబంధించి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మరోమారు సీబీఐ అధికారులు నోటీసులు జారీచేశారు. మంగళవారం హైదరా బాదులోని సీబీఐ కార్యాలయానికి హాజరు కావాలని ఇదివరకే నోటీసులు జారీచేశారు. కానీ వైఎస్ అవినా ష్‌రెడ్డి నాలుగురోజుల వరకు పలు కార్యక్రమాలు ఉన్నాయని, తరువాత హాజరవుతానని సీబీఐకి తెలపడంతో మోమారు మంగళవారం మధ్యాహ్నం సీబీఐ అధికారులు పులివెందులలోని వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. అవినాష్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి డ్రైవర్ నాగ రాజుకు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసులో ఈనెల 19న మధ్యాహ్నం 3.00గంటలకు హైదరాబాదులోని సీబీఐ కార్యాలయానికి హాజరు కావాలని తెలిపారు.

## యువగళం సందర్భంగా భూమా అఖిల ప్రియ, ఏవి వర్గాల మధ్య ఘర్షణ

**నంద్యాల, మే 16, ప్రభాతవార్త:** నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా నంద్యాల నియో జకవర్గానికి ప్రారంభమై అందరు ఘనస్వాగతం పలికారు. కొన్ని మీటర్ల దూరం రాగానే భూమా అఖిల ప్రియ, ఏవి సుబ్బారెడ్డి వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు బాహాబాహీగా తపడ్డారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈఘటనలో ఏవి సుబ్బారెడ్డిపై కొందరు వ్యక్తులు దాడిచేశారు. వెంటనే టీడీపీ పోలీసులు జోక్యంచేసుకొని ఏవి సుబ్బారెడ్డిని ఆస్రాంతం నుంచి కారులో తరలించారు. పట్టణంలో టిడిపి పార్టీ బలోపేతానికి నారా లోకేష్ ప్రయత్నం చేస్తున్నప్పటికి స్థానిక నాయకుల మధ్య ఐకమత్యం లేకపోవడంతో బుధవారం జరిగే పాదయాత్రలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## 31నుంచి రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, మే 16:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈనెల 31వ తేదీ నుంచి అమెరికా పర్యటనకువెళుతున్నారు. పదిరోజులపాటు ఆయన అక్కడే ఉంటారు. జూన్‌నాల్గవ తేదీ న్యూయార్క్‌లోని మ్యాడిసన్ స్క్వేర్‌గార్డెన్‌లో జరిగే ర్యాలీలో సుమారు ఐదువేల మంది ఎన్‌ఆర్‌ఐలు పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది. రాహుల్ తన పర్యటనలో వాషింగ్టన్, కాలిఫోర్నియాలలో జరిగే ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొంటారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ప్రసంగిస్తారు. అలాగే పలువురు రాజకీయ నేతలు పారిశ్రామికవేత్తలను కలుసుకుంటారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్22న అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రథమ మహిళ జిల్ బైడెన్‌లు శ్వేతసౌధంలో ఇచ్చే విందులో కూడా పాల్గొంటారు. ప్రధాని పర్యటనకు కొన్ని రోజులముందు రాహుల్ అమెరికాకు వెళుతుండటం ఇపుడు చర్చనీయాంశంగా మారింది.

## అమెరికాలో మళ్లీ కాల్పుల మోత..
## ముగ్గురు మృతి..ఇద్దరు పోలీసులకు గాయాలు

**వాషింగ్టన్, మే 16:** అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, తొమ్మిది మందికిగాయాలయ్యాయి. ఇందులో ఇద్దరు పోలీసులున్నారు. ఈ ఘటన న్యూ మెక్సికో పట్టణం లోని పాఠశాలలో జరిగింది. కాల్పులు జరిగిన వ్యక్తిని సంఘటనా స్థలంలోనే పోలీసులు కాల్చిచంపారు. వాయువ్య న్యూ మెక్సికోలో సోమవారం నాడు భయంకరమైన కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో కనీసం ముగ్గురు మరణించారు. ఈ దాడిలో ప్రజలే కాకుండా పోలీసులకు కూడా గాయాలయ్యాయి. ఇంతలో పోలీ సులు వెంటనే మేల్కొని నేరస్థుడిని కాల్చి చంపారు. దాదాపు 50వేల మంది జనాభా ఉన్న ఫార్మింగ్‌టన్‌లో ఉదయం 11 గంటల ప్రాంతంలో సాయుధుడు కాల్పులు జరిపాడు. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కాల్పులుజరిపిన నిందితుడిని హతమార్చారు. ఈ దాడిలో ఓ పోలీస్ అధికారి సహా ఇద్దరు పోలీ సులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరం తా క్షేమంగా ఉన్నారని న్యూమెక్సికో పోలీసులు తెలిపారు. అనుమానిత దుండగుడు ఎవరనేది తెలియ రాలేదు. కాల్పులకు కారణం ఏంటో ఇంత వరకు తెలియరాలేదు. కాల్పుల్లో పోలీసులు ఇంకా మర ణించిన లేదా గాయపడిన వారి పేర్లు తెలియలేదు. కాల్పులకు గల కారణాల గురించి ఇంకా వివరాలు అందుబాటులో లేవు. దాడి గురించి స్కూల్ టీచర్ నిక్ అక్సిన్స్ మాట్లాడుతూ, దాడి జరిగిన ప్రదేశం స్కూల్ ఉన్న ప్రాంతమని చెప్పారు. ఇది అపార్ట్ మెంట్‌లతో సహా జనసాంద్రత కలిగిన ప్రాంతం అని ఆయన తెలియచేశారు. ఫార్మింగ్టన్ నగరం న్యూ మెక్సికో, కొలరాడో, ఉటా, అరిజోనా సరిహద్దులో ఉంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 847435
2nd Prize Rs.7000/- 81741
3rd Prize Rs.3500/-
25824 26349 30108 38047 42868
50556 67993 76170 77987 89254
4th Prize Rs.200/-
0458 2453 2697 5563 5676 5765 5780
6749 7055 8468
5th Prize Rs.100/-
0256 0343 0427 0970 3802 3849 7457
8716 8835 9519
6th Prize Rs.50/-
0195 1546 2547 4307 5863 6949 9150
0307 1561 2674 4363 5905 6968 9163
0395 1624 2718 4540 5932 7133 9333
0574 1731 2904 4699 5957 7140 9450
0583 1796 2982 4728 6034 7340 9489
0666 1802 3087 4995 6104 7378 9528
0714 2072 3112 5096 6300 7748 9562
0747 2088 3285 5375 6372 7802 9601
0758 2109 3427 5541 6387 7914 9668
0875 2211 3451 5565 6407 7960 9675
0974 2298 3860 5575 6421 8096
0977 2412 3923 5647 6432 8444
1230 2457 3941 5721 6643 8450
1323 2481 4257 5737 6715 8900
1443 2504 4295 5810 6938 9112

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 512756
2nd Prize Rs.7000/- 11396
3rd Prize Rs.3500/-
06814 23215 33436 58993 61086
75616 76895 77283 85104 92989
4th Prize Rs.200/-
0778 1964 2410 3566 5569 5733 6662
7033 8225 8524
5th Prize Rs.100/-
2141 2960 3413 5614 6152 7674 8004
8079 8440 8475
6th Prize Rs.50/-
0336 1405 3143 4690 6220 7407 9291
0456 1508 3145 4744 6384 7422 9365
0492 1775 3189 4981 6479 7444 9505
0643 1821 3259 5137 6504 7726 9584
0667 2073 3431 5293 6713 8035 9635
0824 2292 3440 5300 6755 8255 9692
0870 2420 3650 5686 6942 8326 9699
0874 2459 4207 5751 6987 8348 9752
0943 2815 4227 5816 7175 8596 9756
1020 2849 4272 5846 7176 8690 9846
1049 2873 4282 5936 7231 8922
1116 2975 4335 5991 7329 8949
1144 2997 4380 6017 7355 9064
1291 3029 4400 6034 7365 9086
1375 3137 4606 6054 7373 9265

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:16/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 267182
2nd Prize Rs.7000/- 85455
3rd Prize Rs.3500/-
07482 26987 28498 30299 47925
55141 76707 76972 81370 82292
4th Prize Rs.200/-
0020 0203 0379 1810 2341 4596 4677
4952 7593 7995
5th Prize Rs.100/-
0060 0682 1746 2654 2811 4569 4761
7665 7708 8239
6th Prize Rs.50/-
0025 0997 2314 3614 5453 6741 8792
0052 1181 2344 3743 5592 6860 8950
0089 1206 2432 3803 5607 6988 9026
0145 1392 2451 4380 5650 7113 9195
0167 1530 2452 4425 5774 7322 9221
0240 1612 2532 4699 5926 7514 9244
0262 1683 2564 4713 6001 7528 9422
0304 1843 2578 4758 6111 7540 9453
0315 1867 2586 4918 6309 7784 9607
0348 1892 2699 5041 6421 8062 9861
0456 2009 3049 5084 6487 8145
0513 2046 3142 5087 6612 8270
0701 2050 3263 5212 6643 8422
0746 2109 3532 5259 6686 8549
0868 2234 3613 5383 6705 8615

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 518785
2nd Prize Rs.7000/- 08930
3rd Prize Rs.3500/-
16464 17206 25305 47485 50005
59629 66712 69768 85121 89630
4th Prize Rs.200/-
1774 3355 6443 6820 7394 7608 7780
8057 8401 9242
5th Prize Rs.100/-
0504 0988 1704 3548 5007 5036 5875
6771 7034 7261
6th Prize Rs.50/-
0037 1390 2745 5003 6293 7859 9174
0042 1497 2778 5177 6297 7885 9201
0121 1543 2819 5393 6361 7910 9306
0210 1567 2880 5420 6397 7956 9357
0294 1763 2950 5449 6420 8205 9391
0339 1815 3327 5497 6589 8252 9591
0485 1901 3626 5512 6713 8374 9615
0794 2029 3687 5520 6898 8404 9650
0836 2164 3750 5582 6937 8545 9673
0881 2320 3926 5652 6979 8576 9952
1002 2343 4010 5852 6997 8591
1084 2434 4036 5872 7186 8660
1088 2645 4228 5944 7187 9070
1182 2732 4498 6078 7532 9097
1287 2733 4734 6280 7815 9107

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 614999
2nd Prize Rs.7000/- 61755
3rd Prize Rs.3500/-
15946 17390 23294 25642 36985
54785 55698 62179 95846 97763
4th Prize Rs.200/-
0782 0807 1624 1940 2846 4853 5249
5790 6181 9790
5th Prize Rs.100/-
1054 1545 1595 2847 4210 4992 5262
9014 9074 9269
6th Prize Rs.50/-
0149 1862 3051 4355 5591 7550 9077
0232 1982 3142 4377 5673 7631 9142
0344 1983 3164 4441 5815 7851 9145
0587 2116 3211 4693 5932 7973 9403
0683 2143 3221 4842 6058 8010 9452
0740 2195 3379 4928 6201 8112 9576
1059 2324 3489 4969 6220 8308 9655
1076 2387 3900 5141 6290 8390 9769
1174 2447 3843 5219 6376 8466 9802
1189 2516 3897 5251 6558 8472 9808
1235 2578 4139 5352 6706 8536
1407 2788 4160 5490 6771 8678
1444 2804 4183 5505 6907 8695
1706 2884 4213 5509 6986 8829
1804 2925 4352 5542 7064 8897

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 822528
2nd Prize Rs.7000/- 95270
3rd Prize Rs.3500/-
29664 30777 35833 40393 42011
71693 86072 87685 94295 97515
4th Prize Rs.200/-
1644 2893 3673 3761 4382 4686 5121
7493 7818 9970
5th Prize Rs.100/-
0369 2176 2614 5918 6115 7553 8205
9340 9679 9742
6th Prize Rs.50/-
0068 1495 3144 4984 6034 7613 8736
0165 1621 3243 5003 6188 7664 8961
0180 1679 3260 5084 6234 7674 9001
0258 1776 3575 5282 6252 7745 9090
0271 1806 3604 5374 6455 7792 9208
0281 1997 4064 5415 6646 7799 9291
0338 2086 4269 5477 6779 7828 9327
0444 2242 4354 5604 6906 7856 9352
0536 2368 4484 5683 6945 7959 9672
0990 2451 4517 5723 6962 8139 9868
1023 2510 4611 5735 7109 8158
1076 2742 4621 5749 7129 8403
1087 2753 4634 5859 7312 8432
1138 3036 4779 5872 7416 8660
1160 3108 4876 5897 7471 8734

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 441981
2nd Prize Rs.7000/- 45179
3rd Prize Rs.3500/-
05601 13824 17536 19869 32997
38531 42805 57170 62026 72904
4th Prize Rs.200/-
0524 1057 2796 2893 5070 5225 5504
8571 8979 9025
5th Prize Rs.100/-
0393 0676 1013 2259 4348 5250 5277
6798 9414 9590
6th Prize Rs.50/-
0462 1415 3609 5296 6383 8371 9530
0500 1499 3646 5322 6427 8397 9556
0587 1920 3697 5383 6474 8453 9674
0664 1973 3982 5389 6498 8513 9735
0717 2232 4007 5497 6517 8763 9762
0726 2256 4126 5540 7066 8787 9901
0925 2304 4385 5617 7122 8833 9919
1052 2432 4393 5655 7175 8844 9938
1063 2534 4438 5723 7185 9102 9968
1090 2817 4443 5862 7295 9105 9969
1137 2988 4575 5866 7346 9129
1225 3229 4598 5888 7374 9131
1243 3353 4761 6038 7393 9190
1272 3387 4833 6223 8021 9337
1309 3547 5054 6373 8149 9474

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 235101
2nd Prize Rs.7000/- 55221
3rd Prize Rs.3500/-
01954 31477 53351 53593 67875
74697 78295 80868 82661 95245
4th Prize Rs.200/-
0537 1996 2972 5241 6660 6944 8355
8535 9035 9289
5th Prize Rs.100/-
0310 1572 2357 2622 3417 6610 6693
7306 8063 9532
6th Prize Rs.50/-
0003 1476 2923 4186 5601 7192 9133
0030 1502 2987 4313 5642 7372 9135
0240 1633 2998 4314 5816 7562 9223
0383 1756 3032 4414 5825 7764 9429
0455 1827 3039 4591 5840 7805 9617
0505 1911 3077 4596 5866 7889 9648
0508 2059 3123 4891 5964 7914 9834
0664 2080 3392 4931 6036 8043 9840
0672 2138 3501 4943 6116 8226 9954
0841 2475 3525 4955 6166 8231 9964
0940 2593 3669 5006 6670 8441
0985 2596 3671 5052 6702 8576
1138 2782 3783 5351 6784 8588
1154 2830 3804 5515 6949 8917
1430 2876 4025 5540 7147 9059

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 652837
2nd Prize Rs.7000/- 42406
3rd Prize Rs.3500/-
06520 11972 16233 21839 32289
34752 43332 49025 72033 95640
4th Prize Rs.200/-
0173 0384 0695 1868 1897 2029 4829
4953 5385 8063
5th Prize Rs.100/-
3697 4601 4657 4962 5215 5474 6085
8638 9715 9897
6th Prize Rs.50/-
0279 1731 3368 4414 5415 7101 9197
0404 1753 3416 4456 5504 7106 9216
0469 1783 3513 4558 5637 7182 9248
0543 1789 3600 4621 5649 7350 9253
0552 1818 3611 4780 5717 7371 9258
0701 1958 3613 4814 5781 7408 9564
0884 2100 3680 4895 6033 7567 9587
0955 2134 3777 4934 6052 7598 9712
0967 2207 3834 5025 6151 7734 9935
1221 2348 3874 5060 6450 8318 9960
1308 2353 3945 5107 6860 8360
1411 2383 3968 5122 6983 8411
1432 2921 4055 5194 7020 8778
1500 3186 4176 5272 7028 8972
1556 3318 4366 5308 7040 9183

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 138410
2nd Prize Rs.7000/- 54221
3rd Prize Rs.3500/-
00133 08484 14016 48526 69780
75918 81132 81146 89201 97373
4th Prize Rs.200/-
0068 1147 4250 4335 7028 7128 7145
7751 9041 9351
5th Prize Rs.100/-
0482 1420 3644 3727 3743 4339 4763
7864 8547 9409
6th Prize Rs.50/-
0211 1506 2961 4243 6043 7621 9046
0125 1627 3057 4323 6176 7794 9239
0169 2013 3069 4377 6191 8056 9252
0421 2029 3077 4544 6249 8112 9447
0532 2039 3269 4615 6432 8167 9465
0622 2066 3508 4860 6565 8329 9565
0692 2069 3602 4861 6569 8342 9623
0711 2227 3714 4979 6640 8345 9645
0813 2242 3730 5102 6752 8378 9702
0992 2479 3771 5216 6876 8668 9785
1051 2503 3839 5361 6918 8828
1054 2578 3886 5516 7404 8901
1062 2660 3888 5670 7571 8926
1271 2733 3971 5937 7577 8946
1372 2908 4020 6081 7687 9033

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 859926
2nd Prize Rs.7000/- 72112
3rd Prize Rs.3500/-
15922 26739 37538 48534 59240
61434 72437 83301 94131 94848
4th Prize Rs.200/-
0104 1179 1828 2092 2151 2798 4799
6653 8157 8922
5th Prize Rs.100/-
0059 2077 3259 3703 4611 5321 6099
6349 6809 8347
6th Prize Rs.50/-
0010 1619 4034 5104 6605 7797 9222
0100 2108 4138 5385 6622 8034 9224
0171 2214 4173 5729 6734 8064 9255
0181 2400 4270 5960 6790 8105 9337
0413 2435 4330 5974 6869 8140 9455
0524 2473 4416 5984 6901 8296 9456
0628 2783 4426 6026 7069 8342 9719
0842 2909 4430 6034 7134 8361 9813
0843 3034 4593 6148 7274 8415 9850
1161 3226 4631 6237 7296 8463 9980
1207 3366 4647 6346 7401 8802
1311 3490 4659 6473 7484 8821
1520 3636 4661 6482 7494 8904
1559 3743 4923 6489 7573 9039
1618 4000 4979 6563 7765 9218

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 558707
2nd Prize Rs.7000/- 82576
3rd Prize Rs.3500/-
14395 14878 25674 36112 47123
58359 69125 69709 71829 93141
4th Prize Rs.200/-
0925 2903 3457 6168 6711 8413 8525
8535 8646 9528
5th Prize Rs.100/-
1004 1050 1073 1832 2994 3038 3640
5094 5900 7403
6th Prize Rs.50/-
0240 0935 2456 4116 5540 7283 9151
0338 0957 2480 4166 5627 7320 9276
0379 1081 2525 4428 5755 7622 9282
0463 1224 2892 4648 5844 7697 9445
0534 1649 2900 4689 6063 7950 9458
0546 1710 3121 4747 6113 7973 9644
0608 1787 3246 4797 6310 8074 9662
0674 1903 3377 4807 6524 8124 9788
0720 1912 3530 4912 6564 8164 9837
0783 1921 3578 4958 6859 8581 9955
0813 1996 3600 4968 6862 8617
0854 2008 3629 5058 6985 8649
0869 2023 3756 5155 7083 8933
0883 2115 3941 5290 7172 9022
0917 2297 3995 5451 7205 9076

# వడగాడ్పులతో విలవిల

≫ సోమవారం కానిస్టేబుల్ మృతి చెందగా, మంగళవారం అదే జిల్లా జాఫర్‌నగర్‌లో సలీం అనే యువ కుడు, హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్‌లో ఒక మహిళ వడదెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. వడదెబ్బ కారణంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడలో 20 మంది ఆసుపత్రిలో చేరారు. ఉష్ణోగ్రతల పరంగా పరిశీలిస్తే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 45 నుంచి 48 డిగ్రీలు నమోదు అయ్యాయి. ఏలూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. గుంటూరు, చిలకలూరిపేటలలో 47, తిరుపతిలో 46, కొత్తగూడెం, మిర్యాలగూడలలో 47 డిగ్రీలు, పాల్వంచలో 46 డిగ్రీలు, నల్గొండ, ములుగు ప్రాంతాల్లో 46, వరంగల్‌లో 43 డిగ్రీలు నమోదు అయ్యాయి. ఏలూరు జిల్లా పోలవరం మండలంలో సుమారు వంద ఎకరాల్లో వరికుప్పలు మంటల బారిన పడ్డాయి. ఎండల వేడిమికి మంటలు వ్యాపించాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా రాంపూర్‌లో వరికోత మిషన్ మంటలబారిన పడింది. అదేసమయంలో ఆ మార్గంలో అగ్నిమాపక శకటం వెళుతూ మంటలు గమనించి అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే వరికోత యంత్రం 60 శాతం తగలబడిపోయింది. రెండు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు తొమ్మిది మంది వరకు మృతి చెందారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఇదేస్థాయిలో ఎండలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 19వ తేదీ నుంచి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ప్రకటించారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఎండల్లో తిరగరాదని, వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని హెచ్చరించారు. వేసవి సెలవులు ఇచ్చిన కారణంగా పిల్లల్లో మైదానాల్లో ఆటలకు వెళ్లడానికి ఆసక్తి చూపుతారని, వీరిని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. మధ్యాహ్నం సమయంలో సాధ్యమైనంత వరకు బయటకు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తగినంత మోతాదులో మంచినీరు తీసుకోవాలని, ఎండ నేరుగా తలపై పడకుండా టోపీలుగాని, గొడుగులు కాని ఉపయోగించాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలిన సూచనలు కనిపించిన వెంటనే నీడ ఉన్న స్థలానికి చేరుకుని సుమారు అరగంట వరకు సేదతీరాలని, ఆ సమయంలో నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. నీటిని గాని, కొబ్బరిబొండంగాని, పండ్ల రసాలు కాని సేవించాలని, ఎట్టిపరిస్థితుల్లో కూల్‌డ్రింక్స్ తీసుకో కూడదని వారు హెచ్చరిస్తున్నారు. ఓఆర్‌ఎస్ డ్రింక్‌లు కాని, ఓఆర్‌ఎస్ కలిపిన నీటిని కాని తీసుకోవడం ద్వారా వడదెబ్బ ప్రభావం నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఎండలో వచ్చిన వెంటనే నీరు తాగడం చేయకూడదని, పది నిమిషాలు ఆగిన తరువాతే నీటిని సేవించాలని సూచించారు.

## నైరుతి పవనాలు 4 రోజులు ఆలస్యం!

≫ భారత్‌లోకి భూభాగంపై తొలుత కేరళలో ప్రవేశిస్తాయి. నైరుతి రుతుపవనాల రాకతో వర్షాలు పడే అవ కాశాలు ఉంటాయి. అందుకే నైరుతి రుతుపవనాల రాకకోసం రైతులు ఆశగా ఎదురు చూస్తుంటారు. ఇదిలా ఉండగా, 2023లో నైరుతి రుతుపవనాల కారణంగా సాధారణ వర్షపాతం నమోదవుతుందని భారత వాతా వరణ విభాగం అంచనా వేసింది. హిందూ మహాసముద్ర ద్విధ్రువ, ఉత్తర అర్ధగోళంలోని పరిస్థితుల కారణంగా ఎల్‌నినో ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సీజన్ ద్వితీయార్థంలో ఈ ప్రభావం కనిపించవచ్చని వెల్లడిం చింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత వాతావరణ శాఖ ఈ వివరాలను తెలియజేసింది. ఈ ఏడాది లోటు వర్షపాతం ఉంటుందని, కరువు ఏర్పడే అవకాశాలు కూడా ఉన్నాయని ప్రైవేటు వాతావరణ సంస్థ అయిన స్కైమెట్ వెల్లడించిన మరుసటి రోజే ఐఎండీ ఈ మేరకు ప్రకటన చేసింది. ఐఎండి అంచనాల ప్రకారం: భారత్‌లోని వాయవ్య, పశ్చిమ, మధ్య, ఈశాన్య ప్రాంతాల్లో సాధారణం నుంచి లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. తూర్పు భారతం, ఈశాన్య, వాయవ్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం ఉంటుంది. వర్షాకాలంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడవచ్చు. సీజన్ ద్వితీయార్థంలో ఈ ప్రభావం కనిపించ వచ్చు. సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం 67శాతం ఉందని ఐఎండీ వాతావరణ శాస్త్ర డైరెక్టర్ జనరల్ ఎం.మోహపాత్ర వెల్లడించారు. ఉత్తరార్ధగోళంలో యురేషియాపై హిమపాతం ఉండే ప్రాంతం.. డిసెంబర్ 2022 నుంచి మార్చి 2023 వరకు సాధారణ కంటే తక్కువగా ఉందన్నారు. ఇది భారత్‌లో నైరుతి రుతుపవనాల వర్షపాతానికి అనుకూలమైనదిగా పరిగణించవచ్చని ఆయన వివరించారు.

## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

≫ ఈ విషయంలో ఇందన శాఖ అన్ని విధాలుగా కార్యచరణ చేపడుతుందన్నారు. ఈ అంశానికి సంబం ధించి సీపీడీసీఎల్ పరిధిలో సమీక్షను నిర్వహించి అధికారులకు కీలకాదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వంకట్టించే ప్రతి ఇంటికి ఉచితంగా విద్యుత్తును అందించాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలకు విద్యుద్దీకరణ నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం కార్యచరణ వేగవంతంగా జరుగుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటికి ఉచితంగానే విద్యుత్తును అందిస్తున్నామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని కరెంటు కోతలు లేకుండా ముందస్తుగానే చర్యలు తీసుకున్నామన్నారు. కోర్టు కేసుల కారణంగా దీర్ఘకాలం నుంచి ఉన్న పెండింగ్ బకాయిల వసూలుపై ప్రధానంగా దృష్టి సారిం చాలన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలన్నారు. 33 కేవీ సబ్‌స్టేషన్ల పరిధిలో జవాబుదారీ తనాన్ని పెంచడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో సబ్‌స్టే షన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. మెరుగైన విద్యుత్తు సరఫరా చేసేలా కమిటీలు సహకరి స్తాయన్నారు. మార్చి నెలాఖరు నాటికి 1.20లక్షల కొత్త వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు అందించినట్లు అధికారులందించిన సమాచారమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వివరించారు.

### వారం - వర్జ్యం

17-5-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
త్రయోదశి రా.10-06; రేవతి ఉ.07-46
వర్జ్యం తె.03-19 ల 04-52
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి. ఉన్నతాధికారులను కలుస్తారు.

**వృషభం:** ఖర్చులధికం. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**మిథునం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు. ఓర్పు అవసరం.

**సింహం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కన్య:** ముఖ్యమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**ధనస్సు:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. సంయమనంతో వుండండి.

**కుంభం:** ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి. సామాన్య ధన లాభం.

**మీనం:** ముఖ్యమైన సమస్యలు పరిష్కారం. అకారణంగా ఆందోళనకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కరీంనగర్ వాసుల చెంతకు ఏడుకొండలవాడి ఆలయం

### తిరుమల ఆలయం తరహాలో నిర్మాణం

### 31న శాస్త్రోక్తంగా భూమిపూజ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి సేవలను, నిత్యకైంకర్యాలను తెలంగాణరాష్ట్రం కరీంనగర్ వాసులకు చేరువ చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ రూపొందించింది. అక్కడ ఆలయం నిర్మాణం కోసం తెలంగాణాప్రభుత్వం అవసరమైన 10 ఎకరాల భూమిని కేటాయించింది. ఆ స్థలంలో ఈనెల 31వతేదీ ఏడుకొండలవాడి ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించనున్నారు. ఇందుకు 31వతేదీ బుధవారం ఉదయం 7.26గంటలకు ముహూర్తం ఖరారుచేశారు. ఆ రోజు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆ రాష్ట్ర మంత్రులు, తిరుమల తిరుపతిదేవస్థానం పాలకమండలి పెద్దలు కూడా హాజరుకానున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర పోషించిన కెసిఆర్ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేపట్టడం, ఆ సమయంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి విశ్వాసంతో కొన్ని కోరికలతో మొక్కారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మొక్కులు తీర్చుకునేందుకు కెసిఆర్ తిరుమలకు వచ్చిన సందర్భంలోనూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్ల భక్తివిశ్వాసం ఉందని వెల్లడించారు. ఇదే భక్తితో కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని తెలంగాణప్రభుత్వం కోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కూడా ఆలయ నిర్మాణానికి ఆమోదించింది. ఆ మేరకు ఆ ప్రభుత్వం 10ఎకరాల స్థలాన్ని టిటిడికి కేటాయించింది. ఆ స్థలాన్ని ఇప్పటికే టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. అన్ని విధాలా అనువైన ప్రాంతంగా గుర్తించి ఈనెల 31న ఉదయం భూమిపూజ చేపట్టనున్నారు. కరీంనగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఆ రాష్ట్రమంత్రి కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ తమవంతుగా ప్రయత్నాలు చేశారు. ఆలయ నిర్మాణాకి వేదపండితులు, స్థపతులతో చర్చించారు. ఆలయ నిర్మాణానికి తిరుమల ఆలయ నమూనాను పరిశీలించేందుకు తెలంగాణ ప్రతినిధులు రానున్నారు. తిరుమలలో ఏడుకొండలదేవుని ఆలయానికి ఉన్న గోపుర నమూనాలను, బాహ్యప్రాకారం, అంతరాలయం, పోటు తదితరాలను పరిశీలించనున్నారు. వీలైనంత త్వరగా ఆలయ నిర్మాణపనులు పూర్తిచేసి కరీంనగర్‌వాసులకు ఆపదమొక్కులవాడి ఆలయాన్ని దగ్గరచేసి సేవలను ప్రారంభించాలని ఆ ప్రభుత్వం యోచిస్తోంది. తిరుమలకు రోజువారీగా ఏడుకొండలస్వామి దర్శనానికి లక్షమంది వరకు తరలివస్తున్న భక్తుల్లో తెలుగురాష్ట్రాల నుంచేగాక తమిళనాడు, కర్ణాటక, కేరళ ,మహారాష్ట్ర ప్రాంతాల భక్తు లు అధికంగానే ఉంటున్నారు. అన్ని ప్రాంతాలకు తిరుమ లేశుని ఆలయాలను మరింతగా దగ్గరగా చేయాలనేది టిటిడి ఆలోచన. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతం రంపచోడవరంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 17వతేదీ నుంచి 22వరకు మహాసం ప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతరం భక్తు లకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. జమ్మూలోని మజీన్‌గ్రామంలో నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ మహాసంప్రోక్షణ జూన్8న నిర్వహిస్తున్నారు.త్వరలో అహమ్మదాబాద్, రాయ్‌పూర్‌లలో ఆలయాల నిర్మాణాలను చేపడుతున్నారు.ముంబైలోత్వరలో ఆలయనిర్మాణానికి భూమిపూజకు సిద్ధమవుతున్నారు.

# పొన్నాలమ్మకు పొంగళ్లు: భక్తుల సంబరాలు

### శ్రీకాళహస్తిపుణ్యక్షేత్రంలో జాతర సంబరాలు

**శ్రీకాళహస్తి, మే 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వేసవి సమయంలో జాతర్లు, పొంగళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి.ఈ నేపథ్యంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరతో పాటు శ్రీకాళహస్తిలోని బాబూ అగ్రహారంలో జాతర నిర్వహించటం ఆనవాయితి.ఈనేపథ్యంలో ఆదివారం రాత్రి చాటింపుతో జాతరసంబరాలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ జాతరను యువకులు నిర్వహిస్తున్నారు.వారం రోజుల నుంచి అగ్రహారం జాతర సన్నాహాల్లో నిర్వహణ కమిటి తలమునకలై ఉన్నారు. ఓ వైపు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించటంతో పానగల్ అగ్రహారం ప్రాంతాలు ఫ్లెక్సీలమయమయ్యాయి.మంగళవారం ఉదయం నుంచి అగ్రహారంలో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి.ఓ వైపు వేషాలు,మరో వైపుఅమ్మవారికి అలంకారాలు చోటు చేసుకున్నాయి.

**పొన్నాలమ్మకు పొంగళ్ళు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన గ్రామదేవతగా 'పానగల్‌లోని పొన్నాలమ్మ' ఆలయంలో పొంగళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి. పొన్నాలమ్మ ఆలయం చుట్టుపక్కల ఏడు గ్రామాలకు ఈ ఆలయం వేదికగా ఉంది.పానగల్,అగ్రహారంలలో జాతర సందర్భంగా ఇక్కడ పొంగళ్ళు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఆలయ నిర్వాహకులు పొంగళ్ళు నిర్వహించుటకు చక్కటి ఏర్పాట్లు చేసారు. గతంలో నిరాదరణకు గురైన ఈ ఆలయం ప్రస్తుత చైర్మెన్ పుదూరు లక్ష్మణరెడ్డి సారధ్యంలో చక్కగా అభివృద్ధి చెందింది. ఇక్కడ నిరుపేదలు వివాహాలు జరిపించుకోవటానికి కళ్యాణ మండపాలు నిర్మించారు.అవి ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఆలయం అభివృద్దిని పరిశీలించిన దాతలు భూరి విరాళాలు,



నగలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో జాతర్ల సందర్బంగా పొంగళ్ళు పెట్టుకోవటానికి వేల సంఖ్యలో మహిళలు కదలి వస్తారు. వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీటి సదుపాయం స్థలం కేటాయించారు.

**మంగళవారం కిట కిట లాడిన పొన్నాలమ్మ ఆలయం:** శ్రీకాళహస్తి బిపి అగ్రహారంలో జాతర సందర్బంగా మంగళవారం ఉదయంయం నుంచి పొన్నాలమ్మ ఆలయం మహిళ భక్తులతో కిటకిట లాడింది. వందలాది మంది మహిళలు ఇక్కడ పొంగళ్లు పెట్టుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.దాంతో అగ్రహారంలో జాతర సంబరాలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది అగ్రహారం జాతరను భారీ ఎత్తున నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. జాతరకు సంబంధించి తమిళనాడునుంచి ప్రత్యేక నిపుణులను రప్పించారు. అగ్రహారం మొత్తం విద్యుత్ దీపాల తోరణాలతో దేదీప్యమానంగా తీర్చిది ద్దారు. పొన్నాలమ్మ ఆలయం వద్ద పొంగళ్ళ సంబరాలు చోటు చేసుకున్నాయి.

# బుడ్డల బియ్యం ధరలకు రెక్కలు: కిలో రూ.34లు



ఇడ్లికి వాడే ఎడిటి 37 బియ్యం(బుడ్డలు)

**శ్రీకాళహస్తి,మే 16 ప్రభాతవార్త:** పంటలకు రక రకాల తెగుళ్ళు. దిగుబడి తగ్గటంతో మార్కెట్లో కొన్ని రకాల బియ్యానికి డిమాండ్‌తో పాటు ధరలు పెరుగుతున్నాయి. అయితే స్థానికంగా పండించే బుడ్డల బియ్యం ధరలు పెరుగుతున్నాయి. నెల రోజుల క్రితంతం మార్కెట్‌లో కిలోరూ.27లుఅమ్మిన బుడ్డలునేడు రూ.34కి పెరిగాయి. గతంలో వాల్‌సంబావ బియ్యానికి ఎంతో గిరాకి ఉండేది. ఈ బియ్యంతో తయారు చేసిన అన్నంను సద్దిగా చాలా బాగుండేదని' ఉపయోగించే వారు. గత కొన్ని సంవత్సరాలుగా 'బుడ్డల బియ్యానికి' అంత గిరాకి వచ్చింది. మార్కెట్లో డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది దిగుబడి లేకపోవటంతో ధరలు పెరుగుతాయని రైతులు ఆశించారు. కానీ వారి ఆశకు నిరాశ కల్గింది. ఈ ఏడాది ఈ ప్రాంతాల్లో అధికంగా లెవి ఇచ్చే 1010లు పండించారు. ఇడ్లి,దోసెలకు వాడే బుడ్డలకు గిరాకి వచ్చింది.కానీ రైతు చేతికి పంట వచ్చే సమయానికి కొనుగోలు చేసే మాఫీయా ధరలను తగ్గించారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించుటకు నార్లు పోసుకుంటున్నారు. మరి ఆ పంటకు నీటి మాటేమిటో భగవంతునికే ఎరుక.

**తగ్గుతున్న ధరలు: రైతులు బెంబేలు:** ఇడ్లి తయారికి వాడే మేలైన రకం బియ్యం ఎడిటి 37 బుడ్డలు. నెల క్రితం కిలో బుడ్డలబియ్యం రూ.26లకు విక్రయిస్తుండగా క్రమేపి నేడు రూ.34నుంచి 35లు పలుకుతుంది. దాంతో పండించిన రైతులు బెంబేలెత్తున్నాడు. రైతుల వద్ద పంట ఉన్నపుడు మార్కెట్‌లో బియ్యం ధరలు పడిపోవటం ఈ సారి పంట చేతికొచ్చిన దశలో వరి ధాన్యం ధరలు పడిపోవటంతో రైతుల్లో నిరాశ నిస్రృహలు చోటు చేసుకున్నాయి. ధరలు తగ్గటంతో వ్యాపారులు తూకాల్లో తమ హస్తలాఘం చూపుతున్నారు. ధరలు తగ్గటంతో పాటు 25 కిలోల బస్తాను కొన్ని చోట్ల 21 కిలోలకు మరి కొన్ని చోట్ల 22 కు పరిమితం చేసి వినియోగదారుల్ని ఆకట్టుకొనుటకు ప్రయత్నిస్తున్నారు.

**జనంలో ఆదరణ పెరిగిన బుడ్డలు:** పదేళ్ళ క్రితం ఈ బియ్యం రకం వరి ధాన్యాన్ని ఎపిసీడ్స్ రైతులకు అందించినపుడు తీసుకోలేదు. కారణం కొత్త రకం దిగుబడి ఎలా ఉంటుందో మార్కెట్‌లో ధరలు ఎలా ఉంటాయో ఏమో అని రైతులు చొరవ చూపలేదు. అప్పటిలో బిపిటి 5204లకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే క్రమేపి మార్కెట్‌లో ఎడిటి 37రకం ధాన్యంకు ఎనలేని డిమాండ్ వచ్చింది. నేడు మార్కెట్లో ఈ బియ్యానికి మంచి గిరాకి ఉంది.ఈ బియ్యాన్ని ప్రతి ఒక్కరు ఇడ్లి తయారికి ఉపయోగిస్తున్నారు. నిరుపేదలు అ బియ్యాన్నే అన్నంగా తయారు చేసుకుంటున్నారు.సాధారణంగా దీనిని స్వల్ప కాలిక పంటగా పండిస్తారు. 90రోజుల్లో పంట చేతికొస్తుంది. ఎకరాకు 40 నుంచి 50 బస్తాలు పండిచే రైతులున్నారు. ముఖ్యంగా చెర్లోపల్లి, టిఎంవికండ్రిగ, ఊరందూరు, తొండమనాడు పరిసరాల్లో ఈ వరిని అత్యధికంగా పండిస్తున్నారు. ముందస్తు ఖరీఫ్‌లో ఈ వరిని పండించి తరువాత రబీ సీజన్‌లో వేరుశెనగ పంటను పండిస్తున్నారు. మొదట అనాశక్తి చూపిన అన్నదాతలు ఈ రకానికి మార్కెట్లో మంచి గిరాకి రావటంతో పోలోమని పండించుటకు సిద్దమయ్యారు. ఈ ఏడాది ఎపిసీడ్స్ కార్పొరేషన్ చేసిన ఉత్పత్తి వరిలో అత్యధిక శాతం ఎడిటి 37ను రైతులు తీసుకున్నారు. ఈ రకాన్ని తమిళనాడు లోని ఆంధ్ర బోర్డ్‌లో కూడా విస్తారంగా పండిస్తున్నారు.

**కొనబోతే కొరికి అమ్మబోతే అడవి:** మార్కెట్లో నేడు అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు రూపొందించి అమలు చేస్తున్నా వ్యవసాయమే ప్రధాన జీవనంగా గడుపుతున్న రైతన్నకు మాత్రం గిట్టుబాటు ధరలు లేకుండా తల్లడిల్లుతున్నారు. ఈ ప్రాంతాల్లో బుడ్డల వడ్లు విస్తారంగా పండించటం జరుగుతుంది. రెండేళ్ళుగా వాన చుక్క జాడలేదు.దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారింది. అన్నదాతలు ఆకాశం వైపు చూడటం తప్ప వరుణుని కరుణ లభించటం లేదు. దాంతో దుక్కులు దున్నుకొని దిక్కులు చూస్తున్నారు. ఎడిటి 37 రకం వరి పండించటానికి సన్నాహాలు చేసుకున్న రైతులు మాత్రం మార్కెట్‌లో బియ్యం ధరలు చూసి తీవ్ర మనస్థాపానికి గురౌతున్నారు. తాము పండించినపుడు కల్లాల్లోనే 75కిలోల బస్తా వారి తూకాల ప్రకారం రూ.700 నుంచి 800ల లోపల తీసుకెళ్ళిన వ్యాపారస్తులు నేడు రెట్టింపు రేట్లు విక్రయించటం గమనిస్తే తాముకొనబోతే కొరివిగాను అమ్మబోతే అడవి'గా మారిందని వాపోతున్నారు. కిలో 5-6 రూపాయలకు కూడా పలకని ధరనేడు మార్కెట్లో కిలో రూ.35ల ధరల పరిస్థితి అర్థమౌతుంది. అంతేకాక మార్కెట్లో ప్రతి ఒక్క ధర స్వల్పంగా పెరుగుతున్నాయి.కానీ రైతులు పండించిన బుడ్డలు బియ్యానికి మాత్రం ధరలు పడిపోవడం మార్కెట్ మాయాజాలం అని రైతులు వాపోతున్నారు.పామోలిన్ ధరలు తగ్గుతుంది. శెనగనూనె ధర. కిలో రూ.200లు అయ్యిందికానీ తరువాత తగ్గలేదు. ఉల్లిపాయలు పూన రకాలు కిలో రూ.20లకు పడిపోయింది.

# కన్నకొడుకు కష్టాన్ని చూసి చలించిన నారా భువనేశ్వరి

## మీ రుణం ఎలా తీర్చుకోవాలో! అని వాలంటీర్లకు పరామర్శ

**నంద్యాల, మే 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ పాలన పట్ల ప్రజల్లో వచ్చిన విసుగు వ్యతిరేకతతో టిడిపిజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టారు. 100రోజులు పూర్తి అయిన సందర్భంగా నందమూరి నారాకుటుంబ సభ్యులు సోమవారం పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి నారా లోకేష్ తల్లి నారా భువనేశ్వరీ పాదయాత్ర చేసిన తీరును తెలుసుకొని నడిచే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని గత వందరోజులుగా సుమారుగా 1200 కిలో మీటర్ల పాదయాత్ర చేసి అలసినప్పటికి, కాళ్లు వాసినప్పటికి తల్లి కష్టాన్ని చూసి చలించిపోయింది. అతనితో పాటు వాలంటీర్లగా వ్యవహారిస్తున్న వారిని అప్యా యంగా పలకరించి నా బిడ్డతో పాటు మీరు నడుస్తున్నారని మీ రుణంఎలా తీర్చుకోవాలో అర్థం కావడం లేదని యువగళం పాదయాత్రలో లోకేష్‌తో కలిసి నడుస్తు కంటికి రెప్పలా చూసుకుంటున్న యువగళంవాలంటరీ బృందానికి ప్రత్యేకధన్యవాదాలుచెప్పిన భువనేశ్వరీ, నేను ఒక అరపూట నడిస్తేనే చుక్కలు కనబడ్డాయి. అలాంటిది మీరు 100 రోజులుగా ఎండను, వర్షాన్ని లెక్కచేయకుండా రాత్రి, పగలు కష్టపడి మీబాధ్యతలు నిర్వహిస్తున్నారు. యవగళం కోసం మీ కుటుంబాలను కూడ వదలిపెట్టారు. అది చాల పెద్ద విషయం ఈ పాదయాత్రకు మీ కుటుంబ సభ్యులు కూడ ఒప్పుకొని ఇక్కడికి పంపినందుకు మీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భువనేశ్వరీ తెలిపారు. రాత్రి వాలంటీర్లలందరికి సమావేశమై స్వయంగా యోగ క్షేమాలు తెలుసుకొని వారందరికి తనే భోజనం వడ్డించి అప్యాయంగా పలకరించడం వాలంటీర్లు ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయారు. బండిఆత్మకూరు శిబిరంలో జిల్లాలోని ఎన్ఎంఆర్, టైంస్కేల్ ఉద్యోగులు యువనేత లోకేష్‌తో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో 10 వేలు ఉండగా కొందరు అనారోగ్యానికి గురై మరణించారని మరికొందరు పదవి వీరమణ చేశారని ప్రస్తుతం 4,365 మంది ఫుల్‌టైం, 380 మంది పార్ట్‌టైంగా సేవలు అందిస్తున్నామన్నారు. లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులను దారుణంగా మోసగించారని అధికారం కోసం రక రకాల హామిలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత అందరిని నట్టేట ముంచారన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. పార్నపల్లె గ్రామంలో పాదయాత్రలో భాగంగా రోడ్డుపై వస్తుండగా 60 సంవత్సరాల ముస్లీం మహిళ షేక్ హుస్సేన్‌బేగ్ సైకిళ్ళకు పంక్చర్‌వేస్తు కనిపించింది. ఆమెతో లోకేష్ మాటమంతి కలిపి ఆమె వివరాలు సేకరించి చలించిపోయారు. ఈవృద్ద ముస్లీం మహిళను ఆదర్శంగా తీసుకోవాలని ఈమె చిరకాల కోరిక అయిన హాజ్‌యాత్రకు పంపేందుకు నేను నావంతు సహాయం కృషిచేస్తానని హామి ఇచ్చారు.అవ్వాతాతలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామంలో నంద్యాల నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు క్రెయిన్‌తో గజమాలతో స్వాగతం పలికారు. నియోజకవర్గ ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, రాష్ట్ర ముస్లీం మైనార్టీ అధ్యక్షులు మౌలాన ముస్తాక్ అహమ్మద్, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, ఎవిఆర్ ప్రసాద్, ప్రముఖ న్యాయవాది మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి, అడ్వకేట్ బొమ్మిరెడ్డి రాంమోహన్‌రెడ్డితో పాటు వేలాది మంది కార్యకర్తలు జై లోకేష్, జై చంద్రబాబు, జై తెలుగుదేశం అనే నినాదాలతో ఆప్రాంతమంతా మారుమోగిపోయింది. కొత్తపల్లెలో స్థానికులతో మాటమంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నంద్యాల శివారులోని టిడిపి హయాంలో రూ.3 కోట్ల నిధులతో కాపు భవన్ ఏర్పాటు చేశారు. ఆ భవన నిర్మాణం ఈ ప్రభుత్వంలో పూర్తిగా పట్టించుకోక అలాగే ఉండిపోయింది. దానిని బాగుచేసే బాధ్యతను టిడిపి తీసుకుంటుందని తెలిపారు. అనంతరం మూలమఠం సమీపంలో ఏర్పాటు చేసిన విడిది బసలో ఉండిపోయారు.

## నేడు మహాయజ్ఞానికి పూర్ణాహుతి: హాజరు కానున్న సిఎం జగన్



**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలోని ఇందిరా గాంధీ క్రీడామైదానంలో జరుగుతున్న చండీ. రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం గత అయిదు రోజులు హైందవ సనాతన సంప్రదాయాలను అనుసరించి ఘనంగా జరుగుతుంది.యాగంలో భాగంగా సప్త నదులు, మూడు సముద్రాలు, ప్రత్యేకించి మానస సరోవరం నుంచి తెప్పించిన పవిత్ర జలాలతో, కశ్మీర్ నుంచి తెప్పించిన సుగంధ ద్రవ్యాలతో, కుంకుమ పువ్వును, ప్రత్యేకించి కస్తూరి జలంతో అంగరంగ వైభవంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారికి విశేష అభిషేకాలు చేసారు. ఆద్యంతం ఈ మహాక్రతువును కన్నుల పండువగా, అత్యంత వైభవోపే తంగా రుత్వికులు నిర్వహించారు.వైఖానసం, పాం చరాత్రం, శైవం,వైదిక స్మార్థం అనే చతురాగమశాలనందు ప్రత్యేకంగా రుత్వికులచే శాస్త్రోక్తంగా 108 కుండాలలో విశేష పూజలు,అర్చనలు, హోమాలు నిర్వహించారు. సుదర్శన హోమం, నరసింహ్మాస్వామికి పాంచరాత్రంలో భాగంగా నిర్వహించారు.మంత్రి ధర్మాన ప్రసాదరావు,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ(నాని) సందర్శించారు. సాయంత్రం జరిగిన అర్చక శిక్షణ అకాడమీ సంచాలకులు డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి ధారిమ్మక ప్రవచనం ఆకట్టుకుంది. యల్లా జోశ్యుల అనురాధ నృత్యదర్శకత్వంలో వెంకటేశ్వరవైభవం, అన్నమయ్య సంకీర్తనం నృత్య రూపకం ఆలరించింది.ఈ యాగం పూర్ణాహుతి ఈ నెల 17న ఉదయం 11.38గంటలకు జరుగుతుందని దేవాదాయ,ధర్మదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.యాగంను మహా యజ్ఞసంకల్పం తీసుకుని ప్రారంభానికి నాంది పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్ణాహుతిలో పాల్గొంటారని తెలిపారు.సీఎం జగన్ మహాయజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరవుతున్న విషయాన్ని సీఎంవో కార్యాలయం వెల్లడించింది. సీఎం జగన్ రేపు ఉదయం 8.50 గంటలకు తాడేపల్లిలోని నివాసగృహం నుంచి బయలుదేరి యాగశాలకు చేరుకుంటారు. పూర్ణాహుతి ముగిసిన అనంతరం ఆయన తిరిగి తన ఇంటికి చేరుకుంటారు.

## లక్ష్యాలకు చేరని బ్యాంకర్లు

**ముఖ్య అతిధిగా హాజరైన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగత్‌కిషన్‌రావు కరాడ్**

**విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త:** ప్రాధాన్యత రంగానికి బ్యాంకర్స్ ఇవ్వాల్సిన రుణాలు వాటి లక్ష్యాల కంటే తక్కువగా ఉన్నాయని ప్రైవేట్ బ్యాంకులు రుణాలు తక్కువగా ఇస్తున్నాయని కౌలు రైతులకు లోన్ పెంపు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికి ఇంకాఆశించిన స్థాయిలో ఫలితాలు ప్రైవేట్ బ్యాంకులు చూపించడంలేదని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అన్నారు. విశాఖలోని దసపల్లా హోటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



కేంద్ర ఆర్థిక శాఖసహాయ మంత్రి భగత్‌కిషన్ రావు కరాద్ అధ్యక్షతన నిర్వ హించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకి ఇస్తున్న రుణాలు, టిడ్కో హౌసింగ్‌కి ఇచ్చే లోన్లు మ రింత పెంపుదలచేయాలని గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధ న్‌రెడ్డి ఫైనాన్స్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శంషేర్ సింగ్ రావత్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకన్న చెల్లి గంగమ్మకు భక్తితో టిటిడి ఉద్యోగుల సారె

**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి చెల్లెలయిన తిరుపతి నగరంలో కొలువైన తాతయ్యగుంట గంగమ్మకు తిరుమలతిరుపతి దేవస్థానం అధికారులు భక్తితో సారెను తీసుకువచ్చి సమర్పించారు. గంగమ్మ ఆలయంలో జాతర చివరరోజు మంగళవారం ఉదయం టిటిడి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్, ఉపాధ్యక్షుడు రంగానాయక్, సునీల్‌కుమార్,కోశాధికారి రేఖ, వర్కింగ్ ప్రెసిడెంట్ వంకీపురం పవన్ తదితరులు తమతమ కుటుంబంతో కలసి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారెను తీసుకువచ్చి సమర్పించారు.సాంప్రదాయంగా టిటిడి ఉద్యోగులు గంగమ్మకు పసుపు,కుంకుమ,పూలు,పళ్ళు,రవికె, పట్టుచీరల సారెను సమర్పించడంఆనవాయితీ.గంధంబొట్టుపెట్టుకుని వేపాకు చేతబూని వివిధవేషధారణలతో శోభాయాత్రగాసారెనుసమర్పించారు.అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



## 2,872 శ్లోకాలు..16గంటలు

### నిరంతరాయంగా ఏడుకొండల్లో సుందరకాండ అఖండపారాయణం

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** హనుమత్‌జయంతి వేడుకల్లో భాగంగా మూడవరోజు మంగళవారం ఉదయం తిరుమలక్షేత్రం ధర్మగిరి వేదపాఠశాలలో 16 గంటల పాటు 2,872శ్లోకాలను 67మంది వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. ఉదయం 6గంటలకు మొదలైన సుందరకాండ అఖండపారాయణం శ్లోకాలు రాత్రి 10.30గంటల పండితులు పారాయణం చేశారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్ళి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియజేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్ళిన విధంగా పండితులు నాలుగుబృందాలు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం మొదట సంక్షిప్త రామాయణం నుండి 100శ్లోకాలను తరువాత సుందరకాండలోని శ్లోకాలనుపారాయణం చేసి ప్రపంచంలోని ప్రజల నుంచి అభినందనలు అందుకున్నారు. ఈసందర్భంగా ప్రాంగణంలో వివిధచోట్ల ఆంజనేయుడి దివ్యరూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.టిటిడి ఇఒఎవి ధర్మారెడ్డి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్యరాణి సదాశివమూర్తి, ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ విభీషణశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, వేదపండితులు భక్తిపారాయణంలో పాల్గొన్నారు.



## ఎండల్లో శిలాతోరణం చేరిన భక్తులలైన్లు

### వేసవి సెలవులతో ఏడుకొండలు కిటకిట: సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల, మే16 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లో విద్యాసంస్థలకు వేసవి సెలవులు మొదలై రెండువారాలు కావస్తుండటం, పది,ఇంటర్ ఫలితాలు వెలువడటంతో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య విపరీతంగా ఉంది. వేసవిసెలవులతో భక్తుల రద్దీ మోస్తరుగా ఉంటూ వచ్చినా సోమవారంనుంచి విపరీతంగా పెరిగింది. మంగళవారం ఉదయం 6గంటలకే తిరుమలలో లక్షమందికిపైగా భక్తులు చేరారు. సాధారణ సర్వదర్శనానికి సామాన్యభక్తులు శిలాతోరణం వరకు అదనపు వెలుపల క్యూలైన్లలో నిరీక్షిస్తున్నారు. వైకుంఠమ్ 1,2 లోని అన్నికంపార్టుమెంట్లు నిండిపోయాయి.తిరుమలకొండ భక్తజనసంద్రంగామారింది. ఉదయానికి సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయించారు. 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు ఆరుగంటలు సమయం పైగానే వెంకన్న దర్శనానికి పడుతుంది.అదనపు వెలుపల క్యూలైన్లలో వేచివున్న భక్తులకు టిటిడి శ్రీవారిసేవకులు మంచినీరు. అన్నప్రసాదాలు, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు.మంగళవారం సాయంత్రం వరకు 53 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. తిరుమలకు వచ్చి కష్టాలు పడి వెంకన్న దర్శనం ముగించుకున్న భక్తులు తిరుగుప్రయాణమవడానికి కూడా బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది.బస్టాండ్‌లకు వచ్చిన బస్సుల్లో వచ్చినట్లే భక్తులు ఎగబడేందుకు పరుగులు తీస్తున్నారు.

## రైళ్ల హోల్డింగులు యధాతధం

### ఆదేశాలు జారీ చేసిన రైల్వే బోర్డు

**గుంతకల్లు రైల్వే, మే 16 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా నడుపుతున్న వివిధ రైలు సర్వీసులకు కల్పించిన హోల్డింగ్ (స్టాపింగ్) సదుపాయాన్ని తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు యధాతథంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొంటూ రైల్వేబోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో రైల్వేశాఖ దేశ వ్యాప్తంగా రైలు సర్వీసులను రద్దు చేయడం, అనంతరం వాటిని దశలవారీగా స్వల్ప మార్పులు, చేర్పులతో పునరుద్దరిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రయాణికుల డిమాండ్‌ను, స్థానిక అవసరాల దృష్టిలో ఉంచుకుని పలు రైలు సర్వీసులకు ప్రయోగాత్మకంగా కల్పించిన హోల్డింగ్/స్టాపింగ్‌లను తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు యధావిధిగా కొనసాగిస్తున్నట్లు రైల్వే బోర్డు తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## యువ శాస్త్రవేత్తల తయారీపై ఇస్రో దృష్టి

### దేశ వ్యాప్తంగా యువికా శిక్షణా తరగతులు ప్రారంభం



యువికా విద్యార్థులతో మాట్లాడుతున్న రాజరాజన్

**శ్రీహరికోట (తడ), మే 16 ప్రభాతవార్త:** చిన్నతనం నుంచే విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి పెంచడానికి ఇస్రో యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) చేప ట్టింది. ఇందులో భాగంగా దేశంలోని ఏడు ప్రాంతాల్లో యువికా 2023 ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఇందులో రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోట కూడా ఉంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ బెంగళూరు నుంచి వర్చువల్ విధానం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఆయా కేంద్రాల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు ఈ నెల 27వ తేదీ వరకు దీన్ని కొనసాగించనున్నారు. అంతరిక్ష విజ్ఞానంపై శిక్షణతో పాటు మరిన్ని విధానాలలో వీరికి అవగాహన కల్పిస్తారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తల ప్రసంగాలు, రాకెట్ ప్రయోగాలపై అవగాహన, ఉపగ్రహాల ఉపయోగాలు వంటి వాటి గురించి ఆయా కేంద్రాల్లో అవగాహన కల్పిస్తారు. ప్రతి ఏటా యువికా కార్యక్రమాన్ని జరిపినట్లే ఈ సారి కూడా ప్రస్తుతం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. శ్రీహరికోట లోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో 56 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తుండగా, షార్‌డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఐఐఆర్ ఎస్‌లో 47 మంది, ఎన్ఇఎస్ఎసి కేంద్రంలో 60 మంది, ఎన్ఆర్ఎస్‌సిలో 40 మంది, ఎస్ఎసిలో 55 మంది యుఆర్ఎస్‌సిలో 41 మంది, విఎస్ఎస్‌సిలో 54 మంది శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమాల ముగింపు కూడా ఇస్రో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 27న షార్‌లో ముగింపు కార్యక్రమం జరగనుండగా, 29న జీఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు.

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్‌రోగర్స్

# పంచాయతీలను పటిష్టం చేయాలి!

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేస్తున్నట్లు ఎప్పటికప్పుడు అధికారంలో ఉన్న నాయకులు చెప్తున్నా, నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉన్నది. రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానికసంస్థల ప్రతినిధులకు పూర్తిగా అప్పగించని దురదృష్ట పరిస్థితులు కొనసాగుతూనేఉన్నాయి. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు చెప్తూనే ఉన్నారు. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ వారి మాటలకు, చేతలకు పొంతన లేకుండాపోతున్నది. గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తూనే ఉన్నారు. అధికారంలేని ఉత్సవ విగ్రహాలుగా మార్చే ప్రయత్నం నిరంతరం కొనసాగుతూనే ఉన్నది. వాస్తవంగా ఒకనాడు సర్పంచులకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ అది నేడు కానరావడం లేదు. ఇందుకు కారణాలు వారూవీరూ అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారనే చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగుదేశంకాలంలో గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచుల ప్రాధాన్యత తగ్గించారు. వారి ప్రమేయం లేకుండానే ఎన్నో కార్యక్రమాలు ఆయా గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. దీంతో సర్పంచులకు అంతకుముందు ఉన్న ప్రాధాన్యత కూడా తగ్గడం ప్రారంభమైంది. కానీ భారతదేశంలో స్థానికసంస్థలకు ప్రాచీన చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందునుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపువ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చింది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒకరూపంలో భారతదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తికల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్య లక్ష్యంలో స్థానిక సంస్థలను పరిపుష్టి చేయాలన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాం గంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిసూచించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్య క్రమాన్ని ప్రారంభించింది. గ్రామాలనుపటిష్టం చేసి వాటిని నిర్మాణాత్మకంగా అభివృద్ధిచేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష జనాభాతో ఒక యూనిట్ ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంతకాలంసాగిన తర్వాత అవి ఏమేరకు ప్రజలకుఉపయోగపడుతున్నాయి? అసలుఅవిప్రజలకు చేరి, ఉపయోగపడుతున్నాయా? లేవా? వాటిని మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో ఒక కమిటీనివేశారు. బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన ఈబృందం దేశంలోని అనేకప్రాంతాల్లో పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి 1958లో ఒక సమగ్రమైన నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునేఅధికారం, స్వేచ్ఛ, స్థానిక సంస్థలకుఉండాలని స్పష్టంగా సూచించింది. అవి మూడంచెల విధానం ఉంటే బాగుంటుందని కూడా తమ నివేదికలో పేర్కొన్నారు. ఆ నివేదిక సూచనల మేరకేదేశంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మొదటిగా రాజస్థాన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టం, ఎం.పి పాయ్ కమిటీ నివేదికను అనుసరించి బ్లాక్‌ల కుదింపు, 1985లోసమితుల రద్దు, 1986లో మండలప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు ఇలా ప్రభుత్వాలు మారినప్పుడు వారి ఆలోచనావిధానాలు మారినప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నోమార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులోఉండాలని ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించి 1994 మే 30వ తేదీ నుంచి ఈ శాసనం అమలులోకి వచ్చింది. ఈచట్టం ప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజక వర్గాలను ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు అని కొత్తపదవులు సృష్టించారు. ఒకపక్క సర్పంచ్, మండలాధ్యక్షుడుఉండగా వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో?, అసలు వారు ఏం చేయాలో? ప్రజలకే కాదువారికి కూడా తెలియకుండాపోయింది. ఇది ఓవర్‌లాపింగ్ అవుతుందని, ఎంతో మంది ఎన్నిసార్లు, ఎన్ని విధాలుగా చెప్పినా పాలక పెద్దలకు చెవికెక్కలేదు. ఏదిఏమైనా రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీ ర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు చేపడుతున్న ఎన్నో పథకాలకు స్థానిక సంస్థల భాగస్వామ్యమే లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో సర్పంచ్‌ల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఐసెన్‌బర్గ్

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే గాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.



జోసెఫ్ కన్రాడ్

## ప్రజావాక్కు



### విద్యాశాఖలో ఇన్‌ఛార్జీలే చిక్కు

తెలంగాణ రాష్ట్రంలో 33జిల్లాలుంటే 12మందే రెగ్యులర్ డిఈవోలు పనిచేస్తున్నారు. మిగిలిన 21 జిల్లాలకు ఇంఛార్జీలే దిక్కు. తెలంగాణలో 66 డిప్యూటీఈవో పోస్టులుంటే ఇద్దరే రెగ్యులర్ డిప్యూటీ ఈవోలుఉన్నారంటే పరిస్థితిఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలోని 596 మండలాలుంటే 20 మందే రెగ్యులర్ ఎంఈవోలున్నారు. మిగిలినచోట్ల ఉన్నత పాఠశాలల్లో పని చేసే సీనియర్ హెచ్‌ఎంలకు ఇంఛార్జీ ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించారు. వీరిలో ఒక్కొక్కరికీ రెండు నుంచి 12 మండలాల బాధ్యతలు ఉన్నాయి. ఏకీకృత సర్వీస్ రూల్స్ ఉండటంతో ఎంఈవోల నియామకం జరగడం లేదు. మరో వైపు టీచర్ పోస్టులు రాష్ట్రంలో 16,122 ఖాళీగా ఉన్నట్లు సమగ్ర శిక్షా అభియాన్ పిఎబి సమావేశంలో కేంద్రం తెలిపింది. టీచర్ సంఘాలు మాత్రం సుమారు 21వేల వరకు టీచర్ పోస్టులురాష్ట్రంలో ఖాళీగా ఉన్నాయని పేర్కొంటున్నాయి. పండిట్, పీఈటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పెండింగ్‌లోనే ఉంది. 5571ప్రాథమిక పాఠశాలహెచ్‌ఎంపోస్టులనూ ప్రభుత్వం మంజూరు చేయాల్సిన ప్రతిపాదన ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### ప్రజాస్వామ్యం గెలిచింది!

కర్ణాటక రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కర్ణాటక ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడం సంతోషకరం. ప్రజాబలం లేకపోయినా దురాశ, పదవీ వ్యామోహంతో పెత్తనం చేద్దామనుకున్న వారికి ఈ తీర్పు కనువిప్పు. ఇదే సందర్భంలో ప్రజాస్వామ్య విలువలకుపాతరవేసి, ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ సంస్కృతిని అమలు చేస్తున్న బిజెపికి గట్టిగా బుద్ధి చెప్పిన వైనం రాజకీయ పార్టీలకు గుణపాఠం కావాలి. ప్రజలు కూడా ప్రలోభాలకు, ఉచితాలకు తలొగ్గక ప్రగతికాముకలకు అవకాశం ఇవ్వాలి. తద్వారా సమాజానికి, భావితరాలకు మేలు కలగాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### సజ్జల భాష అభ్యంతరకరం!

ప్రభుత్వ సలహాదారు సజ్జల ప్రతిపక్షాలను తోడేళ్ల మంద అని వ్యాఖ్యానించడం వారి దురహంకారానికి అద్దంపడుతున్నది. ప్రభుత్వ వైఫల్యంతో రైతులు, గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర కీలకం. పాలకపక్షం వారి సలహాలను, సూచనలను, విమర్శలను హుందాగా స్వీకరించాలి. దురదృష్టవశాత్తు పాలకపక్షంలో పరిపక్వత లోపించింది. ఈ కాలంలో కూడా ఇలాంటి అనాగరికులు ఉన్నారా అన్న భావన ప్రతి ఒక్కరిలో కలుగుతుంది.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### కమలానికి పాఠం, కాంగ్రెస్‌కు ఊతం

కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిక్యాన్ని కట్టబెట్టారు అక్కడి ప్రజానీకం. రాష్ట్ర పాలనా పగ్గాలు చేతికి అందించి కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ మీద నమ్మకం నిలిపారు. బిజెపి జైత్రయాత్రకు బ్రేక్‌వేశారు. తొలుత నుండి అక్కడి ఫలితాలు కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా రానున్నట్లు అంచనాలు ఎక్కువే ఉన్నప్పటికీ ఈ తరహా ఘనవిజయం మాత్రం ఎవరూ ఊహించలేదు. అక్కడి రాష్ట్రప్రభుత్వం పగ్గాల్ని ప్రతి ఎన్నికలకీ మార్చి ఇవ్వడం 1985 నుండి ఆనవాయితీ. ఈసారి ఆ ఆనవాయితీని తిరగరాసేలా అధికారంలో ఉన్న బిజెపి ఏమీ అద్భుతాలు సృష్టించలేదు. పైగా అవినీతి ముద్ర, భావోద్వేగాల అంశాలపై అతిగా ఆధారపడే ధోరణి, బలహీనమైన రాష్ట్ర నాయకత్వం ఆ అవకాశాన్ని మరింత క్లిష్టతరం చేశాయి. కనుకనే జాతీయ నాయకత్వం తీవ్రంగా శ్రమించాల్సివచ్చింది. జెడిఎస్ ఐదు శాతం ఓట్లు గతం కన్నా కోల్పోగా, అంతే శాతం ఓట్లు కాంగ్రెస్‌కి కలవడం విశేషం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### జనరిక్ మందులనే రాయండి!

కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వంహెచ్చరిక జారీచేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకు మెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలన రోగులపై ఆర్థికభారం తగ్గుతుంది. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రులలోనే కాకుండా దేశం మొత్తం మీద ఉన్న అన్ని ఆస్పత్రులకు కూడా వర్తించే విధంగా పేదలకు వైద్య ఖర్చులు తగ్గుతాయి. దీనిని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### బాలకార్మికులకు విముక్తి కల్పించాలి

బాల కార్మికులను వారికి ఆ శ్రమ నుండి విముక్తి కలిగిస్తున్నాం అని చెబుతున్నా కూడా ఇంకా వారు షాపుల్లో, వేరే దుకాణాల్లో పనిచేస్తూనే ఉన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలు వారి బంధువుల నిరాదరణకు గురై షాపుల్లో చేరి పనిచేస్తున్నారు. ఇలాంటి వారినిగుర్తించి పాఠశాలలో చేర్పించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలి. కొంతమందికి తల్లిదండ్రులు ఉన్నా కూడా వారే జీతం డబ్బులకోసం తమ పిల్లలజీవితాన్ని పాడు చేస్తు న్నారు. అధికారులు బాలకార్మికుల్ని గుర్తించి వారికి ముక్తి కలిగించాలి. వారిని పనిలో చేర్చుకున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్.కె. యాకూబ్, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతులు 'కాడి' వదిలితే ఆహార సంక్షోభమే!

ప్రపంచవ్యాప్తంగా ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీని కారణంగా కరవుపరిస్థితులు ఏర్పడి వ్యవసాయ దిగుబడులు తగ్గుతాయని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ హెచ్చరించింది. ధరల పెరుగుదలతో ఆహారం అందని పరిస్థితులు నెలకొంటాయని మంత్రిత్వశాఖ ముందుగానే హెచ్చరిస్తుంది. గత సంవత్సరం వరదలు సంభవించి పాకిస్థాన్‌లో పంటలు మొత్తం పాడవడంతో అక్కడ ప్రజలు ఆకలితో అలమటించారు. ప్రభుత్వం ఇచ్చే రొట్టెల పిండికోసం తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఒకసారి గమనించాలి. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలు అయితే ఏ రైతుభరిస్తాడు! అతని బతుకు తెరువు ఎలా? అతని కుటుంబ పోషణ ఎలా? ఆలోచనల్లో ఈ సమాజంఉందా అన్న ప్రశ్న తలెత్తక తప్పదు.

**డాక్టర్ రిక్కిరెడ్డిఆదిరెడ్డి**

వాతావరణ మార్పుల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు, వడగండ్ల వానకు, ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి రైతులను నిండా ముంచుతున్నాయి. కళ్లాల్లో ఉన్న ధాన్యం. పొలాల్లో ఉన్న వరి, మొక్కజొన్న, వేరుశనగ మామిడితోటలు, మిరప, కూరగాయలు తోటలు ఒక్కమాటలో చెప్పాలంటే రైతు పండించే ప్రతి పంట మట్టిపాలు అయిందని చెప్పాలి. మార్చి 16 నుంచి 19వ తేదీ వరకు కురిసిన అకాల వర్షాల వల్ల 2.28 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారికంగా ప్రకటించింది. గతంలో ఎన్నడూ రైతులకు నష్టపరిహారం చెల్లించని ప్రభుత్వం మార్చినెలలో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో జరిగిన పంట నష్టం స్వయంగా ముఖ్యమంత్రి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల గోడును చూసి తాను స్వయంగా రైతుని రైతు నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ నష్టంగా భావిస్తూ పంట నష్టపోయిన ప్రతిరైతుకు ఎకరానికి పదివేల రూపాయలు చెల్లిస్తున్నట్లు ఈమొత్తం వెంటనే రైతుఖాతాలో జమ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తం రాష్ట్రంలోని 22 జిల్లాల్లో పంటలు కోల్పోయారని ప్రభుత్వం సూచాయగా అంగీకరించింది. కౌలు రైతులకు కూడా నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. 2.28 లక్షల ఎకరాలలో 1.51 లక్షల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించే విధంగా అంగీకారం కుదిరింది. ఇందులో 77 ఎకరాలకు కోతపడింది. కానీ ఇప్పటివరకు పంట నష్టపోయినరైతులకు రైతుల ఖాతాల్లో ఒకపైసా కూడా జమ కాలేదు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అందకుండాపోతుందని, దంచికొట్టిన వానలకు వానల్లో కొట్టుకుపోయిన ధాన్యాన్ని చూసి, పంటలను చూసి రైతు గుండెలు బాదుకున్నాడు. రాష్ట్రంలో రైతుల కోసం పల్లెల్లో 572 కోట్ల ఖర్చుతో 2601 రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించి రెండు సంవత్సరాలు దాటినా వీటిలో ఎటువంటి కార్యక్రమాలు జరగక నిరుపయోగంగా ఉన్నాయి. అదేవిధంగా పనికిరాని పనులపై ప్రభుత్వం డబ్బులు కుమ్మరిస్తుందని విమర్శలు ఉన్నాయి. ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీని కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడి వ్యవసాయ దిగుబడులు తగ్గుతాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ హెచ్చరించింది. ధరల పెరుగుదలతో ఆహారం అందని పరిస్థితులు నెలకొంటాయని మంత్రిత్వశాఖ ముందుగానే హెచ్చరిస్తుంది. గత సంవత్సరం వరదలు సంభవించి పాకిస్థాన్‌లో పంటలు మొత్తం పాడవడంతో అక్కడ ప్రజలు ఆకలితో అలమటించారు. ప్రభుత్వం ఇచ్చే రొట్టెల పిండికోసం తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఒకసారి గమనించాలి. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలు అయితే ఏ రైతు భరిస్తాడు! అతని బతుకు తెరువు ఎలా? అతని కుటుంబ పోషణ ఎలా? ఆలోచనల్లో ఈ సమాజం ఉందా అన్న ప్రశ్న తలెత్తక తప్పదు. సమాజం ఆలోచన ఎప్పటికప్పుడు తాజా పరిస్థితులను బట్టి ఉండాలి. లేకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రాజకీయ నాయకుల మాటలకు మోసకపోకతప్పదు. ముఖ్యంగా అత్యధికంగా ఈ సమాజంలో ఎక్కువ మోసపోతున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే కేవలం వ్యవసాయదారుడు మాత్రమే అని చెప్పాలి. ఇటువంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వ్యవసాయరంగానికి ప్రస్తుత పాలకులు ఏమాత్రం స్పందించక నష్టపోయిన రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాల్సిన ఆలోచన లేకపోవడం దురదృష్టకరం. కేవలం నామమాత్రపు మాటలు, నామమాత్రపు పర్యటనలు తప్ప రైతుకు భరోసా ఇచ్చి ఆదుకునే నాథుడు లేకపోవడం ఈ దేశంలో రైతులు



చేసుకున్న పాపం అనేచెప్పాలి. వేదికలెక్కి రైతే రాజు దేశానికి అన్నం పెట్టే వ్యక్తి అనిచెప్పగానే చప్పట్లు కొట్టడమే తప్ప చప్పట్లు కొట్టిన చేతితో మనం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేస్తున్న ఓటును గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఈ దేశాన్ని ఏలుతున్నవారు ఎవరు? లాభపడుతున్నవారెవరు? ముందు చూపు లేకపోతే మనం ఆలోచన చేయకపోతే ఈ సమాజంలో నెలకొన్న పరిస్థితులు మరింత పెరిగిపోయే ప్రమాదం లేకపోలేదు. సమాజంలో అట్టడుగువర్గాల అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోని ప్రభుత్వాలు ప్రస్తుతం పరిపాలిస్తున్న నాయకులలో రైతుల పట్ల సానుభూతితో పరిపాలించే వ్యక్తులు ఎవరు లేరు. ఎందుకంటే గడిచిన 75 సంవత్సరాల కాలంగా రైతును రోజూ పొగుడుతున్నారే తప్ప రైతుకు చేయూత అందించడంలో విఫలమవుతున్నారు. ఎందుకంటేరైతుల పరిస్థితులు దేశంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రైతులు తీవ్రంగా వ్యతిరేకించి చట్టాలు రద్దు చేసే వరకు ఉద్యమించిన విషయాన్ని మనం ఒక్కసారి ఆ స్ఫూర్తిని నెమరవేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెట్టిన పెట్టుబడి, చేసిన కష్టం, పండించిన పంట అమ్ముకోవడానికి పోతే కొనేవారు లేక, సరైన ధర లేక తెచ్చిన అప్పులు తీర్చలేక రైతు తన పొలంలోని తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకుపాల్పడుతున్నారు. ఇది గమనించనంత కాలం రైతుల పరిస్థితులు ఈ విధంగానే కొట్టుమిట్టాడుతాయి. అటవిక సమాజం నుండి నాగరిక సమాజానికి నాంది పలికిన వ్యవసాయ రంగం లాభసాటిగా ఉంటుందా అన్న ప్రశ్న తలెత్తక మానదు. ఎందుకంటే ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు అంగట్లో రైతు పడుతున్న కష్టాలు, ఒక్కసారి నెమరవేసుకుంటే స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయరంగం అంత అనుకున్నంత సులువుగా ఉండదు. మట్టిలో పుట్టి, మట్టిలోపెరగాలి. అప్పుడే వ్యవసాయరంగం అనే పేరు దానికి సరిపోతుంది. ఈ దేశంలో చాలా అమాయకంగా మోసపోతున్నది ఎవరు అనుకుంటే అది రైతే. కాబట్టి రైతును మనం గౌరవించాలి. సహాయపడాలి. రైతుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగాప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో 85 శాతం చిన్న, సన్నకారు రైతులు పంటలు సాగు విషయంలో వెనుక ముందు ఆలోచించవలసి వస్తుంది. ఎందుకంటే ఆరుగాలం కష్టపడితే చేతికి అనేది ఎంత అన్న విషయాన్ని రైతు ఆలోచన చేయాల్సిన రోజులున్నాయి. పంటలు సాగు విషయంలో రైతులు అనుసరిస్తున్న విధానం తరతరాలుగా వస్తున్న విధానాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఆధునిక కాలంలో యంత్రాల వినియోగం పెరిగిపోయిందని చెప్పవచ్చు. చాలా మంది రైతులు అమాయకులని, నిరక్షరాస్యులని మోసం చేసే వారు ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వపరంగా రైతులకు అందుతున్నది ఒక వెంట్రుక శాతంమాత్రమే అనిచెప్పాలి. ఎందుకంటే రైతులకు భరోసా కల్పించడంలో సాగు విధానంలో ఆధునిక పద్ధతుల వివరాలను రోజు మనం పత్రికల్లో మీడియాలో ఊకదంపుడు ఉపన్యాసాలు చూస్తున్నవే, చదువుతున్నవే. 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని ప్రారంభించింది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతింటే ఈ పథకం కిందరైతులకు నష్టపరిహారం అందిస్తారు. ఈ పథకం వలన రైతులకు ఎటువంటి ప్రయోజనం కలగడం లేదని మెరుగైన బీమా పథకాన్ని తెస్తామని 2019లో దీని నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలిగింది. 2018 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రైతుల రుణమాఫీ ఏకమొత్తంలో మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఐదేళ్ల గడిచిపోతున్నా ఇప్పటివరకు బ్యాంకుల్లో ఉన్న రైతుల లక్ష రూపాయల రుణమాఫీ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెచ్చిన అప్పులు తీర్చడమే కాకుండా కొత్తగా తెచ్చుకున్న రుణాలు కూడా ఈపంటతో తీరుస్తామని రైతులు ఎంతగానో భావించినా అకాల వర్షాల వల్ల అది సాధ్యం కాలేదు. రైతుల్లో మొత్తం రుణమాఫీ కావాలంటే రూ. 20,351 కోట్లు ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు కేవలం రైతులకు రూ. 6,385 కోట్లు మాత్రమే కేటాయించింది. ఇప్పటికైనా ప్రభుత్వం పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. లేదంటే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు అంటున్నారు. ●

# ప్రజాస్వామ్యం గాడిన పడేదెప్పుడు?

**పూసాల సత్యనారాయణ**

ఎంకిపెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు హైటెక్ అభివృద్ధి మనిషిని మరణం అంచునకు రాకెట్స్ స్పీడ్‌లో తీసుకెళుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా పరిపాలకులకు అధికారం చెలాయించడం తప్ప కమ్ముకొస్తున్న కాలుష్యాన్ని తరిమి కొట్టలేకపోయారు. స్త్రీలపై లైంగిక వేధింపులకు అత్యాచారాలకు కళ్లెం వేయలేకపోయారు. స్మశానంలో గుట్టలుగా పోగు అవుతున్న శవాలుఅభివృద్ధి కింద లెక్కవేయడమా? మతాలను రెచ్చగొట్టే రాజకీయ పార్టీలుదేశంలో శాంతి మంత్రాన్ని జపించగలవా? జాతీయ గీతం భరత మాత బిడ్డలకు మధుర సంగీతం వినిపించాలి. కాని ఐక్యతలో అపశృతి ఎందుకు? 143.86 కోట్ల వరకు జనాభాను పెంచి చైనాను మించి రికార్డు బద్దలు కొడితే అది అభివృద్ధేనా? దేశంలో మూఢనమ్మకాలు పిజ్జాసెంటర్‌లా విస్తరించితే పెట్రోల్ బంకుల్లా ఆకలి చావులు సంఖ్య పెరిగితే అది కూడా ఒక హైటెక్ అభివృద్ధిగా పిలువబడుతుందా? పాలకులు మతాలకతీతంగా ఉండి నిష్పక్ష పాతంగా నీతివంతంగా పరిపాలిస్తున్నారా? లౌకిక ప్రజాస్వామ్యంలో కులాల చిచ్చు ఎందుకు? పాలకులను ఎన్నుకున్నది ప్రజలే కనుక ఒక్కసారి ఆలోచించి సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. అక్షరాస్యత ఉన్నవాళ్లు మేధావులు ఎట్టిపరిస్థితుల్లో కూడా నోట్ల కొరకు ఓట్లు అమ్ముకోవద్దు. అప్పుడే ప్రజాస్వామ్య పరిపాలన గాడిలో పడుతుంది. రాజకీయ నాయకులందరూ పాదయాత్రలు చేసేవారే ప్రజలపక్షం ఉన్నవారే. ఎవడు దొంగో ఎవడు దొరో అర్థం అయితే ఓట్లు. మనిషి తింటున్న ప్రతి దానిలో తాగే పానీయాలలో కల్తీ కరోనాలా అభివృద్ధి చెందుతుంది. చట్టాలు ఉన్నా అమలుకు నోచుకున్న పాపాన పోలేదు. మూల్యం చెల్లించుకునేది ప్రజలే కనుక నిగ్గదీసి అడగాలి. ప్రశ్నించే గొంతుక ఉండాలి. ఉద్యమాలు హోరెత్తాలి, పోరాటాలు చేయాలి. అప్పుడే పాలకుల అధికారుల ఆటలు సాగవు. శిలాజ ఇంధనాల వినియోగం కార్బన్ డైక్సైడ్ వంటి గ్రీన్‌హౌస్ వాయువులు ఉద్గారాలు అడవుల నరికివేతలు నదులలో సముద్రాలలో కలుస్తున్న పరిశ్రమల వ్యర్థాలు వాడి పారేస్తున్న ప్లాస్టిక్ విచ్చలవిడిగా వేస్తున్న బోర్లు క్రిమి సంహారక మందులు మొదలైనవి భూగోళాన్ని నిప్పుల కొలిమిలా చేసి భగభగ మండిస్తుంది. ప్రకృతితో గిల్లికజ్జాలు పెట్టుకొని తన గొయ్యిని తానే తవ్వుకునే మనిషి మారేది ఇంకెప్పుడు? ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరాలు మన్‌కిబాత్‌లో ఉన్నాయా? ప్రజలే గ్రహించాలి. కోట్లు కుమ్మరించి ఖజానా ఖాళీ చేసి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళారులకు పంచిన ఫలహారమే అయినప్పుడు వాటితో లబ్ధిపొందిన వారెవ్వరూ! ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి ఆర్థిక మాంద్యం సృష్టించి ప్రజలపై పన్నుల విధించే పాలకులు నేరస్తులు కాదా? రుతువులు గతులు తప్పడానికి అకాల వడగళ్ల వర్షాలకు ప్రకృతి బీభత్సవానికి కారుకులెవ్వరు? చట్టాలు కఠినతరం చేసి ఉక్కుపాదం మోపి పర్యావరణ రక్షణకు చర్యలు వెంటనే చేపట్టాలి. అవగాహన సదస్సులు పెట్టి ప్రజలలో చైతన్యం తీసుకొని రావాలి. గంజాయి మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరుగుతుంటే ప్రపంచమంతా తెలంగాణవైపు చూస్తుంది. ఇదేనా హైటెక్ అభివృద్ధి? ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఫీజులు ఇష్టారాజ్యంగా పెంచుతుంటే మధ్య తరగతి పోలీసుస్టేషన్‌లు మూఢనమ్మకాల లా వ్యాపిస్తున్న కోర్టులు వీధికో దేవాలయంలా వెలిగిపోతున్న హాస్పిటల్స్ అభివృద్ధికి ఐకాన్ అనుకునేరు సుమీ! ఎంతమాత్రం కాదు. చావు డప్పులతో స్మశానం వైపు తీసుకెళ్లుతున్న దారులు మాత్రమే. కోర్టు తీర్పుల కొరకు రెండు శతాబ్దాలు నిరీక్షించాలా? ఎక్కడుంది లోపం. కోర్టుల పనిదినాలు ఎందుకు పెంచడం లేదు. బడిపిల్లలకు సెలవులు ఇచ్చినట్లు కోర్టులకు అన్ని సెలవులు ఎందుకు? అమూల్యమైన జీవితాలు నిరీక్షణలో గడపాలా? ఇంటి ముందు ఇంకుడు గుంత తవ్వకుండా మొక్కలు పెట్టకుండా ఆస్తిపన్ను కట్టకుండా ఉండే వారిపై చర్యలేవి? ప్రతియేటా నాలాల మరణాలను ఆపలేకపోతుంది ఎందుకు? ఇది జిహెచ్‌ఎంసి చేస్తున్న నిర్వాకమే కదా. చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగానే అవుతుంది. బంగారు తెలంగాణకు మచ్చతెచ్చే అధికారులు ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటే. ఎక్కడున్నావ్ కంబళి అంటే వేసిన చోటనే ఉన్నాను గొంగళి అన్నదట అలా ఉంది అధికారుల నిర్లక్ష్యానికి అమాయకమైన ప్రజలు బలైపోతున్నరన్నది నగ్నసత్యం. ఆ దృశ్యాలు ప్రసార మాధ్యమాలలో చూస్తూనే ఉన్నాం. వాహనాల అమ్మకాల జోరెందుకు? కాలం చెల్లిన వాటికి రోడ్డుపై నడిపే అనుమతి ఎందుకు? కొంతకాలం నిషేధించితే కాలుష్యం తగ్గుముఖం పట్టదా? జనావాసాల్లో సెల్ టవర్లు ఎందుకు? విడుదల చేసే రేడియేషన్ మెదుడు కేన్సర్‌కు తలనొప్పికి, గుండె జబ్బులకు కారణం అవుతుందని ఉన్నతాధికారులకు తెలియదా? నేటి టీవీ సీరియల్స్‌లో చేతబడులు, దయ్యాలు, భూతాలు విరివిగా చూపెట్టడమెందుకు? రచయితలు, నిర్మాతలు శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలి. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా కాకుండా సమాజంలో చైతన్యంతెచ్చి మానవీయ విలువలను కాపాడుటకు నడుంబిగించాలి. మతాలతోముడిపడి ఉన్న ఏ రాజకీయపార్టీఅయినా అందరి మన్ననలను పొందలేదు. అధికారం ఎక్కువకాలం నిలబెట్టుకోలేదు. ఇది జగమెరిగిన సత్యం. ఆధ్యాత్మిక ముసుగులో స్వామీజీలు బాబాలు మఠాధిపతులు చేస్తున్న హత్యాచారాలు, హింసలు వెలుగులోకి వస్తున్నాయి. వారికి జైలు జీవితం తప్పడంలేదు. అట్టివారికి సాష్టాంగ నమస్కారం చేయడం, ఎర్రతివాచీలు పరచి స్వాగతం చెప్పడం నివ్వెరపోయే విషయం. ప్రజలు చైతన్యవంతులై పట్టాలు తప్పుతున్న ప్రభుత్వాన్ని సరైన దారిలో పెట్టి నడిపించాలి. ●

# బెడిసి కొట్టిన 'నట రాజకీయం'

**సంపత్ గడ్డం**

నటనతో ఒకటి, రెండు సార్లు గెలవచ్చు. అలా అనీ ప్రతీసారి నటనతో గెలుస్తామంటే కుదరదు. అటువంటి నట రాజకీయాలకు ప్రజలు సందర్భాన్ని బట్టి ధీటైన సమాధానం ఇస్తూనే ఉంటారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం, కుల, తమ, విద్వేషాలతో ప్రజాస్వామ్యంలో గెలుస్తామనుకోవడం భ్రమే. అందుకు కర్ణాటక ఫలితాలే సాక్ష్యం. కక్ష సాధింపులు, ప్రశ్నిస్తే ఈడీలు, ఐటీల చేత దాడులు చేయించే కక్ష రాజకీయాలు ఎప్పటికీ మంచివి కాదు. ఎన్నికలలో గెలవడం కోసమే బిజెపి పార్టీ ఎత్తులు వేస్తూ అధికారం కోసమే కాచుకొని చూస్తుంటుంది. అలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా అనేక అవినీతి రాజకీయాలకు బిజెపి పాల్పడింది. ప్రత్యక్షంగా స్పష్టమైన మెజారిటీతో గెలవలేని చోట ఇతర పార్టీలను నిలువునా ముక్కలు చేసి, తమ పార్టీని అధికారంలోకి తెచ్చేలా చర్యలను చేపట్టింది. ఇవేకాకుండా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తుంది. కానీ వాటన్నింటినీ కన్నడ ప్రజలు గమనించారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారిని పక్కకుపెట్టి మానవత్వ విధానాలకు శ్రీకారం చుట్టారనిపిస్తుంది. మతం కంటే మానవత్వమే ముఖ్యమన్నట్లు స్పష్టమైన తీర్పునిచ్చారు. గతంలో 2018లో బిజెపి 224 స్థానాలకుగాను 104 స్థానాలలో గెలిచింది. కాంగ్రెస్, జెడిఎస్, ఇతరులు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసినప్పటికీ అధికార బలంతో అలా కుదరదని ఎక్కువ స్థానాలు సాధించిన రెండో పార్టీగా బిజెపికి అవకాశం ఇచ్చింది. దీంతో యాడ్యూరప్ప బిజెపి నుంచి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ కేవలం ఆరురోజులు మాత్రమే ఆ ప్రభుత్వం కొనసాగింది. ఆ తరువాత కాంగ్రెస్, జెడిఎస్‌లు కలిసి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కాగా కూటమి సిఎం అభ్యర్థిగా కుమారస్వామి బాధ్యతలు చేపట్టారు. కాగా కొన్ని నెలలపాటు కొనసాగిన ఈ సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ రాజీనామాలతో మొదలైన డ్రామా తిరిగి 2019లో బిజెపి సభ్యులను పెంచుకొని విశ్వాస పరీక్షల్లో నెగ్గి మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి యాడ్యూరప్పకు ముఖ్యమంత్రి బాధ్యతలు తిరిగి అప్పగించేలా చేశారు. కాగా రెండు సంవత్సరాల తరువాత తిరిగి బిజెపి అధిష్టానం ఒప్పందంలో భాగంగా బసవరాజ్ బొమ్మైని




2021 జూన్‌లో ప్రకటిస్తూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించారు. తెలంగాణ రాష్ట్రానికి అనుకొని ఉన్న ప్రాంతం కావడంతో మోడీ, అమిత్‌షా, ఇతర కేంద్ర మంత్రులుస్వయంగా రంగంలోకి దిగారు. అయినా ప్రజలు మాత్రం బిజెపి కుట్రలను పసిగట్టారనే చెప్పొచ్చు. కుల, మత, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రచారానికి బిజెపి పాల్పడింది. సామాజిక వర్గాల వారిగా ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేసినప్పటికీ బిజెపి కుట్రలను, నాటకాలను కన్నడ ప్రజలు పసిగట్టారని చెప్పవచ్చు. అధికారాన్ని వాడుతూ ప్రతిపక్ష నాయకులపై ఈడీతో దాడులకు పాల్పడింది. అందులో భాగంగా కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై సైతం ఈడీ దాడి చేసింది. ఇదంతా బలమైన నాయకత్వాన్ని అణచాలనే ప్రయత్నం. ఇటువంటి నాటకాలతో అధికారాన్ని చేపట్టగలరేమో కానీ ప్రజల మనస్సులను మాత్రమే గెలవగలరు. గతంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో ఆయా పార్టీలను చీల్చి తమ ప్రభుత్వాలను బిజెపి ఏర్పాటు చేసుకుంది. ఇటువంటి అనేక సంఘటనలతో ప్రజలు విసుగు చెందుతున్నారు. కర్ణాటక ఎన్నికలలో దక్షిణ ప్రాంతంలో బలపడాలని చూసిన బిజెపికి ఇక్కడ చోటు లేదనే స్పష్టమైన తీర్పును ఇచ్చారు. గతంలో అనేకసార్లు రాష్ట్రపతి పాలనకు కేంద్రంగా మారింది. అటువంటి పరిస్థితి రాకుండా స్పష్టమైన మెజారిటీ ఇస్తూ మరోసారి కుట్ర రాజకీయాలకు తావు లేకుండా చేశారు. ఎన్నికల సమయాల్లో హామీలు ఇవ్వడం, విద్వేషాలు, మత రాజకీయాలతో ప్రజల బతుకుల్లో మార్పురాదు. ప్రజల కోసం ఏర్పడాల్సిన ప్రభుత్వం అధికారం కోసం కుట్రలకు పాల్పడడం నిజంగా దురదృష్టకరం. అవకాశం ఇచ్చిన సమయంలో ప్రజలకు చేసే సంక్షేమం, అభివృద్ధితోనే ప్రజల మన్ననలు పొందుతారు తప్పా నాటకాలతో కాదు. పార్టీ అధికారంలోకి రావాలని కోరుకోవడం తప్పులేదు. కానీ తమ పార్టీని అధికారంలోకి తెచ్చేలా కుట్రలకు పాల్పడడం మంచిదికాదు. ప్రజాస్వామ్యంలో ఎవరెన్ని చేసినా ప్రజలే న్యాయనిర్ణేతలు. నాయకులను కొనుగోలు చేయవచ్చు. కానీ ప్రజలను కొనుగోలు చేయడం ఎవరి వల్ల సాధ్యంకాదు. ఎందుకంటే ప్రజలకు కావాల్సింది సంపద కాదు. సంక్షేమం, ప్రభుత్వం తీసుకునే సంక్షేమ చర్యల వల్లే ప్రజల జీవన స్థితిగతులు మారుతాయి. అటువంటి నిర్ణయాలు తీసుకొని ప్రజలను సామాజిక, ఆర్థిక, సంక్షేమ భద్రత కల్పనతోనే వారి మనసులను గెలుచుకోగలుగుతారు. కక్ష, మత, విద్వేష రాజకీయాలు కాకుండా ప్రజల బతుకులు మార్చే రాజకీయాలకే ప్రజలు పట్టం కడతారు. భవిష్యత్తులో ఇటువంటి తీర్పులే ప్రజా సంక్షేమం కోరే వారినే ఎన్నుకునే అవకాశం ఉంది. ●

# ఢిల్లీలో పాఠశాలకు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, మే 16:** దేశ రాజధాని నగరం ఢిల్లీలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టిస్తోంది. పుష్పవిహార్ ప్రాంతంలోని అమృత పాఠశాలకు ఉదయం 6.35 గంటల సమయంలో ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయని అధికారులు తెలిపారు. దీనిపై అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. పాఠశాలను ఖాళీ చేయించింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే ఇప్పటి వరకు ఎటువంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఇటీవల ఈ తరహాలో ఢిల్లీలోని పాఠశాలలకు తరచూ బెదిరింపు మెయిల్స్ వస్తున్నాయి. సుమారు నెల రోజుల వ్యవధిలో ఇది మూడో ఘటన. ఏప్రిల్‌లో మథురా రోడ్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, సాదిక్ నగర్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు ఇలాగే మెయిల్స్ వచ్చాయి. అప్పుడు కూడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 653, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,82,131

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 653 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,82,131కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,37,304మంది కోలుకోగా 13,037 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 790 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మర ణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,68,425కి చేరగా,80,19,071మంది వరకు కోలుకున్నారు. 1,48,545మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69, 03,675కి చేరింది. అందులో 68,27,969 మంది కోలుకున్నారు. 71,900మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,87,834కి చేరింది. అందులో 40,47,160 మంది కోలుకున్నారు. 40, 353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,318కి చేరింది.

# ప్రయాణికుడికి గుండెపోటు

## ఎయిర్‌పోర్టు, ఇండిగో సంస్థకు రూ.12.10లక్షల జరిమానా

**బెంగళూరు, మే 16:** విమానంలో ప్రయాణించేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. సిబ్బంది సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల తన భర్త మృతి చెందారంటూ బాధితుడి భార్య కోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలు విన్న వినియోగదారుల కోర్టు బెంగళూరు ఎయిర్‌పోర్టుకు, ఇండిగో విమానయాన సంస్థలకు సంయుక్తంగా రూ.12.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ



ఘటనకు సంబంధించి చంద్రశెట్టి అనే వ్యక్తి తన భార్య సుమతి, కుమార్తె దీక్షితతో కలిసి 2021 నవంబర్‌లో మంగళూరులోని తమ స్వగ్రామానికి వెళ్లేందుకు బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. చెక్ ఇన్ ప్రక్రియ కొనసాగుతుండగానే చంద్రశెట్టి ఛాతీలో నొప్పితో నేలపై కుప్పకూలిపోయాడు. ఆందోళనకు గురైన ఆతడి భార్య, కుమార్తె ఇండిగో గ్రౌండ్ స్టాఫ్‌ను, విమానాశ్రయ సిబ్బందిని సహాయం కోరారు. అయితే వారు సహాయం చేయడంలో విఫలమయ్యారని బాధితుడి భార్య ఆరోపించారు. తన భర్త పరిస్థితి మరింత దిగజారిందని, వాళ్లు కనీసం వీల్‌చైర్ కూడా అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 45 నిమిషాల తర్వాత ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చంద్రశెట్టి ప్రాణాలు విడిచారు. బాధిత కుటుంబం ఆ తర్వాత కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. ఇండిగో సంస్థపై, ఎయిర్‌పోర్టుపైనా ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత కేసులో పురోగతి కనిపించకపోవడంతో 2022 మార్చిలో బెంగళూరు అర్బన్ జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించింది. విమానాశ్రయ అధికారులు కోర్టులో బాధితుడి కుటుంబసభ్యుల ఆరోపణలను తిరస్కరించారు. విమానాశ్రయ సిబ్బంది వెంటనే స్పందించి ప్రయాణికుడిని టెర్మినల్‌లోని క్లినిక్కు తీసుకెళ్లారని, ఆ తర్వాత ఓ బగ్గీలో సమీపంలోని ఆస్టర్ ఆసుపత్రికి తరలించారని నివేదిక సమర్పించారు. ఇండిగో సంస్థ వలువురు నోటీసులు జారీ చేసినప్పటికీ ప్రతిసవందించలేదు. బాధితుడి కుటుంబసభ్యుల ఆరోపణలను కోర్టు సమర్థించింది. విమానాశ్రయ సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తించారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌లైన్స్, విమానాశ్రయ సిబ్బంది ప్రయాణికులకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని పేర్కొంది. విమానాశ్రయంలో గుండెపోటుతో మరణించిన ప్రయాణికుడి కుటుంబానికి 12.10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను, విమానాశ్రయాన్ని ఆదేశించింది. పరిహారంగా రూ.12,00,000 కోర్టు ఖర్చులకుగాను రూ.10,000 చెల్లించాలని ఆదేశించింది. తీర్పు ఇచ్చిన నాటి నుంచి 45 రోజుల లోగా ఈ మొత్తం చెల్లించాలని ఆదేశించింది.

# 71 వేల మందికి నియామక పత్రాల పంపిణీ

## ఇప్పుడు అవినీతి, బంధుప్రీతి లేదు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మే 16:** దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన దాదాపు 71 వేల మందికి నియామక పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీ పంపిణీ చేశారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడం కష్టంగా ఉండేదని, దరఖాస్తు పొందేందుకు గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సి వచ్చేదని అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం వచ్చాక, రిక్రూట్‌మెంట్ విధానం మారిందని, ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేయడం సులభమైందని చెప్పారు. అప్లికేషన్ నుంచి ఫలితాల వరకూ అన్నీ ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని, కొన్ని ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు కూడా అవసరం లేదని అన్నారు. కొత్త విధానంతో రిక్రూట్‌మెంట్ విషయంలో అవినీతి, బంధుప్రీతిని నిర్మూలించామని వివరించారు. భారత ప్రభుత్వం అందించే ప్రతి పథకం, ప్రతి విధానం యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు. ఇపిఎఫ్‌ఒ గణాంకాలను చూస్తే, 2018-19లో 4.5 కోట్ల మందికిపైగా కొత్తగా ఉద్యోగాలు పొందారని తెలుస్తోందని చెప్పారు. స్టార్టప్ సెక్టార్‌లో భారతదేశం విప్లవాత్మక అభివృద్ధి సాధించిందని, 2014 ముందు వందల్లో ఉండే వని, ఇప్పుడు లక్షపైనే ఉన్నాయని తెలిపారు. అపాయింట్‌మెంట్ లెటర్లు పొందిన వారు, గ్రామీణ డాక్ సేవకులు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్, కమర్షియల్ కమ్ టిక్కెట్ క్లర్క్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ అకౌంట్స్ క్లర్క్, ట్రాక్ మెయింటైనర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, లోయర్ డివిజన్ క్లర్క్, సబ్ డివిజనల్ ఆఫీసర్, టాక్స్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్స్, నర్సింగ్ ఆఫీసర్స్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ప్రిన్సిపాల్, టిజిటి, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వంటి పోస్టుల్లో చేరనున్నారు. గతేడాది అక్టోబర్‌లో రోజ్ గార్ మేళాను ప్రధాని ప్రారంభించారు. 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు మోడీ 2.9 లక్షల మందికి అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారని, తాజా కార్యక్రమంలో ఆ సంఖ్య 3.6 లక్షలకు చేరుకుందని కేంద్రం వివరించింది. అగ్రశ్రేణి గ్లోబల్‌కంపెనీల సిఇఒలను ఇటీవలే తాను కలుసుకున్నానని, వాల్‌మార్ట్, యాపిల్, ఫాక్స్‌కాన్, సిస్కో వంటిసంస్థల సిఇఒలు భారత్‌లో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు ఎంతో అనువైన వాతావరణం ఉందని తమ సంసిద్ధతను వ్యక్తం చేసారని మోడీ తెలిపారు. దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా పెరిగాయని, దీనివల్ల దేశం నలుమూలలా ఉపాధి పెరుగుతోంద న్నారు. ప్రస్తుత వ్యవస్థలకు అను కూలమైన ఉపాధిని కల్పించేందుకు ప్రభుత్వం వర్ధమాన రంగాలను మరింతగా ప్రోత్సహిస్తోందని, ఇందుకు స్టార్టప్‌లే ఉదాహరణ అన్నారు. 2014నుంచి చూస్తే ఇపుడు లక్షకుపైగా స్టార్టప్‌లు వచ్చాయన్నారు. అందువల్లనే కనీసం పదిలక్షల ఉద్యోగాలు కల్పించగలమని చెపుతున్నామన్నారు. దేశంలో ఎయిర్‌పోర్టులు 74 నుంచి 150కి పెరి గాయని, గ్రామీణ రోడ్లు నాలుగు లక్షల కిలోమీటర్ల నుంచి 7.25 లక్షల కిలోమీటర్లకు వృద్ధి చెందాయన్నారు. నాలుగుకోట్ల పక్కా గృహాలను ప్రభుత్వ స్కీంల కింద నిర్మిస్తున్నా మని, వీటివల్లనే అనేక మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. అలాగే 720 వరకూ ఉన్న యూనివర్సిటీలు ఇపుడు 1100కి పెరిగాయని అన్నారు. 400గా ఉన్న వైద్య కళాశాలలు కూడా ఇపుడు 700కిపైబడినట్లు ప్రధానిమోడీ వివరించారు.

## జర్నలిస్టుపై దేశద్రోహం కేసు నమోదు

**న్యూఢిల్లీ, మే 16:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఒక ఫ్రీలాన్స్ జర్నలిస్టుపై దేశద్రోహం అభి యోగాలను నమోదుచేసింది. జర్నలిస్టు వివేక్ రఘువంశిపై కేసునమోదుచేయడంతో పాటు ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, జైపూర్‌ప్రాంతాల్లోని 12 చోట్ల దాడులు చేసింది. డిఆర్‌డిఒకు సంబంధించిన కీలక రహస్య సమాచారాన్ని సంగ్రహించాడని, అలాగే భారత సైనిక దళాల భవిష్యత్తు కొనుగోళ్లనుసైతం సేకరించాడని, మిత్రదేశాలతో జరిగిన సంప్రదింపుల వివరాలను కూడా సంగ్రహించినట్లు సిబిఐ వెల్లడించింది. విదేశాల్లోని నిఘా సంస్థలకు ఈ సమాచారం చేరవేస్తున్నట్లు సిబిఐ అనుమానించింది.

# బొగ్గుగని కోసం రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణ :16 మంది మృతి



**పెషావర్, మే 16:** బొగ్గు గని విషయంలో రెండు తెగల మధ్య ఘర్షణకు దారితీసి డజను మందికిపై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన వాయవ్య పాకిస్థా న్‌లో చోటు చేసుకుంది. బొగ్గు గని పంపకం విషయంలో రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణలో 16 మంది ప్రాణాలు కోల్పోగా మరికొందరు గాయపడ్డారు. వాయవ్య పాకిస్థాన్‌లోని కొహట్ జిల్లా పెషావర్‌కు 35 కిలోమీటర్ల దూరంలోని దారా ఆడమ్ ఖేక్ ప్రాంతంలో సన్నీఖేల్, జార్ఘున్ ఖేల్ గిరిజన తెగల మధ్య ఈ ఘర్షణ జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనా స్థలిలోనే 14 మంది చనిపోగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స కోసం పెషావర్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఖచ్చితంగా ఎంతమంది గాయపడ్డారనే విషయంలో స్పష్టత లేదని అధికారులు తెలిపారు. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే ఘర్షణ స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను నిరోధించారు. కొహట్ పోలీస్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ బులందారిలో రెండు గిరిజనుల మధ్య బొగ్గు గని విభజనకు సంబంధించి రెండేళ్లుగా వివాదం కొనసాగుతోంది. దీంతో వీరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు పలుమార్లు జిర్గాస్‌ను నిర్వహించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ వివాదంపై మరోసారి రెండు వర్గాలు సమావేశమైన సమయంలో వాగ్వాదం చోటుచేసుకుని, ఘర్షణకు దారి తీసినట్లు పోలీసులు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకుని ఇరు వర్గాలను నియంత్రించి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని వివరించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం కోసం పెషావర్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## అర్ధరాత్రి హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం

### 10 మంది దుర్మరణం, పలువురు గల్లంతు

**వెల్లింగ్టన్, మే 16:** అర్ధరాత్రి 12.30 గంటలకు ఓ హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 10 మంది చనిపోయారు. ఈ విషాద సంఘటన న్యూజిలాండ్‌లోని వెల్లింగ్టన్‌లో ఉన్న నాలుగు అంతస్తుల హాస్టల్‌లో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే అర్బన్ సెర్చ్ అండ్ రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన వెల్లింగ్టన్ హాస్టల్ వద్దకు చేరుకున్నారు. హాస్టల్‌లో పొగలు కక్కుతున్న బిల్డింగ్‌లో సహాయక చర్యలు చేపట్టారు. కాగా రాత్రి మొత్తం ఈ సహాయక చర్యలు నిర్వహించిన అధికారులు తెల్లవారే సమయానికి మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను వెలికితీశారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 20 మంది ఆచూకీ తెలియలేదు. వెల్లింగ్టన్‌లోని లోఫర్స్ లాడ్జ్ హాస్టల్‌లోని 52 మంది వ్యక్తుల కోసం లెక్కించామని, అయితే అగ్నిమాపక సిబ్బంది ఇతరుల కోసం వెతుకున్నారని వెల్లింగ్టన్ ఫైర్ అండ్ ఎమర్జెన్సీ డిస్ట్రిక్ట్ మేనేజర్ నిక్ ప్యాట్ తెలిపారు.

# బెంగాల్‌ను త్యాగంచేస్తే కాంగ్రెస్‌కు మద్దతిస్తాం

## టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, మే 16:** కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించిన తర్వాత పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి తన మనసులోని మాట బయటపెట్టారు. బెంగాల్‌ను వదులుకుంటే కాంగ్రెస్‌పార్టీకి తాము పార్లమెంటుఎ న్నికల్లో మద్దతిస్తామని చెప్పారు. బెంగాల్‌లో పార్టీ తమకోసం త్యాగంచేసి రాష్ట్ర ఎన్నికల పరంగా టిఎంసికి మద్దతిచ్చిన క్రమంలో తాము జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆమె స్పష్టంచేసారు. ప్రాంతీయ పార్టీలు సమైక్యంగా ఉండాలని, ఐక్య కూటమికి కాంగ్రెస్ నేతృత్వం అంశంపై ఇప్పటివరకూ మౌనంగా ఉన్న మమతా బెనర్జీ కర్ణాటక ఎన్నికల తర్వాత ఆమె మౌనం వీడారు. కాంగ్రెస్‌కు ఉన్న 200 స్థానాల్లో ఎక్కడైతే బలంగా ఉందో వాట న్నింటిచోట్లా ఆపార్టీ పోరాటానికి మద్దతి స్తామని, మేంకూడా ఆ పార్టీతో కలిసి వెళ తామని ఆమె చెప్పారు. అదేవిధంగా ఆ పార్టీ కూడా ఇతర రాజకీయ పార్టీలకు మద్దతి వ్వాల్సి ఉంటుందని, కర్ణాటకలో మేం మీకు మద్దతిచ్చాం అయితే మీరు బెంగాల్‌లో మాకు వ్యతిరేకంగా పోటీచేసారు. అలాంటి విధానం ఎంతమాత్రం మంచిదికాదన్నారు. మీరు అనుకున్న లక్ష్యం సాధించాలంటే కొన్ని ప్రాంతాల్లో మీరు త్యాగంచేయాల్సి ఉంటుందని మమతా బెనర్జీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 1:1 విధానంపై ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు పటిష్టంగా ఉన్నటచోట్ల కాంగ్రెస్ పార్టీ త్యాగంచేయాల్సి ఉంటుందన్నారు. కొన్ని ప్రాంతాలు, స్థానాల్లో ఎవరైతే పటిష్టంగాను శక్తివంతంగాను ఉన్నారో వారికి ఆస్థానాలు ప్రాంతాల వదిలివేయాలని, బెంగాల్‌పరంగాచూస్తే మేం బెంగాల్‌ను పూర్తిస్థాయిలో పోటీచేస్తామని, ఢిల్లీలో అయితే ఆమ్ ఆద్మీపార్టీ పోటీలో ఉంటుం దని, బీహార్‌లో నితీష్‌కుమార్, తేజస్వీ యాదవ్ పోటీలు చూసుకుంటారని, అలాగే కాంగ్రెస్ కూడా వారి ఫార్ములాను నిర్ణయించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రాంతీయ పార్టీలు శక్తివంతంగా ఉన్నచోట్ల బిజెపి ఏమీ చేయలేదని ఆమె అన్నారు. కొన్ని వారాల క్రితమే ప్రాంతీయ పార్టీల నాయకులను మమతా బెనర్జీ కలుసు కున్నారు. వారితో ఐక్యతపైనే చర్చలు జరిపారు. మమతా బెనర్జీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మమతా బెనర్జీ ఎప్పుడూ కర్ణాటక ఓటర్లను కాంగ్రెస్‌కు



మద్దతివ్వాలని విజ్ఞప్తికూడా చేయలేదని, ఇపుడు కాంగ్రెస్‌ను అధిగమించి రాష్ట్రంలో ఒక్కరే ఉండాలనుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని తృణమూల్ కేవలం ప్రాంతీయ పార్టీ మాత్రమేనని, టిఎంసి అధినేత్రి నూతిలో కప్ప చందంగా ఇబ్బదిపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి బెంగాల్‌లో ఇద్దరుసభ్యులున్నారు. ఇటీవలే కాంగ్రెస్; వామపక్ష పార్టీలు టిఎంసి అభ్యర్థని ఓడించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సాగర్‌డిగిలో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన సంగతి తెలిసిందే. టిఎంసి ఓడించే సత్తా బెంగాల్‌కాంగ్రెస్‌కు ఉందని, ఇటీవలి ఉపఎన్నికలే స్పష్టంచేసాయ న్నారు. గతంలో కూడా సాధించామని గుర్తు చేసారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ సాధిస్తామని చౌదరి వెల్లడించారు. టిఎంసి నాయకులు కార్యకర్తలుమ ద్దతుదారులు ముర్షిదాబాద్‌లో అనేకమంది తమ పార్టీలో చేరారన్నారు.

# ప్రపంచదేశాల్లో 68.83 కోట్లమంది వైరస్‌బాధితులు

## 68.74 లక్షలమందికి చేరిన కరోనా మృతులు

**జెనీవా, మే 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్న ఇన్‌ఫ్లుయేంజా కేసులు ఇందుకు మరింత తోడవుతున్నాయి.ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.83 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.74 లక్షలమంది చనిపోయారు. మరో 38,999మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమంది చని పోయారు. మరో 6296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకు పైగా నమోదుకాగా మరో 19.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.31 లక్షలమందిచనిపోయారు. మరో 6324 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25,36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,620 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,122 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,634 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,750 మంది చని పోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,78,185 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.

# యుపి ఉద్యోగులకు 4% డిఏ పెంపు


**లక్నో, మే 16:** ఉత్తరప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయాలతో ఊపుమీదున్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం మంగళవారం ఉద్యోగులకు తీపికబురు అందించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 4శాతం డిఎ పెంచుతూ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో 19 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరబోతోంది. యోగి ప్రభుత్వం తాజా ఉత్తర్వులపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యుపి ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ యేడాది జనవరి 1 నుంచి వర్తింపచేసేలా 4శాతం డిఎ పెంచుతూ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ పెంపు తర్వాత యుపిలో ఉద్యోగులు, పెన్షనర్ల డికె, డిఆర్‌లు 38 నుంచి 42 శాతానికి పెరగబోతున్నాయి. డిఎ పెంపు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తాజా డిఎ-డిఆర్ పెంపుతో యుపిలో 16 లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు, 11.5 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. వాస్తవానికి ఈ యేడాది మార్చి 24న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల డిఎను 42శాతానికి పెంచింది. దీంతో యుపిలోనూ ఉద్యోగులు తమకు డిఎ పెంపు అమలు చేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో యుపిలో యోగి



సర్కార్ డిఎ పెంపు నిర్ణయం తీసుకుంది. జనవరి 1 నుంచి ఏప్రిల్ 30 వరకు రాష్ట్ర ఉద్యోగులకు పెరిగిన డిఎ వారి జిపిఎఫ్ ఖాతాల్లోకి వెళ్తుంది. మే నెలలో పెరిగిన డిఎ మే నెల జీతంతో పాటు జూన్‌లో నగదు రూపంలో చెల్లిస్తారు. యుపిలో రెండోసారి అధికారం చేపట్టిన సిఎం యోగి ఆదిత్యనాథ్, ఉద్యోగుల విషయంలో సానుకూలంగానే ఉన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించి ఇప్పటికే పలు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, ఇప్పుడు డిఎ పెంపు నిర్ణయం కూడా అమలు చేయడంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్జేడి ఎమ్మెల్యే,ఎంపి ఇళ్లల్లో సిబిఐ సోదాలు

**రాంచి, మే 16:** ల్యాండ్‌ఫర్‌జాబ్ కుంభకోణానికి సంబంధించి కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ పలువురు ఆర్జెడి ఎమ్మెల్యేల ఇళ్లపైనా దాడులుచేసింది. ఆర్‌జెడి ఎమ్మెల్యే కిరణ్‌దేవి, రాజ్యసభ సభ్యుడు ప్రేమ్‌చంద్‌గుప్తాల ఇళ్లల్లో సోదాలునిర్వహించింది. రైల్వే మంత్రిగా లాలూప్రసాద్‌యాదవ్ ఉన్న కాలంలో వెల్లువెత్తిన ఈ



ఆరోపణలపై సిబిఐ దర్యాప్తుజరుపుతున్న సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కిరణ్‌దేవి నివాసం ఆమె భర్త అరుణ్‌సింగ్ నివాసాలు కార్యాలయాల్లో సోదాలునిర్వహించారు. బీహార్‌లోని భోజ్‌పూర్, పాట్నాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలునిర్వహించారు. అలాగే ఎంపి గుప్తాకు సంబంధించి ఢిల్లీ, గురుగ్రామ్, హర్యానాలోని రేవారి ప్రాంతాల్లో సోదాలునిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోకూడా సిబిఐ అధికారులు సోదాలునిర్వహించారు. 2004 నుంచి 2009మధ్యకాలంలో అనేకమంది అర్హతలేని అభ్యర్థులు రైల్వేగ్రూప్ డిపోస్టుల్లో నియమితులయ్యారు. ఇందుకుగాను ప్రజాప్రతినిధులకు భూములను అప్పగించారు. 2022 అక్టోబరులో సిబిఐ లాలూ ప్రసాద్‌యాదవ్ మరో 15 మంది ఇతరులపైనా కేసులునమోదుచేసారు. ఆయన భార్య రబ్రీదావివి, పెద్దకుమారుడు మీసాభారతిలపై కేసులునమోదుచేసిన సిబిఐ అందరినుంచి వాంగ్మూలాలను సేకరించింది. సిబిఐ కేసు ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్‌కేసులు కూడా నమోదుచేసారు. 1.05 లక్షల చదరపు అడుగుల స్థలం పాట్నాలో యాదవ్‌కుటుంబభ్యులు సేకరించారని, అత్యధికకేసుల్లో చెల్లింపులన్నీ నగదురూపంలోనే జరిగాయని గుర్తించింది. అలాగే భూములను కూడా నేరుగా వారికే బదిలీచేసారని, 3.75 లక్షలనుంచి 13 లక్షలమధ్య వాటిని కొనుగోలుచేసినట్లు చూపించారు. అప్పటి సర్కిల్ ధరలతో పోలిస్తే అత్యంత తక్కువకు వీటిని కొన్నట్లుగాచూపించారు. ఇడి తన దర్యాప్తులో ఈఅవినీతివల్ల వచ్చిన సొమ్ము సుమారు 600 కోట్లుగా ఉంటుందని అంచనావేసింది.

# జులై నాటికి కొత్త టెలికాం బిల్లు రెడీ

## కేంద్ర టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, మే 16:** భారత టెలికమ్యూనికేషన్ బిల్లు వచ్చే జూలైనాటికల్లా పూర్తిస్థాయిలో విడుదలవుతుందని టెలికమ్యూనికేషన్ల మంది అశ్వినివైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే విడుదలయిన ముసాయిదా ప్రతినుంచి వివిధ రంగాల అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. ఈ రంగానికి సంబంధం ఉన్న అన్ని వర్గాలతోను సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను కూడా సేకరించినట్లు మంత్రి వివరించారు. అంతర్జాతీయ స్థాయికి భారత టెలికాం రంగానికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ రంగంలో మరింత వృద్ధికి ఆస్కారం ఉందని,ముందు వినియోగదారుని వ్యక్తిత్వ పరిరక్షణ ముఖ్యమని ఆదిశగా కూడా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. బుధవారం కేంద్ర మంత్రి సంచార్‌సాథి పోర్టల్‌నుప్రారంభించారు. ఇప్పటికే టాఫ్‌కాప్‌పోర్టల్‌ను ప్రారంభించిన బిఎస్‌ఎన్‌ఎల్ ప్రతి కస్టమరు ఎన్ని సిమ్‌కార్డులు వారిపై రిజిస్టరు అయి ఉన్నాయన్న అంశం తెలుసుకోవచ్చని వివరించారు. అలాగే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌తో కస్టమర్లు తమ ఫోన్ పారేసుకున్నా లేక ఎవరైనా దొంగిలించినా వెంటనే బ్లాక్‌చేసే అవకాశం ఉంటుంది. అలాగే ఎఎస్‌టిఆర్ వ్యవస్థను వినియోగించి ముఖకవళికల గర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టామన్నారు. తొమ్మిదికంటే ఎక్కువ కనెక్షన్లు ఉన్నపక్షంలో కేవలం ఫేస్‌రికగ్నిషన్‌సాయంతోనే రిజిస్ట్రేషన్‌చేసుకునే అవకాశం ఉంది. దీనివల్ల అక్రమ సిమ్‌రిజిస్ట్రేషన్లను గుర్తించే అవకాశం ఉంది. ఒక వ్యక్తి తన పేరుమీద 5900 కనెక్షన్లు ఉన్న అంశాన్ని కూడా టెలికాం గుర్తించిందన్నారు. ఇప్పటివరకూ 40 లక్షల అక్రమ కనెక్షన్లను ఎఎస్‌టిఆర్‌ద్వారా గుర్తించామని, కెవైసి గుర్తింపు పత్రాలనుంచి వీటిని సేకరించినట్లు తెలిపారు.


## యుపిఎస్‌సి ఛైర్మన్‌గా మనోజ్‌సోని

**న్యూఢిల్లీ, మే 16:** విద్యావేత్తమనోజ్‌సోని యూపిపిఎస్‌సి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. యుపిపిఎస్‌లో సభ్యునిగా 2017 జూన్ 28వ తేదీ బాధ్యతలుచేపట్టిన సోని యుపిఎస్‌సి ఛైర్మన్‌గా 2022 ఏప్రిల్ ఐదవ తేదీనుంచి కొనసాగుతున్నారు. కమిషన్‌లో సీనియర్‌సభ్యులు స్మితా నాగరాజ్ ఛైర్మన్‌గా మనోజ్‌సోనిచేత ప్రమాణం చేయించారు.యుపిఎస్‌సి సివిల్‌సర్వీస్ అభ్యర్థులకోసం పరీక్షలునిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఐఎఎస్, ఐఎఫ్‌ఎస్, ఐపిఎస్ వంటి సర్వీసుల్లో అభ్యర్థుల నియామకానికిగాను యుపిఎస్‌సి పరీక్షలు నిర్వహించి మౌఖిక ఇంటర్వ్యూల అనంతరం అభ్యర్థులను ఎంపికచేస్తుంది. ఛైర్మన్‌తోపాటు కమిషన్‌లో పది మందిసభ్యులుంటారు. అంతకుముందు సోని మూడుపర్యాయాలు వైస్‌ఛాన్సలర్‌గాపనిచేసారు.

## మూడు నెలల్లో ఫిట్‌గా మారండి, లేదంటే స్వచ్ఛంద పదవీ విరమణే!

## పోలీసులకు అసోం ప్రభుత్వం వార్నింగ్

**డిస్పూర్, మే 16:** పోలీసు బలగాలకు ఫిట్‌నెస్ ఎంతో కీలకం. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పోలీసు బలగాలను మరింత ఫిట్‌గా మార్చేందుకు అస్సోం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే మూడు నెలల్లోగా ఐపిఎస్‌లతో సహా పోలీసులందరూ తమ శరీరాన్ని ఫిట్‌గా మార్చుకోవాలని సూచించింది. ఈ మేరకు వారి బిఎంఐ లెక్కగట్టనుంది. బరువు తగ్గనివారికి, మరో మూడు నెలలు అవకాశమిచ్చి, అప్పటికే ఫలితం లేకపోతే స్వచ్ఛంద పదవీ విరమణ దిశగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అస్సోం డిజిపి జిపి సింగ్ ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు.' ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఐపిఎస్, ఎపిఎస్ అధికారులతో సహా అన్నిన విభాగాలకు చెందిన పోలీసుల బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) నమోదు చేయాలని నిర్ణయించాం. ఆగస్టు 15 వరకు అందరికి మూడు నెలల సమయం ఇచ్చి ఆ తర్వాత బిఎంఐ లెక్కింపు చేపడతాం. ఊబకాయం కేటగిరీలో ఉన్న వారందరికీ బరువు తగ్గించుకునేందుకు మరో మూడు నెలల గడువు ఇస్తాం. అప్పటికీ ఫిట్‌గా మారకపోతే, థైరాయిడ్ సమస్య తదితర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మినహా మిగతా వారికి స్వచ్ఛంద పదవీ విరమణ ఆప్షన్ ఇస్తాం. అస్సోం డిజిపినే ఆగస్టు 16న మొదటగా బిఎంఐ లెక్కింపునకు హాజరవుతారు' అని పేర్కొన్నారు.



# ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆగని సంక్షేమం

## - వరుసగా ఐదోసారి మత్స్యకార భరోసా - పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** రాష్ట్రప్రజలకు సంక్షేమ పథకాలు అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానధ్యేయంగా పెట్టుకున్నారని, ఆ దిశగా అడుగులు వేస్తున్నారని



రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం-3వ పరిధిలోని అంబేద్కర్‌నగర్ ప్రాంతాలల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చే సమస్యలను ఆయన అడిగి తెలుసుకుని వెంటనే అధికారులతో సమస్యలు పరిష్కరించే విధంగా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఆవరోధాలు వచ్చినా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సంక్షేమ కార్యక్రమాలను ఆగకుండా ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి సురేష్ అన్నారు. మత్స్యకార భరోసా ద్వారా 1,23,519 కుటుంబాలకు 10వేల రూపాయలు చొప్పున వరుసగా ఐదుసార్లు మొత్తం 538కోట్లు అందజేయటం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఈరోజు ప్రకాశం జిల్లాలో 5,260 కుటుంబాలకు 5.26కోట్లు జీవనభృతి కింద నేరుగా ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. గత ఐదుఏళ్లలో జిల్లాలో జిల్లాలోని మత్స్యకార కుటుంబాలకు 46.88కోట్లు అందినట్లు ఆయన తెలిపారు. గతంలో 4000మాత్రమే ఉన్న ఈ జీవనభృతిని 10,000 పెంచడంతో పాటు యాంత్రిక, మరపడవలతో పాటు నాటు పడవలపై చేపల వేట కొనసాగించే వారికి కూడా ఈ జీవనభృతిని అందించటం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అన్నారు. ఇవే కాకుండా మత్స్యకారులకు డీజిల్‌పై సబ్సిడి, విద్యుత్ సబ్సిడీ, మరణించిన సమయంలో ఆర్థిక సహాయం అందించడం, సాగర్‌మిత్ర ఫిష్ ఆంధ్ర వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం నిరాటకంగా కొనసాగించడం రాష్ట్రప్రజల శ్రేయస్సు కోసమేనని మంత్రి సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఈత పోటీలకు జగ్గయ్యపేట పాలేటిలో శిక్షణ



జగ్గయ్యపేట పాలేటిలో ఈత శిక్షణ పొందుతున్న బాలలు, మహిళలతో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పాండురంగారావు, లక్ష్మి

**జగ్గయ్యపేట, మే 16, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని పాలేటి బ్రిడ్జి సమీపంలో కౌతావారి అగ్రహారం పంచాయితీ పరిధిలోని శ్రీఓంకారేశ్వరస్వామి పాలేటి ఘాట్‌లో జాతీయస్థాయి ఈతల పోటీలకు జగ్గయ్యపేట స్విమ్మర్లు సన్నద్ధమవుతున్నారు. బాలలు, మహిళలు, యువకులకు డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్‌ఏ) వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మి ఉచిత ఈత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం గం.5.30ల నుండి గం.7.30ల వరకు ఫ్రీస్టైల్, బ్రెస్ట్, బటర్‌ఫ్లై, బ్యాక్‌స్ట్రోక్ విధానాలపై శిక్షణ కొనసాగిస్తున్నారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీలో జాతీయస్థాయిలో ఈతల పోటీలు జరుగనున్నాయి. ఈసందర్భంగా కోచ్ దంపతులు పాండురంగారావు, లక్ష్మి మాట్లాడుతూ సాంకేతిక విధానాలతో కూడిన ఈత శిక్షణలు కొనసాగుతునానయని బాలలు చాలా పట్టుదల, ఉత్సాహాలతో ఈత శిక్షణ పొందుతున్నారన్నారు. ఆరోగ్యం, ఆయుష్షు, ఉత్సాహం, పోటీతత్వం, ఆత్మస్థైర్యం ఈశిక్షణ ద్వారా పొందిన వారు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి ఈతల పోటీల్లో రాణించవచ్చునని, పట్టుదలతో శ్రమిస్తే అంతర్జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపికవుతారన్నారు. కాగా శిక్షణా కార్యక్రమాల్లో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, కోశాధికారి పి రమా, మేనేజ్‌మెంట్ ఆర్గనైజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే కందులకు తీవ్రగాయాలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** రోడ్డుప్రమాదంలో మార్కాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి తీవ్రంగా గాయాలైన సంఘటన యర్రగొండపాలెం మండంలోని గురిజేపల్లి వద్ద సోమవారం అర్ధరాత్రి 1 గంట తరువాత జరిగింది. ఎస్సై జి.కోటయ్య కథనం ప్రకారం నారాయణరెడ్డి తన సొంత పనుల నిమిత్తం మార్కాపురం నుంచి హైదరాబాదుకు కారులో వెళ్తున్న సమయంలో గురిజేపల్లి మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి సమీపంలోని పొలాల్లో బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో ఆయనతోపాటు కారు డ్రైవర్ డి.బుడ్డయ్యకు తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే సెల్‌పోన్‌ద్వారా తన అనుచరుకు ఆయన సమాచారం అందించారు. సమాచారం అందుకు వారు వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిద్దరిని యర్రగొండపాలెంలోని ఒక ప్రవేటువైద్యశాలలో చేర్పించి ప్రదమ చికిత్స చేయించారు. నారాయణరెడ్డికి కూడి కాలుకు, తలకు తీవ్రంగా గాయలు కావడం వలన మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకొని వెళ్లారు. ఈ కేసును నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

# ఎపిలో స్టార్టప్‌లకు భారీ ప్రోత్సాహం

## - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం,మే16,ప్రభాతవార్త** రాష్ట్రంలోని స్టార్టప్‌లన్నింటిని ఒకే చోట అన్ని పరిష్కారాలు లభించేలా ఎపిస్టార్టప్ డాట్ ఇన్ పేరుతో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి అవసరమైన నిధులను సమకూర్చే విధంగా ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాజ్యసభ సభ్యుడు, వైఎస్ఆర్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. ప్రారంభంలో రూ.200కోట్ల నిధులతో స్టార్టప్‌లకు ఆర్థిక సాయం అందించనున్నారని తెలిపారు. విశాఖలో ఏడు స్టార్టప్‌లకు సాయానికి సంప్రదింపులు చేసినట్టు ఆయన చెప్పారు.

**వైఎస్సార్ మత్సకార భరోసా:** రాష్ట్ర వ్యాప్తంగా సముద్రంపై వేటకు వెళ్ళే 1,23,519 మంది మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ సమయం ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ మధ్య కాలంలో ఆ కుటుంబాలు ఇబ్బందిపడకూడదని ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున రూ.123.52 కోట్ల ఆర్థిక సహాయాన్ని ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసారు.

**అత్యధిక మహిళా పోలీస్‌లు ఉన్న రాష్ట్రం ఎపి:** ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యధిక మహిళా పోలీస్‌లున్న రాష్ట్రంగా నిలిచిందని విజయ సాయిరెడ్డి అన్నారు. జాతీయస్థాయిలో 11.75 శాతం మహిళా పోలీసులులంటే ఎపిలో అది 21.76శాతం .ఇవి కేంద్రహోంశాఖ గణాంకాలు తెలియచేస్తున్నాయని చెప్పారు. మహిళా సాధికారికతలోను దేశంలో మనమే నంబర్‌వన్‌గా నిలిచాయని చెప్పారు.

**సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి:** భారతదేశంలో వ్యవసాయ విధానంలో సానుకూల మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని, సేంద్రాయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. రసాయినిక ఎరువులు, పురుగుల మందుల అనవసర వినియోగాన్ని నివారించాలని కోరారు. ఆరోగ్యకమైన , లాభదాయకమైన వ్యవసాయ పద్ధతుల పునరుద్ధరణ దిశగా వ్యవసాయ మంత్రిత్వశాఖ చొరవతీసుకోవాలని కోరారు. గత 3-4 దశాబ్దాల్లో ఆహార పదార్థాల్లో పోషకాలు తగ్గుముఖం పట్టడం ఆందోళన కల్గిస్తోంది. మాంసకృత్తులు, కాల్షియం, భాస్వరం, రిటోఫ్లావిన్, విలమిన్ సి ఇప్పుడు తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలలో అందుబాటులో లేవని శాస్త్రీయ అధ్యయనాలు చూపించాయన్నారు. 538 కోట్ల వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద చేపలవేట నిషేధకాలానికి 1.23 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు సంవత్సరానికి 10 వేలు సహాయం అందచేస్తానని సిఎం తన హామీని మంగళవారం పూర్తిచేసారు.

# కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో విన్యాసాలు చేస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వం

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోమువీర్రాజు

**బొబ్బిలి, మే 16 ప్రభాతవార్త :** కంద్ర ప్రభుత్వం సొమ్ముతో వైఎస్ఆర్ ప్రభుత్వం విన్యాసాలు చేస్తుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోమువీర్రాజు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నియోజకవర్గ ఇన్‌చార్జి మరిశర్ల రామారావు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన చార్జీషీట్



కార్యక్రమంలో భాగంగా వినతులు తీసుకొన్నారు. వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమం ప్రారంభించారు. ఈప్రాంతంలో ఎన్‌సిఎస్ పరిశ్రమ మూతతో అక్కడ చెరుకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో బెల్లం రైతులు పడుతున్న కష్టాలపై ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. గ్రీన్ అంబాసిడర్స్ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కేంద్రప్రభుత ్వం సొమ్ముతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారన్నారు. బియ్యం ఉచితంగా ఇస్తున్నది కేంద్రం కాదా అన్నారు. టిట్కో ఇళ్లు కట్టించినది కేంద్రం కదా అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రం సొమ్ముకాదా అని అన్నారు. జగనన్న ఇళ్ళు దీనికి 1లక్షా 80 వేల రూపాయలు అందజేస్తుంది కేంద్రమేనన్నారు. దీనిని రాష్ట్రం ఇచ్చినట్లు చెప్ప కొవడం సిగ్గులేదా అని అన్నారు. విశాఖ ఉక్కు నష్టాలలో ఉన్నా కేంద్రం నడిపిస్తుందని అన్నారు. రోడ్లు ,రైల్వేలైన్లువేసింది కేంద్రం, ఐసిడిఎస్ కార్యక్రమం నడిపంది కేంద్రం కాదాఅని అన్నారు. కేం ద్ర ప్రభుత్వం నిధులుతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నడుస్తుందని అన్నారు. వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించింది కేంద్రమే అన్నారు. భారత ప్రధాన మంత్రి మనదేశంకు ప్రధాని అయన పలుదేశాలకు ఆదర్శ ప్రాయుడన్నారు. ఈయన పేద కుటుంబలో పుట్టిన ప్రధాన మంత్రి అయ్యాయి దేశ ప్రజల కష్టసుఖాలు తెలిసుకున్న నాయకుడన్నారు. బాడంగి మండలం కొన్ని కుటుంభాలు చేరాయన్నారు. వాసిరెడ్డి జగదీష్, (తాతాజీ)తదితరు కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జిల్లా బీజేపి పార్టీ అధ్యక్షురాలు రెడ్డి పావని, పెద్దింటి మనోజ్‌కుమార్, పూడి జగదీష్, రెడ్డి స్రవంతి కలసి సిఐకు చార్జీసీటు పత్రాలు అందజేసారు.

# బృందావనానికి ప్రత్యేక రైళ్లు

## - గుంతకల్లు-మంత్రాలయం మధ్య ప్రత్యేక రైలు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే, మే 16 ప్రభాతవార్త** దక్షిణాది రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా, భక్తుల కోర్కె తీర్చే కామధేనువుగా విశేషంగా కీర్తించబడుతూ, విలసిల్లే ప్రతిసిద్ధపుణ్య క్షేత్రం అయిన మంత్రాలయంలో వెలిసిన శ్రీ గురు రాఘవేంద్ర స్వాముల వారిని దర్శించుకోవాలనుకునే భక్తులు, ప్రయాణికుల సైకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-మంత్రాలయం-గుంతకల్లుల మధ్య వేసవి ప్రత్యేక ఫాస్ట్ పాసింజర్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం రోడ్ వెళ్లే నెంబర్ 07187 ప్రత్యేక పాసింజర్ రైలు ఈ నెల 18 నుంచి 31 వరకు ప్రతి రోజు సాయంత్రం 5:40 గంటలకు బయల్దేరి మంత్రాలయం రోడ్‌కు రాత్రి 7:30 గంటలకు చేరుకుంటుంది. అలాగే మంత్రాలయం రోడ్ నుంచి గుంతకల్లుకు వెళ్లే నెంబర్ 07188 ప్రత్యేక పాసింజర్ రైలు ఈ నెల 19 నుంచి జూన్ 01 వరకు ప్రతిరోజు తెల్లవారు జామున 4:40 గంటలకు మంత్రాలయం రోడ్ నుంచి బయల్దేరి 6:20 గంటలకు గుంతకల్లుకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో మొలగవల్లి, ఆధోని, కుప్పగల్లు, కోసిగి రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



శృంగేరి మఠంలో గ్యాస్‌లీక్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఇంద్రకీలాద్రి ఆలయ చైర్మన్

# శృంగేరి మఠంలో గ్యాస్ లీక్

## - సిబ్బంది అప్రమత్తతో తప్పిన ప్రమాదం

**ఇంద్రకీలాద్రి, మే 16, ప్రభాతవార్త :** శ్రీ దుర్గ మల్లేశ్వరుల స్వామివార్ల దేవస్థానం దిగువ భాగాన శృంగేరిమఠంలో వంటశాలలో గ్యాస్‌పైప్ లీక్ జరిగింది. సిబ్బంది అప్రమత్తతో ప్రమాదం తప్పింది. విషయం తెలిసిన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు వంటశాలను సందర్శించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ పాలక మండలి భక్తులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ఆలయాభివృద్ధికి పాలక మండలి ఎల్లవేళలా కృషి చేస్తుందని, అందులో భాగంగా అన్నదానంలో వినియోగించే అరిటాకులను మిషన్ ద్వారా ఎరువులకు వేయించే ప్రయత్నం చేస్తున్నామని, దాతలు మిషన్ కొనుగోలుకు దాతలు ముందుకు వస్తున్నారని, దుర్గగుడికి సంబంధించి సలహాలు, సమస్యలు ఏమైనా ఉంటే ఆలయాధికారుల దృష్టికి గాని పాలక మండలి దృష్టికి గాని తీసుకువస్తే, ఆ సమస్యలను పరిష్కరించడంలో తగు కృషి చేస్తామని చైర్మన్ భక్తులను కోరారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు మంగళవారం కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారముల సహాయ మంత్రి కౌశల్ కిషోర్ రాగా పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతించగా మంత్రి అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొని, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# రూ.265 కోట్ల వ్యయంతో 'ఉద్దానం' తాగునీటి పథకం

## రెండోదశ పనులకు టెండర్లు - పాతపట్నం నియోజకవర్గం పరిధిలో పనులు

**రాజంపేట అర్బన్, మే 16 ప్రభాతవార్త** ప్రపంచంలోనే కిడ్నీవ్యాధితో బాధపడుతున్న ప్రాంతాల్లో నాల్గవ స్థానంలో ఉన్న శ్రీకాకుళం జిల్లా 'ఉద్దానం' ప్రాంతంలో 265 కోట్ల రూపాయల వ్యయంతో ఉద్దానం తాగునీటి పథకం రెండోదశ పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జలజీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా పనులు చేపట్టేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ మంగళవారం టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. ఉద్దానం ఫేజ్-2 పథకం ద్వారా మంచినీటి పథకం పనులను పాతపట్నం నియోజకవర్గం పరిధిలో చేపడతారు. టెండర్ల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. టెండర్లు వేసేందుకు గుత్తేదారులకు ఈనెల 31 చివరి గడువు. ఉద్దానం మొదటిదశ పనులను వైఎస్ గజన్‌మోహన్‌రెడ్డి సిఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 700 కోట్ల వ్యయంతో ఉద్దానం మంచినీటి పథకం ప్రాజెక్టును డిజైన్ చేశారు. మొదటి విడత 530 కోట్ల వ్యయంతో పనులు చేపట్టి ఈ ప్రాజెక్టు పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ మెఘా ఇంజనీరింగ్ సంస్థ దక్కించుకొంది. 1.12 టిఎంసిల నీటిని ఉద్దానం ప్రాంతంలోని 809 నివాస ప్రాంతాల్లో 5.74 లక్షల మందికి తాగునీటిని అందించేందుకు పథకాన్ని రూపొందించారు. బాహుదా, మహేంద్ర తనయ నదుల నుంచి నీటిని సరఫరా చేసేందుకు మొదట నిర్ణయించారు.

అయితే వేసవిలో ఈ నదుల్లో నీరు ఎండిపోతుండడంతో ప్రత్యామ్నాయంగా హీరా మండలంలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి పైపులైను ద్వారా నీరు సరఫరా చేసేందుకు కూడా ప్రణాళికలు రూపొందించారు.

తాజాగా రెండోదశ కింద పాతపట్నం నియోజకవర్గంలో కూడా ఉద్దానం తాగునీటి పథకం ద్వారా పనులు చేపట్టేందుకు జగన్‌సర్కార్ విస్తరణ ప్రాజెక్టు కింద 265 కోట్ల నిధులు మంజూరు చేయడంతో మొదటి దశ కింద కవర్ కాని మిగతా నివాస ప్రాంతాలకు కూడా తాగునీటి సరఫరా చేయవచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కాజులూరు అంగన్వాడీ కేంద్రంలో బాలుడు మృతి

**కాకినాడ రూరల్, మే 16, ప్రభాతవార్త:** కాజులూరు మండలం కాజులూరులో అంగన్వాడీ కేంద్రంలో బాలుడు సేరు మనోజ్ చంద్రశేఖర్ (10) మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మనోజ్ చంద్రశేఖర్ తన చెల్లిని అంగన్వాడీ కేంద్రానికి తీసుకు వెళ్లాడు. అయితే అక్కడ హెల్పర్ పిల్లలను తీసుకురావడానికి వెళ్లింది. ఈ క్రమంలో మనోజ్ చంద్రశేఖర్ తలుపులు తీసుకుని లోపలికి వెళ్లాడు. ఆకస్మాత్తుగా తూకం వేసే కాటాకు సంబంధించిన తాడు బాలుని మెడకు చుట్టుకుని బిగిసుకుపోయి చనిపోయి ఉన్నాడు. అయితే ఈ విషయాన్ని అధికారులు ప్రస్తుటం చేస్తున్నారు. స్థానికులు గమనించి తండ్రి సత్తిబాబుకు తెలియజేశారు. స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వారు తెలిపారు. బాలుడు చంద్రశేఖర్ 5వ తరగతి చదువుతున్నాడు. అన్నయ్య 6వ తరగతి చదువుతున్నాడు. తండ్రి సత్తిబాబు వెల్డర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బాలుని మృతిపై అంగన్వాడీ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ పలువురు ఆరోపిస్తున్నారు. గొల్లపాలెం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేయగా కుటుంబ సభ్యులు వారిని అడ్డుకున్నారు. సంఘటన సమాచారం అందుకున్న రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. బాలుని మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సిడిపిఓ మాధవి, గొల్లపాలెం ఎస్సై తులసి రామ్, జడ్పిటిసి వనుము వెంకట సుబ్బారావు, స్థానిక నాయకులు, గుబ్బల ఏసు రాజు పరిశీలించారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య విధి విధానాలు ఖచ్చితంగా అమలు కావాలి

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య,ఆరోగ్య రంగం పరంగా రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులకనుగుణంగా ప్రభుత్వం ఆస్పత్రుల్లో సేవలు, సౌకర్యాలు మెరుగుపడాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశిస్తున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని అన్నారు.వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రులు తీరులో గణనీయమైన మార్పులొచ్చాయనే విషయాన్ని నిరూపించేలా ఉండాలని మంత్రి వైద్యాధికారులకు సూచించారు.మంగళవారం ఎపిఐఐసీ టవర్స్‌లోని వైద్య ఆరోగ్య టవర్స్‌లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రిలోకి అడుగుపెట్టగానే రోగికి తాను పొందబోయే సౌకర్యాలను గురించి నాలుగైదు ప్రాధాన్యంశాల పోస్టర్లును ప్రతి ఆస్పత్రిలో ప్రదర్శించేలా చూడాలని మంత్రి



సూచించారు.ఇంతకు ముందెన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యరంగానికి ఇస్తున్న ప్రాధాన్యం,కేటాయిస్తున్న నిధులు,సిబ్బంది నియామకం వంటి వాటి విషయంలో ఒక చరిత్ర సృష్టించారన్నారు. ఇది అందరూ గుర్తెరిగేలా ఈ పోస్టర్లును ఏర్పాటు చేయాల్సిన అవసరముందరి మంత్రి రజిని తెలిపారు. రోగి ఆస్పత్రికి వచ్చినప్పటి నుంచి ఇంటికి వెళ్ళే వరకు పూర్తి ఆరోగ్యంతో,సుఖ సంతోషంతో,తాను మంచి సేవలు పొందానన్న సంతృప్తితో వెళ్ళేలా చూడాల్సిన బాధ్యత వైద్య ఆర్యో శాఖపై ఉందని ఆమె స్పష్టం చేసార.పారిశుద్ధ్యం,పరిపాలన, ఆస్పత్రుల నిర్వహణ, రోగులకు బలవర్ధకమైన ఆహారం పంపిణీ ఇవన్ని సరిగా అమలవుతున్నదీ,లేనిది అధికారులు తరచు చూడాలని మంత్రి ఆదేశించారు.



# పెరిగిన ఉష్ణోగ్రతలతో దగ్ధమైన వరి కుప్పలు

## 24 ఎకరాల్లో సాగైన పంట - అగ్నిమాపక అధికారులు ప్రయత్నించినా దక్కని ఫలితం

**పోలవరం ప్రభాతవార్త** :అవును..రైతన్నల కష్టంతో ఆకలి తీర్చుకున్నాడు భగభగ మండే భనుడు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 30 ఎకరాలలో 20 వరి కుప్పలు 8 సోలార్ల్, మొటర్లు పూర్తిగా కాలిపోయాయి,రోజురోజుకీ పెరిగిపోతోన్న ఉష్ణోగ్రతల కరణంగా ఒక వైపు ఇలా రైతన్నలు తల్లడిల్లి పోతున్నారు.ఆరు గాలం చేసిన శ్రమ అగ్నికి ఆహుతి అయింది. పోలవరం మండలం కొత్త పట్టిసీమ పరిధిలోని మంగపతి బోదు కెనాల్ దిగువన ఉన్న పోసిందొడ్డి కమ్ చెరువు పుంత పల్లపు బాడవ ప్రాంతంలో పొల్లాల్లో మంగళవారం మిట్ట మధ్యాహ్నం 12 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది.అయితే ఆసమయంలో రైతులు ఆ ప్రాంతంలో ఉన్నప్పటికి ఉష్ణోగ్రతలు ఎక్కువుగా ఉండటంతో మంటలు నిలుపుదల చెయలేక పోయారు.

కళ్ళ ముందే వరి కుప్పలు కాలిపోతున్న ఏమి చేయలేని పరిస్థితి నెలకుందని రైతులు రంభ సరభయ్య,కడియం సూరయ్య,పూడి వెంకట్రావు,తోట సత్యనారాయణ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతు భరోసా కేంద్రాలు నుండి ఒక్క అధికారి కూడా వరిని చూడడాని రావడం లేదని,రైస్ మిల్స్ వద్దకు తీసుకుని వెళితే వారు దాన్యాని దిగుమతి చేసుకోవడం లేదని,మీకు ఫోన్ చేసిన ఫోన్ తీయ్యడం లేదని మీ వల్ల ఇంద ఆనార్ధం జరిగింని ఆగ్రికల్చర్ ఏవో పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయం పై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్దలానికి చేరుకునే సరికి పొలాలు అగ్నికి ఆహుతి అయిపోయాయి.ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు ని వివరణ కోరగా దగ్నమైన వరికుప్పలకు నష్టపరిహారం అప్పడే చెప్పలేమన్నారు.

కానీ సూమారు 70 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నష్టపోయినట్లు ప్రధమిక అంచనా వేశామని చెప్పారు.ఆర్డివో ఝాన్సీ రాణి,ఏడి బుచ్చిబాబు, డిఎస్పి ఏ శ్రీనివాసులు,సిఐ విజయ్‌బాబు,ఎస్సైస్ ఎన్,ఎన్ పవన్ కుమార్,ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి,డిప్యూటి తాహసీల్దార్ రమేష్,మైగాపుల దుర్గాప్రసాద్ ఉన్నారు.

# పేదల భూపంపిణీకి పకడ్బందీగా చర్యలు

## ఆర్ -5 జోన్ పరిధిలో 18న భూములు పంపిణీ చేయనున్న సిఎం జగన్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పరిధిలో పేదలకు భూములను పంపిణీ చేసేందుకు సత్వరం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది,సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఆర్-5 జోన్‌లో యుద్ధప్రతిపాదికన అధికారులు చర్యలు చేపట్టారు.నిర్దిష్ట వ్యవధిలో అక్కడ లేఅవుట్లు వేసి, లబ్దిదారులకు స్దలాలు అందించడం కీలకంగా తీసుకోవాని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ విషయంలో ఎవ్వరు ఎటువంటి అటంకాలు కలిగించినా,మనం అనుకున్నట్లుగా ముందుకు వెళ్ళిపోవాలని సీఎం జగన్ అధికారులకు స్పష్టం చేసారు.మనం పేదల కోసం భూములు ఇవ్వాలనే ఒక లక్ష్యంతో ఉన్నామన్నారు.ఎట్టి పరిస్దితుల్లో ఈ విషయంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలన్నారు.అమరావతి ఆర్-5 జోన్‌లో ఇతర ప్రాంతాల పేదలకు ఇళ్ళ స్దలాల పంపిణీకి రాష్ట్రప్రభుత్వం సిద్దమవుతుంది.ఈ నెల 18న ఈ భూములను పేదలకు పంపిణీ చేయాలని ఆదేశించింది.ఎన్టీఆర్, గుంటూరు



జిల్లాల్లోని 1402.58 ఎకరాలలో భూపంపిణీ ఏర్పాట్లు చేస్తున్నారు. నిడమర్రు, కృష్ణాయపాలెం, నవు లూరు, ఐనవోలు,మందడం, కురగల్లు, యర్రబాలెం, పిచ్చుకల పాలెం, బోరుపాలెం నెక్కల్లు, అనంతవరం ప్రాంతాల్లో లేఅవుట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 25 లేఅవుట్లలో అభి వృద్ధి పనులను చేపటారు.ఈ పంపిణీ ద్వారా 50,004 మంది లబ్దిదారులకు ప్రయోజనం లభిస్తుంది.సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్ళ స్దలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది,దీనిపై అమరావతి రాజధాని రైతుల పేరిట కొంత మంది ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.అమరావతిలో ఇళ్ళ స్దలాలు పేదలకు కేటాయించడం వలన సామాజిక సమతుల్యత దెబ్బతింటుందనే దిశలో వారు వాదన చేసారు.ఈ భూములను పేదలకు పంచకుండా మధ్యంత ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టును కోరారు.అయితే హైకోర్టు ఒక పర్యాయం ప్రభుత్వానికి అప్పగించిన భూమిలో తరచు జోక్యం చేసుకోవడాన్ని ప్రశ్నించింది.సీఆర్డీఏకి అప్పగించిన తరువాత భూముల విషయంలో నిర్ణయాధికారం ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించింది,ఇటీవలే రైతుల పిటిషన్ కొట్టివేసింది. అమరావతి భూముల్లో పేదలకు ఇళ్ళ స్దలాలు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.హైకోర్టు తీర్పుకు లోబడి ఇళ్ళ స్దలాల పట్టాల పంపిణీ జరగాలని ఆదేశించింది.దీనిపై రైతులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.హైకోర్టు ఉత్తర్వులుపై స్టే ఇవ్వాలని కోరారు.అయితే సుప్రీం కోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించింది.రాజధాని భూముల్లో ఇళ్ళ స్దలాలు ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించింది.అన్ని సమయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కాదనలేమని వ్యాఖ్యానింది.కేసును ఇప్పటికే విచారణలో ఉన్న అమరావతి రాజధాని పిటిషన్ల పరిధిలో చేర్చాలని ఆదేశించింది.ఈ పరిణామాల నడుమ సీఎం జగన్ కీలకాదేశాల నడుమ అమరావతిలో ఇళ్ళ స్దలాల కేటాయింపుకు కలెక్టర్ల యంత్రాంగం వేగంగా పనులను చేపట్టింది.

# కేంద్ర పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి



సికిందరాబాద్‌లో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

- కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 16, ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సికిందరాబాద్ ఎస్.వి.ఐటీ, ఆడిటోరి యంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో రోజ్‌గార్ మేళా నిర్వహించగా 71వేలమంది అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేశామన్నారు.

శతాబ్ధి స్వతంత్ర వేడుకలు జరుపుకునే సమయానికి భారత్ విశ్వగురు స్థానంలో ఉండాలన్నదే ప్రధాని మోడీ అకాంక్ష అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిసిస్తున్న ఉద్యోగభర్తీలో ఎలా అవకతవకలు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో కేంద్రంలో అనేకరంగాలు నిర్లక్ష్యా నికి గురయ్యాయన్నారు. దాంతో మోడీ ప్రభుత్వం పోస్టల్ సెక్టార్‌పై దృష్టి పెట్టిందన్నారు. మన్‌కీబాత్ ద్వారా ఆల్ ఇండియా రేడియోకు ప్రధాన్యత పెరిగిందన్నారు. ఉద్యోగల భర్తీ మిషన్ మోడ్‌లో భారత ప్రభుత్వం చేపట్టిందన్నారు. 4 నెలల క్రితం 10 లక్షలకు పైగా ఉద్యోగాలు అందించే కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాలి జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, మోండా డివిజన్ కార్పొ రేటర్ కొంతం దీపిక, రాంగోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర, ప్రాజెక్ట్ అధికారి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 25 నియోజకవర్గాల్లో సంత్ సేవాలాల్ గిరిజన భవనాలు

- 2 కోట్ల వ్యయంతో నిర్మాణం
- అచ్చంపేటకు అదనంగా మరో కోటి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు: మంత్రి సత్యవతిరాథోడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో గిరిజనులకు ఒక స్వర్ణయుగమని గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం మంత్రి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్, గిరిజన తండాల్లో పర్యటించి 85.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు సీటీడీఎ ద్వారా చెంచుల జీవనోపాధికై 250 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1లక్ష విలువచేసే యూనిట్లను, ఆర్.డి.టీ ద్వారా 250 కుటుంబాలకు రూ.1లక్ష విలువ చేసే యూనిట్లను అందించారు. మన్ననూర్‌లో చెంచులక్ష్మి రెస్టారెంట్, గిరిజనాభివృద్ధి శాఖ ద్వారా రూ.90లక్షల వ్యయంతో నిర్మించిన వ్యాధి నిర్ధారణ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. చెంచులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసిన మంత్రి జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం షెడ్యూల్డ్ ట్రైబల్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.2.25 కోట్ల అంచనాలతో చెంచు పల్లు తాండ నుంచి లక్ష్మాపూర్ వరకు 2.4 కిలో మీటర్ల బీటీ రోడ్డు, లక్ష్మాపూర్ నుంచి శంకరయ్య గుట్ట తాండకు రూ.105 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. లంబాడీ మహిళలతో కలిసి నృత్యం చేసి



లబ్ధిదారులకు యూనిట్లు అందజేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

ఉత్సాహ పరిచారు. జాజాల తాండ వరకు బీటీ రోడ్డుకు రూ.120లక్షలు, సర్వారెడ్డిపల్లి తాండకు రూ.175లక్షలు, దాస్య తాండకు రూ.105లక్షలు, గుట్టమీద తాండకు రూ.70లక్షలు, రెసిడెన్షియల్ స్కూల్‌కు రూ.500లక్షలచే చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. చెంచుల స్వయం ఉపాధి వారి ఆర్థిక సాధికారిత కొరకు అమరగిరి ఫిష్ స్టోరేజ్ యూనిట్‌కు రూ.35లక్షలు, ఎల్లూర్ షిఫ్ స్టోరేజ్ యూనిట్‌కు రూ.35లక్షలు, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్‌కు రూ.5.5లక్షలు, హాని యూనిట్‌కు రూ.2.70లక్షలు విలువ చేసే యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం అచ్చంపేట శ్యాం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ 9 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర పరిపాలన స్వర్ణయుగం లాంటిదన్నారు.

25 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో రూ.2కోట్ల వ్యయంతో సేవాలాల్ గిరిజన భవనాలు నిర్మించేందుకు మంజూరు చేశారని, 1976 నుంచి 2023 వరకు గిరిజన రిజర్వేషన్‌పై సమీక్ష నిర్వహించలేదని, తెలంగాణ ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్‌ను 6 నుంచి 10శాతానికి పెంచిందని తెలిపారు. గురుకుల పాఠశాలలకు 240 కోట్లు, ప్రతి యూనివర్సిటీలో హాస్టల్ వసతులకు 140 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక శాసన సభ్యుల అభ్యర్థన మేరకు అచ్చంపేట సేవాలాల్ భవనానికి అదనంగా రూ.మరో కోటి రూ॥లు, మద్ది మడుగు ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గర భక్తుల సత్రం కొరకు కొటి రూ॥లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ఈ రోజు శంకుస్థాపన చేసిన పనుల్లో నాణ్యత లోపం లేకుండా దగ్గరుండి పూర్తి చేయిస్తాన్నారు.

వచ్చే నెలలో ముఖ్యమంత్రి అచ్చంపేట నియోజకవర్గానికి వస్తారని, ఉమామహేశ్వరం రిజర్వాయర్, నిరంజన్ షావలి రిజర్వాయర్ ప్రాజెక్టులు మంజూరు చేయించి శంకుస్థాపనలు చేయిస్తామన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క వర్గానికి సంబంధించిన అవసరాలు, వారి ఆర్థిక సాధికారిత కొరకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అచ్చంపేట శాసన సభ్యులు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 14500 మంది చెంచులు నివసిస్తున్నారని, వారి ఆరోగ్య, విద్య, ఆర్థికాభివృద్ధికి అన్ని రకాలైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. సమావేశంలో గిరిజన శాఖ సంయుక్త కార్యదర్శి సర్వేశ్వర రెడ్డి, సీఈ జ్యోతి, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెటింగ్ చైర్మన్ బి.అరుణ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# నేడు పాలీసెట్-2023 పరీక్ష

## 296 కేంద్రాలు ఏర్పాటు..

## 1,05,656 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్-2023 పరీక్ష నేడు(బుధవారం) నిర్వహించనున్నారు. పరీక్షకు రాష్ట్ర వ్యా ప్తంగా 1,05,656 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రంలో 296 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు సాంకేతిక విద్యా మండలి కార్య దర్శి డాక్టర్ శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 సంవత్సరాల ఇంజినీరింగ్ కోర్సులతోపాటు.. నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను పాలీసెట్ ద్వారా చేపట్టనున్న సంగతి తెలిసిందే. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు, ఇప్పటికే ఎస్ఎస్‌సీ పాసైన వారు కూడా అర్హులని పేర్కొన్నారు. పరీక్ష కోసం రాష్ట్రంలో 1,05,656 మంది దరఖాస్తు చేసు కున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపీసీలో 83,210 మంది ఉండగా.. బైపీసీలో 22,446 మంది దరఖాస్తు చేసుకున్నారు.

పరీక్షను ఉదయం 11 గంటగల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. ఉదయం 10 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించనున్నారు. విద్యార్థులు బ్లాక్ పెన్సిల్ లేదా.. బ్లూ,బ్లాక్ బాల్‌పెన్‌ను తీసుకొచ్చుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్‌ను రెండు వైపుల జాగ్రత్తగా భర్తీ చేసి సంతకం చేయాలని సూచిం చారు. పరీక్ష అనంతరం 10 రోజుల్లో ఫలితాలను వెల్లడించనున్నారు.

విద్యార్థులు తమ పరీక్షా కేంద్రానికి గుర్తించడానికి ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎస్‌బీటెట్ టీఎస్ యాప్‌ని డౌన్‌లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్‌కై పాలీసెట్ ఎగ్జామ్ సెంటర్ లోకేటర్‌ని తెర,ఇ హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేసి సెర్చ్ బటన్ క్లిక్ చేస్తే వెంటనే పరీక్షా కేంద్రం కోడ్, విద్యార్థి పేరు, సెంటర్ చిరునామా ప్రదర్శితమవుతాయని అధికారులు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా విద్యార్థి తాను ఉన్నచోటు నుంచి పరీక్షా కేంద్రం దూరాన్ని తక్షణమే యాక్సెస్ చేయవచ్చని పాలీసెట్ అధికారులు స్పష్టం చేశారు.



నీరా సేవిస్తున్న ఎపి మంత్రి జోగి రమేష్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, హీరో సుమన్

# నీరా కేఫ్ సందర్శించిన ఎపి మంత్రి జోగి రమేష్

**హైదరాబాద్, మే 16,ప్రభాతవార్త:** నీరాలో ఎన్నో ఔషధ గుణాలున్నాయని.. శాస్త్రీయంగానూ ఇది నిరూపితమైందని ఏపీ మంత్రి జోగి రమేష్, సినీ హీరో సుమన్ అన్నారు. నెక్లెస్‌రోడ్‌లో ఇటీవల ప్రారంభమైన నీరా కేఫ్‌ను తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి జోగి రమేష్ ,సుమన్ పరిశీలించారు. నీరా విక్రయం గురించి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వివరించారు. నీరా తాగి అక్కడ విక్రయిస్తున్న తినుబండారాల రుచి చూశారు. నీరా కేఫ్ స్టాళ్లతో పాటు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటింగ్ గురించి తెలుసుకున్నారు. వేదాల్లోనూ నీరా గురించి ప్రస్తావన ఉందని, కాల క్రమంలో నీరా గురించి తప్పుడు ప్రచారం జరిగిందని మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జోగి రమేష్ అన్నారు. గీత కార్మికులను ఆదుకునే విధంగా నీరా పాలసీని ప్రభుత్వం తీసుకువచ్చినట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నీరా కేఫ్‌లను ఏపీలోనూ ఏర్పాటు చేసే విషయాన్ని సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్తానని ఏపీమంత్రి జోగిరమేష్ తెలిపారు.

# బెంగాల్‌లో అదృశ్యమైన యువతి హైదరాబాద్‌లో పట్టివేత

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్‌లో ట్యూషన్ నిమిత్తం ఇంటి నుంచి వెళ్లిన జోహరా ఖాతుం (20) అనే యువతి కనిపిం చకుండా పోయిన ఉదంతం 15 నెలల తరువాత సుఖాంతమయ్యింది. గత ఏడాది ఫిబ్రవరి నెల 25వ తేదీన ఈ యువతి కనిపించకుండా పోతే దీనిపై ఆమె తల్లిదం డ్రులు హేమతాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ కుమార్తెను ఝార్కండ్‌కు చెందిన అష్రఫ్ అన్సారి అనే యువకుడు కిడ్నాప్ చేసినట్లు వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై హేమతాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టసాగారు. కాగా దీనిపై మనుషుల అక్రమ రవాణా కోణం వుండే వీలుంటుందన్న నేపథ్యంలో రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అప్రమత్తమయ్యింది. అనంతరం ఆ యువతి మిస్సింగ్ కేసుకు సంబంధించిన వివరాలను సేకరించి, దీనిపై నెలకొన్న మిస్ట రీని ఛేధించేందుకు సైబరాబాద్ పోలీసులతో కలిసి నిఘా వుంచగా ఆమె నార్సింగిలో వుంటున్నట్లు తేలింది. దీంతో ఆ యువతి ఆచూకీని పక్కా తెలుసుకున్న మహిళా భద్రతా విభాగం, సైబరాబాద్ పోలీసులు మంగళవారం ఆమెవున్నచోట దాడిచేసి యువతిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో ఆ యువతిని కిడ్నాప్ చేసినట్లుగా చెబుతున్న అష్రఫ్ అన్సారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ యువతితో పాటు అష్రఫ్ అన్సారిని పశ్చిమ బెంగాల్ పోలీసులకు అప్పగించా రు. మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్ నేతృత్వంలో ఈ ఆపరేషన్ జరిగింది.

# ఇంటికి నిప్పు పెట్టి తల్లిని హతమార్చే యత్నం

## ఆమె లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం

## నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

**నిజామాబాద్, మే 16, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా బీర్కూర్‌లో దారుణం చోటుచేసుకుంది. కన్నతల్లిని హతమార్చాలని పకడ్బందీ వ్యూహంతో బయట గొళ్లెంపెట్టి ఇంటికి నిప్పు పెట్టాడు ఆమె కుమారుడు. అయితే అదృష్టవశాత్తు ఆమె బట్టలు ఉతకడానికి బయటకువెళ్లడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగింది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం బీర్కూరులో చంద్రవ్వ అనే మహిళ నివాసం ఉంటోంది. ఆమెకు అశోక్ అనే కుమారుడు ఉన్నాడు. ఇతనికి వివాహం కూడా అయ్యింది. ఇతను భార్యతో పాటు హైదరాబాద్‌లో నివాసం ఉంటూ ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. అయితే తల్లి చంద్రవ్వకు, కుమారుడు అశోక్‌కు మధ్య గత కొంతకాలంగా గొడవలు ఉన్నాయి. దీనితో ఇద్దరూ మాట్లాడుకోవడం మానివేశారు. దీనితో కుమారుడు ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదు. ఒకటి రెండు సార్లు వచ్చినా తల్లితో గొడవ పడి వెళ్లడం జరిగేది. పలుమార్లు ఆమెపై దాడి కూడా చేశాడు. తల్లి మీద పగ పెంచుకున్న అశోక్ ఆమెను ఎలాగైనా అంతమొందించాలని కుట్ర పన్నాడు. ఇందులో భాగంగా అశోక్ రెండు రోజుల క్రితం బీర్కూరు వచ్చాడు. సమయం కోసం వేచి చూసి తల్లి హతమార్చాలని ప్రయత్నాలు ప్రారంభించాడు. మంగళవారం చంద్రవ్వ బట్టలు ఉతకడానికి బయటకు వెళ్లింది. తల్లి ఇంట్లోనే ఉందని భావించిన అశోక్ బయట గొళ్లెం పెట్టి ఇంటికి నిప్పంటించి పారిపోయాడు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపుచేశారు. బట్టలు ఉతికేందుకు వెళ్లిన చంద్రవ్వ అక్కడికి చేరుకుని తన కుమారుడు తనను చంపడానికే ఇంటికి నిప్పంచాడని పోలీసులకు తెలిపింది. పరారీలో ఉన్న అశోక్ కోసం పోలీసులు గాలి స్తున్నారు. కన్నతల్లినే చంపడానికి ప్రయత్నించడం, ఇంటికి నిప్పంటించడం స్థానికంగా సంచలనం కలిగించింది. పలుమార్లు తల్లికుమారుడు ఘర్షణ పడేవారని, అనేకసందర్భాల్లో తల్లిపై దాడిచేసి గాయపరిచాడని స్థానికులు వివరిస్తున్నారు.

# ఎయిర్‌పోర్ట్ మెట్రో నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణానికి హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) టెండర్లు ఆహ్వానించింది. బుధవారం నుంచి బిడ్డింగ్ పత్రాలను జారీ చేయనున్నట్లు హెచ్‌ఏఎంఎల్ వెల్లడించింది. బిడ్డింగ్‌కు జులై 5 వరకు గడువు విధించింది. మెట్రో కాంట్రాక్ట్ విలువ రూ.5,688 కోట్లుగా నిర్ధరించింది. ఎంపికైన కాంట్రాక్టర్ మెట్రో రైలు వ్యవస్థకు అవసరమైన ఎలివేటెడ్ వయాడక్ట్, భూగర్భ పనులు, మెట్రో స్టేషన్లు, ట్రాక్ పనులు, ఎలక్ట్రికల్ మెకానికల్ పనులు, రైలు బోగీలు, ఎలక్ట్రిక్ ట్రాక్షన్, విద్యుత్ సరఫరా సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్స్, రైలు నియంత్రణ వ్యవస్థలు, ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ గేట్లు మెదలైనవి పూర్తిచేయాల్సి ఉంటుందని మెట్రో ఎండి ఎన్వీయస్‌రెడ్డి అన్నారు. ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే తదితర పనులు ప్రాథమిక పనులన్నీ పూర్తయ్యాయని తెలిపారు. భూసామర్థ్య పరీక్షల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎయిర్ పోర్టు మెట్రో కోసం చేపట్టిన కొత్త సర్వే ప్రకారం రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుండి ఎయిర్‌పోర్టు టెర్మినల్ స్టేషన్‌ల నడుమ మొత్తం దూరం 31 కి.మీ ఉంటుంది. ఇందులో ఆకాశమార్గం 29.3 కి.మీ, అండర్‌గ్రౌండ్‌లో 1.7 కి.మీ పొడవున పనులు జరుగుతాయి. కాగా విమానాశ్రయం టెర్మినల్‌కు అనుకొని ఒక భూగర్భ మెట్రో స్టేషన్‌తో కలిపి మొత్తం 9 స్టేషన్లు ఉంటాయి.

ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన ఈపిసి టెండర్ డాక్యుమెంట్లను తయారు చేసేందుకు జనరల్ ఇంజినీరింగ్ కన్సల్టెంగ్‌గా సిస్ట్రా, రైట్స్ డీబి ఇంజినీరింగ్ సంస్థల కన్సార్టియంను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జనరల్ కన్సల్టెంట్



ఎంపిక కోసం మొత్తం 5 అంతర్జాతీయ కన్సార్టియంలు పోటీ పడగా వాటి సాంకేతిక సామర్థ్యం, అనుభవం పరిగణనలోకి తీసుకుని కన్సార్టియంను ఎంపిక చేశారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణంలో పలు విభాగాల్లో నిష్ణాతులైన 18 మంది ఇంజినీరింగ్ నిపుణులు, క్షేత్రస్థాయిలో మరో 70 మంది సీనియర్ ఇంజినీర్లు తదితర సిబ్బందిని కన్సార్టియం సమకూర్చుతుంది. ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ వెంటనే తన పనిని ప్రారంభిస్తుందని ఎన్వీయస్‌రెడ్డి తెలిపారు. విమానాశ్రయం మెట్రో కారిడార్‌కు సమీపంలో అనేక వాణిజ్య బహుళంతస్తుల భవనాల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతోందని ఎన్వీయస్‌రెడ్డి అన్నారు.

# రేపు ఎడ్‌సెట్-2023 పరీక్ష

## రెండు రాష్ట్రాల నుంచి 31,725 మంది దరఖాస్తు

## ఎపి, టిఎస్‌లో 49 కేంద్రాల్లో పరీక్ష

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీఈడీ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 పరీక్షను రేపు(గురువారం) నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు ఎడ్‌సెట్-2023 అధికారులు తెలిపారు. ఎడ్‌సెట్-2023కి 31,725 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం తెలంగాణ, ఏపీలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూల్, విజయవాడలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. పరీక్షను గురువారం ఒక్క రోజే మూడు సెషన్స్‌లో నిర్వహించనున్నారు.

మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ సెషన్‌లో 10,565 మంది పరీక్షకు హాజరు కానున్నారు. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.30 గంటల వరకు నిర్వహిస్తారు. సెకండ్ సెషన్‌కు 10,584 మంది హాజరవుతారు. ఇక మూడో సెషన్‌ను సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తారు. 3వ సెషన్‌కు 10,576 మంది హాజరు కానున్నారు.

పరీక్షా కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు తెలిపారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమన్నారు. అభ్యర్థులు కోవిడ్-19 నిబంధనలను తప్పకుండా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు తప్పకుండా మాస్క్ ధరించి రావాలన్నారు.

# పూర్తిస్థాయి అటవీ సంరక్షణ ప్రధాన అధికారిగా ఆర్ఎం డోబ్రియాల్

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి, అటవీ దళాల అధిపతిగా రాకేష్ మోహన్ డోబ్రియాల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత యేడాది ఫిబ్రవరిలో అప్పటి ప్రధాన అధికారి పదవి విరమణ అనంతరం డోబ్రియాల్‌కు పిసిసిఎఫ్‌గా పూర్తి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. తాజాగా పూర్తిస్థాయి అటవీ సంరక్షణ ప్రధాన అధికారిగా ఆయననే కొనసాగిస్తూ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం అరణ్యభవన్‌లో ఆర్ఎండి డోబ్రియాల్ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి కెసిఆర్, అటవీ, పర్యావరణశాఖ మంత్రి ఇంద్రకరణరెడ్డి, డోబ్రియాల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతకు అనుగుణంగా హరిత తెలంగాణ సాధనకు అటవీశాఖ అధికారులు సిబ్బంది పనిచేస్తామన్నారు. కాగా తెలంగాణ అటవీ సంరక్షణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని మర్యాద పూర్వకంగా సచివాలయంలో కలిసారు.

# నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలి

## క్షేత్రస్థాయిలో అనుమానం వచ్చిన విత్తనాల నమూనాలను వెంటనే పరీక్షించాలి

## విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి నిరంజన్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, మే 16, ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, రాష్ట్రంలో ఎక్కడా నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా అరికట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, డిజిపి అంజనీకుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లు, పటలీస్ కమిషనర్లు, ఎస్పీలు, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాలతో వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించాలన్నారు. తెలంగాణలో ఉన్న విత్తన్న ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలగకుండా నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని, నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు. వానాకాలం పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదన్నారు. నకిలీ విత్తనాల తయారీదారులు, వాటి విక్రేతలను గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలన్నారు.

# 44వేల టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి



నిరుద్యోగ ఉపాధ్యాయలతో విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య

## లేదంటే పాఠశాలలకు తాళాలు వేస్తాం


## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని చేయాలని, లేని పక్షంలో పాఠశాలలకు తాళాలు వేస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం పేద కులాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం వందలాది మంది నిరుద్యోగ ఉపాధ్యాయులు సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన సందర్భంగా ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి జెఎసి చైర్మన్ నీల వెంకటేష్, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ నాయకత్వం వహించారు.

ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల టీచర్ పోస్టులు, ఎయిడెడ్ పాఠశాలల్లో 5 వేలు, ఆదర్శ పాఠవాలల్లో రెండు వేలు, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో 1500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇవి గాక ప్రభుత్వ పాఠశాలల్లో 4 వేలు కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేలు పిఇటి పోస్టులు, 5 వేలు ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులు, 3 వేలు లైబ్రేరియన్ పోస్టులు, 4 వేలు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 10 వేలు అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున ఖాళీగా పోస్టులు ఉంటే ప్రభుత్వం భర్తీ చేయకుండా ఇటు లక్షలాది మంది విద్యార్థులు, అటు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆయన ఆరోపించారు. ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రభుత్వం విద్య వ్యవస్థను పటిష్టంగా అమలు చేయకుండా రౌడిలు, గుండాలు, భూకబ్జాదారులు, కాంట్రాక్టర్లు, దోపిడీ దారులకు ప్రాధాన్యత ఇస్తున్నదని, దీంతో విద్యా వ్యవస్థ నాశనం అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు, ఐఎఎస్‌లు, ఐపిఎస్ అధికారులు కబ్జాలకు ఎగబడ్డారని, వేల కోట్లు సంపాదనే లక్ష్యంగా ఉన్నారని, వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 937 మంది కస్తూర్బాగాంధీ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని, వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. పై డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని చెప్పారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే పాఠశాలలకు తాళాలు వేస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ ముట్టడిలో బిసి నేతలు సి.రాజేందర్, వేముల రామకృష్ణ, అనంతయ్య, భూపేశ్‌సాగర్, నిఖిల్, పటేల్, నాని, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్‌నగర్‌లో దారుణం..

# భార్యను రాడ్‌తో కొట్టిచంపి.. చున్నీతో ఉరేసుకున్నాడు



జనార్దన్, ప్రేమలత(ఫైల్)

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), మే 16, ప్రభాతవార్త:** ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. కట్టుకున్నవాడే కాలయముడ య్యాడు. భార్యను రాడ్‌తో కొట్టిచంపి, అతను చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం .. ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎల్లారెడ్డిగూడ అమీర్‌పేటలో ఎర్ర జనార్దన్ (40) అతని భార్య ప్రేమలత (35)లు నివాసం ఉంటున్నారు. 2004లో వీరికి వివాహం జరిగింది. జనార్దన్ కూలి పని చేస్తుండగా, ప్రేమలత ప్రైవేట్‌జాబ్ చేస్తున్నది. వీరికి ఒక బాబు, ఒక పాప ఉన్నా రు. జనార్దన్ తాగుడుకు అలవాటు పడ్డాడు. తరుచుగా ఇద్దరి మధ్య గొడవ జరుగుతూ ఉండేది. సోమవారం ప్రేమలత తల్లిదండ్రుల వివాహ దినోత్సవం సందర్భంగా తూంకుంట, మల్కాజగిరి వెళ్లి రాత్రికి ఇంటికి వచ్చింది. అనంతరం ఇంటి లోపల జనార్దన్ గడియపెట్టుకొని తన భార్య ప్రేమలతని రాడ్‌తో కొట్టిచంపి, అతను చున్నీతో ఉరి వేసుకొని ఆత్మ చేసుకున్నాడని పోలీసులు తెలి పారు. ఈ మేరకు ఎస్సార్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'అన్నీ మంచి శకునములే'.. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మిత్ర వింద మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌తోపాటు పాటలు కూడ సినిమాపై అంచనాలను పెంచేశాయి.. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ఈచిత్రానికి సంగీతం అందించిన మిక్కీ. జే. మేయర్ మీడియాతో మాట్లాడారు.**

# మెలోడీ అంటేనే ఇష్టం..



**నందిని రెడ్డి కథ చెప్పినపుడు మీ ఆలోచనలు ఎలా ఉన్నాయి? ఏమి షేర్‌చేసుకున్నారు?**

నందినిరెడ్డి గారు కథచెప్పినపుడు మ్యూజిక్ ఎలా ఇవ్వాలనేది అర్ధమైంది.. విక్టోరియా పురం అనే ఊరి కథ కాబట్టిఊరికి తగిన విధంగా మ్యూజిక్ , బ్యాగ్రౌండ్ ఉండాలి.. ఆదే కొత్త ప్రపంచం.. ఎందుకంటే లిటిల్ బిట్ ఆఫ్ బ్రిటీష్ టైప్‌లో ఉంటుంది.. వాటికి ట్యూన్ మ్యాచ్ అయ్యేలా చూసుకున్నాను. పాటలు డిఫరెంట్‌గా పీస్ ఫుల్‌గా ఉంటాయి..

**మూవీ బాగుంటే సంగీత దర్శకులు పెద్దగా స్ట్రగుల్ పడాల్సిన అవసరం లేదుకదా?**

జనరల్‌గా ఏ సినిమాకైనా వందశాతం ఎఫర్ట్ పెడతాం.. ఒకవేళ సినిమా బాగోలేకపోతేన ప్రతిదీ స్పాయిల్ అవుతుంది.. బాగోకపోతే ప్రతి దానికీ విమర్శలు ఎదురవుతాయి.. స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, బాగుంటే మా జాబ్ సక్సెస్ అవుతుంది.

**మహానటి మూవీ తర్వాత వైజయంతి లోపనిచేయటం, ఈ నిర్మాతలతో మీకున్న అనుబంధం ఎలా ఉంది?**

స్వప్న, ప్రియాంక అశ్వనీదత్‌గారు, నాగ్‌అశ్విన్‌తోపనిచేయటం ఒకరకంగా కష్టమైన జాబ్ (నవ్వుతూ).అయినా కంపోజర్స్ ఆలోచనలను వారు గౌరవిస్తారు. నా అభిప్రాయాలకు ఫ్రీడమ్ ఇస్తారు. మహానటి తర్వాత అన్నీ మంచి శకునములే.. లాంటి మంచి ప్రాజెక్టు వచ్చింది నాకు.. ఇది రెండేళ్లనాడే మొదలైంది.. స్వప్నగారు రెగ్యులర్ ఛాటింగ్‌లో మూవీ గురించి అభిప్రాయాలు చెబుతుంటారు.. నేను వారికి షేర్ చేస్తుంటాను.

**ఇందులో ఆరు పాటలు ఉన్నాయి కదా.. ఏ పాట మిమ్మల్ని ఇబ్బంది పెట్టింది?**

పాండమిక్‌కు ముందే వీటి గురించి పనిచేశాం.. ఒక పాట చేశాక ఆరె నెలలు గ్యాప్ వచ్చింది. ఆ తర్వాత కాలానుగుణంగానే అదిబోర్ అవుతుందేమోనని ఫీలింగ్ కలిగింది.. అందుకే అప్పటి నుంచి ప్రతి ట్యూన కోసం స్ట్రగుల్ పడ్డాం.. కొత్తకొత్త ఆలోచనలతో తగినట్టుగా పనిచేశాం..

**మిక్కీగారంటే సెన్సిటివ్ కథలే చేయాలనుకుంటారా? మరి మాస్ సినిమాలు తగ్గించారా?**

నాకు మెలోడీ అంటేనే ఇష్టం.. వాటినే ఎంజాయ్ చేస్తాను.. మిగతావి కొంచెం కష్టమైనవిగా అన్పిస్తాయి.. మాస్ మూవీస్ గద్దలకొండ గణేష్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటిసినిమాల్లో నాబెస్ట ఇచ్చాను. కానీ మెలోడీ నేను ఎంజాయ్ చేస్తాను. నేను మూడు గంటలపాటు ట్రావెల్ చేయాల్సి వస్తే.. కొత్త బంగారులోకం,హ్యాపీడేస్ పాటలు వింటూ ఎంజాయ్ చేస్తాను.. దీనికి ప్రత్యేకమైన కారణం ఏమీ లేదు.. అందుకే మెలోడీ ఎక్కువగా చేస్తుంటా.. ఒకరకంగా చెప్పాలంటే మెలోడీ అనేది లాంగ్ టర్మ్ ఉంటుంది.. మాస్ కొద్దికాలం వరకు ఉంటుంది.

**మీ కొత్త సినిమాల గురించి?**

వరుణ్‌తేజ్‌తో ప్రవీణ్ సత్తారు సినిమా ఒకటి.. బాలీవుడ్ దర్శకుడు శక్తితో చేయబోతున్నా.. అందులోనూ వరుణ్‌తేజ్ హీరోనే.. ఆ తర్వాత శ్రీకాంత్ అడ్డాల గారితో చేయబోతున్నా.. దిల్‌రాజు సెల్ఫిష్ మూవీ రన్నింగ్‌లో ఉంది.. స్వప్న సినిమాపై చాంపియన్ సినిమా చేయబోతున్నా.. ఇంకొకటి ఓ చిన్న సినిమా అమెరికన్ డైరెక్టర్‌తో చేయబోతున్నా.

## 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్‌లుక్ డేట్

మాస్ మహారాజా రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావు.. ఈ ఏడాది విడుదల కానున్న కేజీ ప్రాజెక్టుల్లో ఇదొకటి.. కశ్మీర్ ఫైల్స్, కార్తి కేయ 2 వంటి రెండు బ్యాక్‌టుబ్యాక్ బ్లాక్ బస్టర్‌లను అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇది.. తాజాగా మేకర్స్



సినిమా ఫస్ట్‌లుక్ విడుదల తేదీని ప్రకటించారు. మే 24న ఫస్ట్‌లుక్ విడుదల కానుంది.. టైగర్ నాగేశ్వర రావు 1970 నేపథ్యంలోస్టూవర్ట్‌పురం లోని గజదొంగ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతోంది.. ఈ పవర్‌ఫుల్ పాత్ర పోషించేందుకు రవితేజ తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు.. ఇది వరకు ఎన్నడూ చూడని విధంగా సరికొత్త బాడీ లాంగ్వేజ్, యాసతో ఆకట్టుకుం టారు.. ఈ సినిమాలో రవితేజ సరసన నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తు న్నారు.. అత్యున్నత నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో ఆయన ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. 5 ఎకరాల స్థలంలో సినిమా కోసం సువర్టుపురం గ్రామాన్ని రీక్రియేట్ చేయటానికి భారీ బడ్జెట్‌ను కేటాయించారు.. ఈచిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నా రు.. అక్టోబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## 'మేమ్ ఫేమస్' థర్డ్ సింగిల్ ..

లహరి ఫిలింస్, ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నుంచి వస్తున్నరెండోచిత్రం 'మేం ఫేమస్'.. ఇప్పటికే ప్రామిసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో టీం బజ్ క్రియేట్‌చేసింది. తాజాగా దర్శకుడు తరుణ్ భాస్కర్ ఈచిత్రం నుంచి థర్డ్‌సింగిల్‌ను దోస్తులం..పాటను లాంచ్ చేశారు. దోస్తులం, స్నేహం ఒకరితో ఒకరు మంచిగా ఉండటంలో ఉన్న గొప్పతనాన్ని వివరించే పాట.. గుడ్ టైంను సెలబ్రేట్ చేసుకుని, చెడు సమయాల్లో సహాయాన్ని అందించేది ఫ్రెండ్‌షిప్.. కల్యాణ్ నాయక్ ఈపాటను స్వరపరిచారు.. ఈ పాటలో డిఫరెంట్ లేయర్స్ ఉనానయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈసినిమాను సుమంత్ ప్రభాస్ స్వయంగా రచించి, దర్శకత్వం వహించారు.. అనురాగ్‌రెడ్డి , శరత్‌చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. కాగా బుధవారం క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో జరగనున్న ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు నాచురల్‌స్టార్ నాని హాజరుకానున్నారు.. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుంది.. మే 26న ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.





న్యూ ఫొటోషూట్ నోరా ఫతేహి

## 'మేజర్' హీరోకి మాజీ రాష్ట్రపతి అభినందన



మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ టైటిల్ పాత్రలో అడివి శేష్ నటించిన పాన్‌ఇండియా మూవీ మేజర్. బ్లాక్‌బస్టర్ కావటమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడ అందుకుంది.. ఆర్మీ సిబ్బంది, రాజకీయనేతలు, సినీప్రేక్షకులు తదితర అన్నివర్గాల ప్రజలను ఈచిత్రం ఆకట్టుకుంది.. ఇదిలా ఉండగా హీరో అడివి శేష్, భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి ఆహ్వానం అందుకున్నారు.. సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్‌ను రూపొందించినందుకు అడివి శేష్‌ను అభినందచారు.. ఈసినిమా అపూర్వ ఇజయం సాధించినందుకు అభినందించి ఆశీర్వదించారు. కాగా ఈ క్షణాన్ని అతిపెద్ద విజయంగా మేకర్స్ భావించారు. ఈచిత్రానికి శశికిరణ్ తిక్క దర్శకత్వం వహించిన సంగతి విదితమే.. జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఎప్లస్‌ఎస్ మూవీస్‌సంయుక్తంగా నిర్మించాయి..

## 'ప్రత్యక్ష దైవం షిర్డిసాయి' గీతావిష్కరణ

దత్త ఫిలింస్ నిర్మాణంలో మచ్చా రామలింగారెడ్డి షిర్డీసాయిగా ప్రధానపాత్రలో నటించిన చిత్రం ప్రత్యక్ష దైవం షిర్డిసాయి.. భానుచందర్, సీత ముఖ్యపాత్రల్లో నటించారు.. ఈచిత్రం ఆడియో, వీడియో ప్రదర్శన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది.. శ్రీభం సాయి ట్రస్టు ఆధ్వర్యంలో విశ్రాంత ఇన్‌కంటాక్స్ చీఫ్ కమిషనర్ నరసింహప్ప అధ్యక్షతన జరిగిన ఈపాటల ఆవిష్కరణలో దర్శకుడు ఓం సాయి ప్రసాద్, రేలంగి నరసింహారావు, ఇన్‌కంటాక్స్ మిషనర్ జీవన్‌లాల్, పాటల రచయిత బిక్కి కృష్ణ, ఎసిపి రామ్ దాస్ తేజ, లయన్ డాక్టర్ విజయ్‌కుమార్, విడి రాజగోపాల్, శ్రీమతి గిడుగు కాంతికృష్ణ, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, దీరజ్ అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ,సాయితత్వాన్ని ప్రచారం చేయటానికి తనను కర్ణాటకు పంపించారని, ముచ్చా రామలింగారెడ్డి సాయిపాత్రను ధరించి సాయిబక్తుల అనుభవాలతో చిత్రం తీయటం అభినందనీయమని అన్నారు. దర్శకుడు కొండవీటి సత్యం, నిర్మాతలు వెంకట్, వి.సుబ్బారావు, సంగీత దర్శకుడు కిషన్ కనాడియా తదితరులు పాల్గొన్నారు.



## 'నేను స్టూడెంట్ సార్' నుంచి పాట



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ నేను స్టూడెంట్ సార్ చిత్రంతో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు. ఈచిత్రానికి రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహించగా, ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై నాంది సతీష్ వర్మ నిర్మించారు.. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్ సినిమాపై మంచి అంచనాలు నెలకొల్పింది.. ఫస్ట్‌సింగిల్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. తాజాగా ఒకేటే ధ్యాస ..సాంగ్‌ను రామానాయుడు ప్రివ్యూ థియేటర్‌లో యంగ్ ఎనర్జిటిక్ హీరో విశ్వక్ సేన్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. జూన్ 2న సినిమా విడుదల అవుతుందని అన్నారు. కార్యక్రమంలో రచయిత కృష్ణచైతన్య, గీతరచయిత హర్ష, నటి రితిక, దర్శకుడు రాఖీ, నటి అవంతిక, చిత్ర నిర్మాత నాంది సతీష్ వర్మ తదితరులు మాట్లాడారు.

## 'ఓ మంచి ఘోస్ట్'



ప్రపంచాన్ని శాసిస్తున్నది అక్షరాలా డబ్బు మాత్రమే అనే కాన్సెప్ట్‌తో ' ఓ మంచి ఘోస్ట్' చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్‌సింగిల్ నెట్టింట్లో రచ్చ చేస్తోంది.. త్వరలో ఈచిత్రం విడుదల కానుంది.. ప్రస్తుతం డబ్బు ప్రాముఖ్యతపై అద్భుతమైన అంతే చమత్కారమైన పాటన రాసి పాడారు సంగీత దర్శకుడు అనూప్‌రూబెన్స్.. ఆయనతోపాటు శ్రీనివాస్ చింతల ఈపాటకు రచయితలుగా పనిచేశారు.. మంచి బీట్‌తో ఉన్న ఈసాంగ్‌కు డాన్స్‌మాస్టర్ బాబా భాస్కర్ కొరియోగ్రఫీ అందించారు. హారర్ కామెడీగా ఈచిత్రం రాబోతోంది.. తాజాగా ఫస్ట్ సింగిల్‌కు సోషల్‌మీడియాలో అనూహ్యస్పందన లభిస్తోంది..

# జూన్ 11న వి.మధుసూదనరావు శతజయంతి వేడుక

తెలుగు సినిమా పుట్టడానికన్నా తొమ్మిది ఏళ్ల ముందే పుట్టిన వ్యక్తి వీరమాచనేని మధుసూదనరావు.. సినిమా కంటే ముందుగా ఆయన పుట్టారని చెప్పటం కాదు.. సినిమాతో సమానంగా ఆ వేగాన్ని అందుకుని ఎప్పటికపుడు తనను అప్‌డేట్ చేసుకుని తన వ్యక్తిగత ఆశయాలను ఏవైనా, ప్రజలను రంజింప చేయటమే తన జీవిత ధ్యేయంగా అత్యధిక చిత్రాలు డైరెక్టు చేసిన మహా దర్శకుడు వి.మధుసూదనరావు ..జూన్ 14, 1923న జన్మించిన ఆయన శతజయంతి ఉత్సవాన్ని జూన్ 11న హోటల్ దస్పల్లాలో నిర్వహించనున్నారు.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.. ఈసందర్భంగా నిర్మాతల మండలి కౌన్సిల్ హాలులోజరిగిన మీడియా సమావేశంలో ప్రముఖ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, నటుడు శివాజీరాజా, వి.మధుసూదనరావు కుమార్తె



వాణిదేవి, మధు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ ప్రసాదరావు, ప్రిని స్పాల్ డాక్టర్.జి.కుమారస్వామి, యాక్టింట్ లెక్చరర్ గడ్డం ప్రశాంత్, ఆల్‌మండ్ అధినేత మధుసూదనరావు మేనల్లుడు నాని, దర్శకుడు కామేశ్వరరావు, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు కోదండ రామిరెడ్డి మాట్లాడుతూ, మధుసూదనరావుగారి వంటి మహానుభావుడి వద్ద తాను శిష్యరికం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నేను చదువు మానేసి సినిమా పిచ్చితో మద్రాసు వెళ్లానని, అపుడు పి.చంద్రశేఖరరెడ్డిగారు మధుసూదనరావుగారి వద్ద అసోసియేట్‌గా పనిచేసేవారన్నారు. ఆయన ద్వారా గురువుగారిని కలిసే భాగ్యం, ఆయన వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసే అదృష్టం దక్కాయన్నారు. నా చేతి రాత నచ్చటంతో ఆయన నా తల రాత మార్చేశారన్నారు.. ఇపుడు ఆయన మహానుభావుడి శతజయంతి అంటే చాలా సంతోషంగా ఉందని మనిషిగా ఆయన మన ముందు లేకపోయినా దర్శకుడిగా ఆయన ప్రతిభ మరికొన్ని వందల ఏళ్లు బతికే ఉంటుందన్నారు. మధుసూదనరావు కుమార్తె వాణిదేవి మాట్లాడుతూ, నాన్నగారి శతజయతి సందర్భంగా ఆయన భావాలు కొంతవరకైనా జనాల్లోకి తీసుకెళితే బాగుంటుందని భావించామని అన్నారు. మీడియా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరవ్వాల్సిందిగా కోరతున్నామని, సినీ పరిశ్రమకు మొత్తానికి ఇదే మా ఆహ్వానం అన్నారు. కార్యక్రమంలో మధుసూదనరావు మేనల్లుడు నాని, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కుమారస్వామి తదితరులుమాట్లాడారు.. ఈసందర్భంగా మధు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులకు దర్శకుడు కోదండ రామిరెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు.

## ఎన్టీఆర్ నేషనల్ లెజెండరీ అవార్డులు

ఫిలిం అండ్ టెలివిజన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దివంగత ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల ముగింపుని పురస్కరించుకుని తెలుగు సినిమా వేదిక సౌజన్యంతో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్‌కర్టెర్ రైజర్ తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆవిష్కరించారు.. మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నటుడు మనసైతం' వ్యవస్థాపకుడు కాదంబరి కిరణ్ అతిథిగా పాల్గొన్నారు. ఎఫ్‌టిసిసి అధ్యక్షుడు చైతన్య జంగా, తెలుగు సినిమా వేదిక




అధ్యక్షుడు వీస్ వర్మ పాలకపాటి, అవార్డుల కమిటీ సభ్యులు విశ్వనాథ్, రాంచంద్, నాగార్జునరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణకు గ్లోబల్ మోడల్ అవార్డు విన్నర్ ఐశ్వర్యరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎన్టీఆర్ శతజయంతి ముగింపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనుండటం పట్ల మంత్రి తలసాని హర్షం వ్యక్తం చేశారు. ఎనిమిది రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన ఈ సినీ సామాజిక పురస్కార సంబర ఈనెల 28న ప్రసాద్ ల్యాబ్స్ ఆడిటోరియంలో జరగనుంది.. సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొననున్నారని జంగా, వీస్ రమ్మ పాలకపాటి తెలిపారు.

## దేశభక్తితో కూడి యాక్షన్ ఎంటర్‌టైనర్

నిఖిల్ సిద్ధార్థ్ రా ఏజెంట్‌గా నటిస్తున్న చిత్రం 'స్పై'.. గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి నిర్మిస్తున్నారు. సుభాష్‌చంద్రబోస్ జీవిత రహస్యాలపై ఈచిత్రం ఉంటుందని ముందే చెప్పారు. అందుకే తాజాగా న్యూఢిల్లీలోని చంద్రబోస్ విగ్రహం కర్తవ్య పథ్ వద్ద ఈచిత్రం టీజర్‌ను విడుదల



చేశారు.. కాగా ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చేసరికి 3మిలియన్ వ్యూస్‌కు చేరుకోవటంతో చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.. అందుకే మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడింది యూనిట్.. నిఖిల్ మాట్లాడుతూ, ఎన్ని హిట్లు ఇచ్చినా ప్రతి సినిమా కొత్త ప్రయత్నమే అన్నారు. స్పై మూవీకి హీరో కథే అన్నారు. ఈ మధ్య ప్రజలు ఇష్టపేడది మంచి కథనేఅన్నారు.. హీరో, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నా కథ అనే సోల్ లేకపోతే బ్లాక్ బస్టర్ అవ్వదు అన్నారు. ఇలాంటి కథను రాజశేఖర్‌రెడ్డిగారు ఇచ్చారన్నారు.. సుభాష్ చంద్రబోస్‌గారి గురించి చాలా విషయాలు మనకు తెలియవు అని,, ఆయన స్థాపించిన ఆజాద్‌హింద్‌ఫౌజ్ దాని పనులుచాలా మందికి తెలియవు అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు దేశానికి తెలియజేయాల్సిన పాయింట్ ఇందులో ఉందన్నారు.. చిత్ర దర్శకుడు , ఎడిటర్ గ్యారీ బిహెచ్ మాట్లాడుతూ, ఈసినిమాకు మొదటి తనను ఎడిటర్‌గా తీసుకున్నారని, ఆతర్వాత ఏమైందో కానీ నువ్వే డైరెక్టర్ అన్నారన్నారు. నా దర్శకత్వంలో తొలి చిత్రం నిఖిల్‌తో చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఆయనతోపనిచేయటం చాలా గొప్పగా ఉందన్నారు. సాన్య, ఐశ్వర్య,లీడ్ రోల్స్ చేశారని అన్నారు. జూన్ 29న సినిమాతో మీకు ముందుకు రాబోతున్నామని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, మరో సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్, సినిమాటో గ్రాఫర్ వంశీ పచ్చిపులుసు, ఫైట్ మాస్టర్ బాబీ, మాస్టర్ రాబిన్ సుబ్బు, నితిన్ మెహతా, నిర్మాత చరణ్‌తేజ్ ఉప్పలపాటి, నటి సాన్యఠాకూర్, ఐశ్వర్య మీనన్, మాటల రచయిత అనిరుధ్ కృష్ణమూర్తి, అభినవ్ గోమటం మాట్లాడారు.

## దీపావళికి 'జిగర్ తండా డబుల్ ఎక్స్'

రాఘవ లారెన్స్, ఎస్‌జె సూర్య ప్రధానపాత్రల్లో నటిస్తున్న యాక్షన్ డ్రామా 'జిగర్ తండా డబుల్ ఎక్స్' దీపావళికి రిలీజ్ కానుంది. ఈచిత్రాన్ని తమిళ, తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఈ కార్తికేయన్ నిర్మిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లోనే ఈసినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. అప్పటి నుంచి శరవేగంగా చిత్రీకరణ పూర్తిచేసుకుంటోంది.. 2014లో విడుదలైన బ్లాక్‌బస్టర్ జిగర్ తండా చిత్రానికి ఇది సీక్వెల్... మూవీ అనౌన్స్‌మెంట్ వచ్చిన రోజు నుంచి ఈసినిమాపై మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ మాట్లాడుతూ, జిగర్ తండా డబుల్స్ ఎక్స్ చిత్రాన్ని ఈఏడాది దీపావళి సందర్భంగా విడుదలచేయనుండటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం కూడ బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందని భావిస్తున్నానని అన్నారు.



# అవహేళన ఎదుర్కొంటూ..ముందుకు



మణిపూర్‌లో జరిగిన 59వ ఫెమినా మిస్ ఇండియా పోటీలో ఆ రాష్ట్రానికి చెందిన స్టెలా లువాంగ్ గూర్చి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. చిన్నప్పుడే మూర్ఛ వ్యాధి బారిన పడిన ఆమె అందగత్తె కావాలని కలలుకంది. వాటిని సాకారం చేసుకోవడానికి శక్తివంచన లేకుండా శ్రమించింది. ఇటీవలే జరిగిన అందాల పోటీల్లో రెండవ రన్నరప్‌గా నిలిచింది స్టెలా. నటిగా, యాంకర్గా, రైటర్‌గా కూడా రాణిస్తోంది. ఈ క్రమంలో ఆమె గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం..

వారి నుంచి అవహేళనలు ఎదురయ్యాయి...

స్టెలా తల్లిదండ్రులు రతన్, ఆశలత, వీరికి ఎనిమిది మంది సంతానం. వారిలో స్టెలా ఆరో అమ్మాయి. వీరిది మణిపూర్‌లోని ఓ మారుమూల ప్రాంతం. స్టెలా బాల్యం ఎనిమిదేళ్ల వరకు సాఫీగానే సాగింది. ఆ తర్వాత ఆమెకు అనుకోని సమస్య వచ్చింది. దీని గురించి మాట్లాడుతూ 'నాకు ఎనిమిదేళ్ల వయసులో మూర్ఛ వ్యాధి వచ్చింది. ఒత్తిడి, ఆందోళన వల్ల ఈ సమస్య వచ్చింది. ఆ సమయంలో స్నేహితులు, టీచర్ల నుంచి మద్దతు లభించక పోగా, వారి నుంచి అవహేళనలు ఎదురయ్యాయి. దాంతో దాదాపు రెండు సంవత్సరాల పాటు పాఠశాలకు దూరమయ్యాను. ఆ సమయంలో నేను ఒంటరిదాన్ననే భావన కలిగేది. దానివల్ల నాలో ఆందోళన మరింత పెరిగేది. అప్పుడు నా తల్లిదండ్రులు ఎంతో తోడ్పాటు అందించారు. అమ్మ ఎక్కువ సమయం నన్ను కనిపెట్టుకునే ఉండేది. దాంతో నాలో క్రమంగా ధైర్యం పెరిగింది. ఆ తర్వాత నా మనసులోని భావాలను పేపర్‌పై రాయడం మొదలుపెట్టా. అది నాకు ఎంతో ధైర్యానిచ్చింది. ఆ తర్వాత యోగా, డ్యాన్స్ తరగతులకు వెళ్లాను. డాక్టర్ల దగ్గర పలు థెరపీలు తీసుకున్నాను. ఈ జాగ్రత్తలు పాటించడంతో రెండు సంవత్సరాల్లో ఈ సమస్య నుంచి బయటపడగలిగాను అని చెప్పుకొచ్చింది సుందరి.

**చదువులోనూ మేటి..** సాధారణంగా ఆరోగ్య సమస్యలుంటే చదువు కొనసాగించడం కష్టం. ఈ క్రమంలో స్టెలా రెండేళ్ల పాటు స్కూల్‌కు దూరమైంది. కానీ, చదవాలనే దృఢ సంకల్పం ఉంటే దేన్నైనా సాధించవచ్చని తను



నిరూపించింది. స్టెలా ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ పూర్తి చేసింది. మరోవైపు మోడల్గా, టెలివిజన్ యాంకర్‌గా రాణిస్తోంది. స్టెలాకు మాజీ ప్రపంచ సుందరి ప్రియాంకా చోప్రా అంటే చాలా ఇష్టం ఆమెను స్ఫూర్తిగా తీసుకునే అందాల పోటీల్లో పాల్గొనాలని కలలు కంది. వాటిని సాకారం చేసుకోవడానికి యాంకరింగ్, మోడలింగ్ రంగాల్లో ప్రవేశించింది.

**కలను సాకారం చేసుకున్న వేళ..** అందాల పోటీల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో 14 ఏళ్ల వయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది స్టెలా. అలా 2016లో మొదటిసారి 'మిస్ మణిపూర్ పోటీలలో పాల్గొనడానికి దరఖాస్తు చేసుకుంది. కానీ, సాంకేతిక కారణాల వల్ల ఆమె అర్హత సాధించలేక పోయింది. హార్డ్‌వర్క్, స్వీయనమ్మకం ఉంటే దేన్నైనా సాధించవచ్చని బలంగా నమ్మే స్టెలా.. తిరిగి మరోసారి ప్రయత్నించింది. అలా 2017లో ఏకంగా మిస్ మణిపూర్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత మిస్ ఇండియా టైటిల్ కోసం రెండు సార్లు అడిషన్స్‌కు వెళ్లినా ఎంపిక కాలేకపోయింది. కానీ తన ప్రయత్నాన్ని మాత్రం ఆపలేదు. అలా ఈ సంవత్సరం మరోసారి 'మిస్ మణిపూర్ టైటిల్ గెలుచుకొని 'ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో అడుగు పెట్టింది. ఈ పోటీల్లో రెండు రన్నరప్ గదా నిల వడంతోపాటు 'మిస్ గ్లామరస్ లుక్, 'మిస్ స్టైల్ ఐకాన్ టైటిళ్లను కూడా సొంతం చేసుకుంది.

**సామాజిక సేవలోనూ...** మూర్ఛ వ్యాధితో బాధపడిన సమయంలో తనకెదురైన అవహేళన ఇతర చిన్నారులకు ఎదురుకాకూడదని ఆశించింది స్టెలా. ఈ క్రమంలో లింగ సమానత్వం, పిల్లలకు అనుకూలమైన విద్యావ్యవస్థ వంటి అంశాలపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే లింగ సమానత్వంపై తీసిన చిత్రంలో కూడా పాలుపంచుకుంది. ❑

# మెనోపాజ్‌లో క్యారెట్..



**క్యారెట్లు నారింజ రంగులో అందంగా కనిపించడమే ఆరోగ్యానికెంతో మంచిది. వాటివల్ల ఎన్ని లాభాలున్నాయో తెలుసుకుందాం..**

- క్యారెట్‌లో ఎసికెబి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియంలు ఉన్నందున ఇది మంచి పోషకాహారం.
- నెలసరి సక్రమంగా రాకపోవడం, రక్తం ఎక్కువ పోవడం లాంటి సమస్యలను నివారిస్తాయి. మెనోపాజ్ దశలో ఒంట్లోంచి వేడి ఆవిర్లు రావడం, మూడ్స్ మారిపోవడం కద్దు. అలాంటప్పుడు రోజూ ఒక క్యారెట్ తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది.
- గర్భిణిగా ఉన్నప్పుడు, శిశువు పుట్టాక క్యారెట్లు తినడం వల్ల పాలు పడతాయి.
- అమ్మాయిలు ఎక్కువగా బాధపడే అంశాల్లో జుట్టు రాలిపోవడం ఒకటి. క్యారెట్లు తినడం వల్ల జుట్టు రాలదు. బాగా పెరుగుతుంది. చర్మానికి నిగారింపు వస్తుంది. ముడతలు రానీయవు కనుక వయసు మీదపడినట్లు అనిపించదు.
- ఆకలిని పెంచుతాయి. గుండెకు మంచిది. హైబీపిని తగ్గిసాయి. టైప్-2 డయాబెటిస్‌ను తగ్గిస్తాయి. మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు నయమౌతాయి. కేన్సర్ కారకాలను నియంత్రిస్తాయి.
- ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిలో కొవ్వు ఉండదు. కెలోరీలు తక్కువ కనుక ఊబకాయం రాదు. బరువు తగ్గాలనుకునే వారికి ఇవెంతో ఉపకరిస్తాయి.
- పిల్లలకు మంచి పోషకాహారాన్ని అందించాలనుకునే తల్లులు ఏదో రూపంలో చిన్నారుల చేత క్యారెట్ తినిపిస్తారు.
- మనకు ఎక్కువగా అందుబాటులో ఉండేది ఆరెంజ్ రంగు కారెట్లు. కొన్ని ప్రాంతాల్లో ఇతర రంగులూ దొరుకుతాయి. ఎర్రటివి శరీరంలో చేరిన మలినాలను బయటకు పంపితే, ఊదారంగు వావు, ఊబకాయ నివారణకు దోహదం చేస్తాయి. ముల్లంగికి మల్లే తెల్లగా ఉండే క్యారెట్ల పీచు అధికంగా ఉన్నందున జీర్ణప్రక్రియకు మరీ మంచిది.
- క్యారెట్ జ్యూస్ తాగొచ్చు. ముక్కలు లేదా తురుము తినొచ్చు. ❑

# వేడుకల వేళ.. మెరిసిపోండిలా !



**పెళ్లిళ్లు! ఎటు చూసినా వేడుకలు, పార్టీలే కనిపిస్తున్నప్పుడు మెరిసిపోవాలిగా మరి! అందుకు సాయపడేవే ఈ చిట్కాలు**

మీ చర్మ రంగుకు తగ్గ గ్లాసీ ఫౌండేషన్‌ను ఎంచుకోండి. ఇది చర్మానికి అంటిపెట్టుకొని ఉండటమే కాకుండా ముఖం నున్నగా కనిపించేలా చేస్తుంది. లేకపోతే మ్యాటే ఫౌండేషన్‌కు రెండు చుక్కల హైలైటర్‌ను కలిపినా సరిపోతుంది. తర్వాత కన్సీలర్ రావాలి. ఆపై పౌడర్‌ను రాసుకుంటే సరి. అన్ ఈవెన్ టోన్‌నీ సరిచేస్తుంది.

. ఒమిక్రాన్ ఉన్న కాలం. కాబట్టి, మాస్క్ తప్పనిసరి. దీంతో ఫోకస్ అంతా కళ్లమీదకే పోతుంది. కాబట్టి వీటిపై ఎక్కువ శ్రద్ధపెట్టాలి. కనుబొమ్మలను తప్పక హైలైట్ చేయాలి. కనురెప్పలకు వాటర్ ప్రైఫ్ మస్కారా ఎంచుకోవాలి. కళ్లపై కాస్త హైలైటర్ రాస్తే సరిపోతుంది. 'చెంపలకు లేత గులాబీ బ్లష్, పెదాలకు లిప్‌బామ్, ఆపై లిప్‌టింట్‌ను రాస్తే మాస్క్ తీసేది కాసేపే అయినా మీ లుక్ మాత్రం అదిరిపోతుంది. ❑

# రొయ్యల కిచిడీ



**కావలసినవి :** శుభ్రం చేసిన రొయ్యలు, కారం, ఉప్పు పట్టించిన రొయ్యలు - కప్పు, పసుపు - అరచెంచా, సాంబార్‌పొడి - చెంచా, పచ్చిమిర్చి తరుగు - చెంచా, అల్లం వెల్లుల్లి పేస్టు - చెంచా, ఉప్పు - తగినంత, కరివేపాకు రెబ్బలు - రెండు, టమాటో, బంగాళాదుంప-ఒక్కోటి చొప్పున, కొబ్బరి తురుము - రెండు చెంచాలు, ఉల్లిపాయలు - రెండు బియ్యం -రెండు కప్పులు, నానబెట్టన పెసరపప్పు -టేబుల్ స్పూను, మినపప్పు-టేబుల్‌స్పూను (నానబెట్టుకోవాలి), నెయ్యి - రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం :** కుక్కర్‌ని పొయ్యిమీద పెట్టి నెయ్యి వేయాలి. అది కరిగాక ఉల్లిపాయముక్కలు వేయించాలి. అవి వేగాక పచ్చిమిర్చి గరుగూ, అల్లం వెల్లుల్లి ముద్ద, టొమటో ముక్కలూ, కరివేపాకు రెబ్బలూ, కొబ్బరితురుమూ, బంగాళాదుంప ముక్కలూ, రొయ్యలు వేయాలి. రొయ్యలు కొద్దిగా వేగాయనుకున్నాక కడిగిన బియ్యం, పెసరపప్పు, మినపప్పు, తగినంత ఉప్పు, పసుపూ, సాంబార్‌పొడి, నాలుగున్నర కప్పుల నీళ్లుపోసి మూత పెట్టేయాలి. మూడు కూతలు వచ్చాక దింపేస్తే చాలు. ❑

# ఏ సమయానికి ఏది మంచిది ?

**పాలు, పెరుగు, అరటిపండ్లు.. ఇవన్నీ ఆరోగ్యానికి మంచివే. కానీ ఏ వేళలో ఏది తినాలో తెలియపోతే మాత్రం మంచికన్నా హానే ఎక్కువగా జరుగుతుందట..**



**ఆపిల్:** ఈ పండ్లలోని పెక్టిన్ రక్తంలోని చక్కెర స్థాయుల్ని నియంత్రించి.. కొలెస్ట్రాల్‌ని అదుపులో ఉంచుతుంది. పెక్టిన్ అరగడానికి చాలా సమయం పడుతుంది. అందుకే ఆపిల్‌ని పొద్దున, మధ్యాహ్నం తినాలి కానీ రాత్రిపూట వద్దు.



**అరటిపండ్లు :** పొటాషియం పుష్కలంగా ఉండే అరటిపండ్లని చాలామంది తెలియక రాత్రిపూట తింటూ ఉంటారు. అలా తినడం వల్ల అజీర్తితోపాటు మ్యూకస్ చేరడానికి కారణం అవుతాయి. వీటిని వ్యాయామాలు చేయడానికి ముందు తింటే కావాల్సిన శక్తి అంది. శరీరం చురుగ్గా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం భోజనం తర్వాత తిన్నా మంచిదే. రాత్రి భోజనం తర్వాత మాత్రం వద్దు.



**అన్నం :** కొంతమంది రాత్రిపూట అన్నం తినకపోతే నిద్రపట్టదు. కానీ అన్నం బరువు పెరగడానికి కారణం అవుతుంది. అందుకే రాత్రిపూట అన్నం తినేవాళ్లు వీలైనంత త్వరగా తినడం అది కూడా తక్కువ తినడం మంచిది.



**పాలు :** వీటిని ఉదయం పూట కన్నా.. రాత్రి నిద్రించే ముందు తాగడం వల్ల ఎక్కువ ఫలితాలు ఉంటాయట. మంచి నిద్ర పట్టి మరుసటి రోజుకి శరీరం చురుగ్గా ఉంటుంది. శరీరానికి అందాల్సిన క్యాల్షియం అందుతుంది.

**చికెన్ :** మాంసాహారం.. ఏదైనా సరే అరగడానికి ఆరుగంటల సమయం పడుతుంది. అందుకే దీన్ని రాత్రిపూట తినకపోవడమే మంచిది. ఒకవేళతినాలనుకుంటే గ్రిల్ లేదా బేక్ చేసిన చికెన్ మంచిది. ❑

# అతి మొహమాటం వద్దు..

మీకు తెలియకుండానే మిమ్మల్ని అతిగా పొగిడేసి నువ్వు మాత్రమే నాకీ పని చేసి పెట్టగలవని అనేవారూ ఉండరు. అలాంటప్పుడు పాపం నిజమే కావొచ్చు అని ఒప్పేసుకుంటాము. అది మనకి తలకి మించిన భారం అవుతుంది. చచ్చీచెడి ఒకసారి పూర్తి చేస్తాం. పదేపదే ఇలాంటివే జరిగితే మాత్రం సున్నితంగా నేను చెయ్యలేనని చెప్పేయండి.



1. బంధువులో, స్నేహితులో ఇంటికి వచ్చినప్పుడు నాకు అది తినాలనుంది. ఇది కావాలి. అనే గొంతెమ్మ కోరికలు సహజమే మీకు చేయటం రానివైనా, ఆ పని కోసం ఎక్కువగా కష్టపడాల్సొచ్చినా కూడా మొహమాటంతో చేస్తానని ఒప్పేసుకుంటాం. దాని కోసం బోలెడు శ్రమ పడి నాన హైరానా పడాల్సొస్తుంది. ఎవరైనా పని చెప్పగానే మన శక్తి సామర్థ్యాలేంటో అంచనా వేసుకోవాలి. ఆ తర్వాత వారికి అర్థమయ్యేలా దాన్ని వివరించాలి. నేను ఇప్పుడు దీనికి సమయం కేటాయించలేను. ఏమనుకోవద్దు అనే మాటలతో సానుకూలంగా తప్పించుకుంటే ఇద్దరికీ మంచిది. ❑

# అడుగులేసినా చాలు !

**వ్యాయామం చేస్తున్నారా? అంటే మనలో చాలామంది సమాధానం.. 'ఇంటి పని, వంట పని, ఆఫీసు.. ఇక టైమెక్కడ?' అని. కానీ ఏకబిగిన కాకపోయినా రోజులో వీలున్నప్పుడల్లా కొంత సమయం కేటాయించినా, కొన్ని అడుగులు నడిచినా చాలంటున్నారు నిపుణులు.**



వారంలో కనీసం 150 నిమిషాలకు తక్కువ కాకుండా రోజూ అరగంట వ్యాయామానికి కేటాయించాలంటున్నారు నిపుణులు. ఈ నియమం పాటిస్తే పక్షవాతం, గుండె పోటు, టైప్-2 డయాబెటిస్‌ల తోపాటు కొన్ని రకాల క్యాన్సర్‌ల నుంచీ దూరంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు లెత్తడం, పరుగు లాంటి కఠిన వ్యాయామాలకు సమయం లేదనుకుంటే కాస్త మధ్యమస్థాయిని చేసినా మేలేనట. అంటే శ్వాస తీసుకునే, గుండె కొట్టుకునే రేటుని పెంచాలన్నమాట. వ్యాయామం కోసం నడుస్తున్నారనుకుంటే అది రన్నింగ్‌లా కాకుండా, మెల్లగానూ కాకుండా మధ్యస్థంగా ఉండాలన్న మాట. రోజులో 10-15 సార్లు రెండు మూడు నిమిషాల చొప్పున వ్యాయామం చేసినా మంచిదేనన్నది నిపుణుల మాట. ఇలా విడిగా చేసినా, ఒకేసారి 30 నిమిషాలు చేసినా ఫలితాలు ఒకేలా ఉంటాయట. 2-3 నిమిషాలు వేగంగా నడవడం, మెట్లు ఎక్కడం, షాపింగ్ చేసినప్పుడు సంచులు మోయడం.. ఇవన్నీ వ్యాయామానికి చక్కటి ప్రత్యామ్నాయాలంటున్నారు. 2.30 నిమిషాల వ్యాయామానికి బదులు.. 60 ఏళ్లలోపు వారు రోజుకి 8-10 వేల అడుగులు, 60 దాటిన వాళ్లు 6-8 వేల అడుగులు నడిచినా సమానమైన ప్రయోజనాలుంటాయట. కాబట్టి వ్యాయామానికి సమయం లేదనే మాట మర్చిపోయి, వీటిలో ఏదోక మార్గాన్ని ఎంచుకోండి. ❑

# పిల్లల ఎదుగుదలలో..

**కొంత మంది పిల్లలు ఉత్సాహం, చురుకుదనంతో ఉంటారు. కొంతమంది పిల్లలు మాత్రం తరచూ అనారోగ్యంగా, పీలగా కనిపిస్తారు. పిల్లలకు ఆహారంలో పోషక విలువలు తగ్గితే, అది వారి ఎదుగుదలను ప్రభావితం చేస్తుందంటున్నారు నిపుణులు. ఎలాంటి ఆహారాన్ని అందించాలో సూచిస్తున్నారు.**

**ప్రొటీన్లు..** పిల్లల్లో ఎదుగుదల, జీవ క్రియలుసక్రమంగా జరగడంలో ప్రొటీన్లు ముఖ్యపాత్ర వహిస్తాయి. కణ విభజన, కొత్త కణాలు తయారీ, కండరాల్లో బలం, వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే ఇవి ఆహారంలో ఉండాలి. చర్మం, ఎముకలు, గోళ్ల ఆరోగ్యంలోప్రొటీన్లదే ప్రాముఖ్యం. చిక్కుడు, శనగలు, ఆకుకూరలు, గింజధాన్యాలు, విత్తనాలు, గోధుమ, బ్రౌన్‌రైస్, మొలకెత్తిన గింజలు, కూరగాయలు, మొక్కజొన్న, బంగాళాదుంప, బ్రకోలీ, గుడ్డు మంచిది. వీటితోపాటు పాల ఉత్పత్తులూ తప్పనిసరి.

**కార్బొహైడ్రేట్లు..** ఎక్కువ శాతం పీచు ఉండే కూరగాయలు, పండ్ల ద్వారా అందుతాయి. ఓట్స్, బ్రౌన్ రైస్, బంగాళాదుంపలు, తాజా పండ్లు, చిలగడదుంప, గుమ్మడికాయ వంటివి ఆహారంలో ఉండాలి. ఎదిగే చిన్నారులకు కొవ్వు అత్యవసరం. ఆలివ్, అవకాడో, కొబ్బరి నూనెలతో పాటు పచ్చికొబ్బరి, కొబ్బరిపాలు వంటివి పిల్లలకు ఇస్తే మంచిది.

**పీచు..** జీర్ణవ్యవస్థను మెరుగు పరచడంలో ప్రముఖపాత్ర వహిస్తుంది. క్యారెట్, బీట్‌రూట్, బ్రకోలీ, చిలకడ దుంప, ఆకుకూరలతో పాటు రాజ్మా, చిక్కుడు, శనగ గింజలు, ఓట్స్, విత్తనాలు, మొలకల్లో పీచు ఉంటుంది. అరటి, స్ట్రాబెర్రీ, అవకాడో, యాపిల్ వంటి పండ్లు తీసుకున్నా ఆహారాన్ని జీర్ణం చేయడమే కాదు, తిరిగి ఆకలి వేసేలా చేస్తాయి.



**విటమిన్లు..** ఎముకల ఎదుగుదలకు కాల్షియం తప్పనిసరి. ఆకుకూరలు, బాదం, చిరు విత్తనాలు, నువ్వులు వంటివి ఇవ్వాలి. అలాగే ఐరన్ రక్తాన్ని ఆరోగ్యంగా ఉంచి, ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను అవయవాలన్నింటికీ సక్రమంగా చేరేలా చేస్తుంది. గుమ్మడి, బాదం, జీడిపప్పు, ఆకు కూరలు, ఓట్స్, ఎండుద్రాక్ష వంటివి మంచివి. ఎసిడి, ఇకె విటమిన్లుండే ఆహారం వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్లవారీ వచ్చే పండ్లను తినిపిస్తే ఆరోగ్యం మీ చిన్నారుల సొంతమవుతుంది. ❑

# భవసాగరాన్ని దాటించు..

**ఆశా,** మోహాలనే రెండు చేతులతో భవ సాగరాన్ని దాటడానికి ప్రయత్నిస్తూ అష్టకష్టాల పాలవుతున్నాం. కానీ భగవన్నామమనే నావను ఆశ్రయించిన సులభంగా తరించవచ్చు అనే వివేకం మనలో ఉదయించకపోవటం వల్ల భవసాగరంలో మునిగిపోతున్నాం. ఒకసారి ఓ వ్యక్తి, విభీషణుడి వద్దకు వచ్చి నేను లంకా నగరం నుంచి భారత దేశానికి వెళ్లాలనుకుంటున్నాను. సముద్రం దాటటానికి ఏదైనా ఉపాయం చూపండీ అంటే, అప్పుడు విభీషణుడు అతని అంగవస్త్రానికి చివర ఒక వస్తును ముడివేసి, అతనితో ఇప్పుడు నీవు నిశ్చింతగా సముద్రం మీద నడుచుకుంటూ వెళ్లిపోవచ్చు. కాని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ముడిని విప్పి చూడవద్దు అని హెచ్చరించాడు. ఆ వ్యక్తి విభీషణుడి మాటపై విస్వాసం ఉంచి సముద్రంపై నడక ప్రారంభించాడు. నేలమీద నడిచినంత సులభంగా నడిచి వెళుతున్నాడు. అలాకొంత దూరం వెళ్లాక అంగవస్త్రం చివర ఏమి కట్టాడో తెలుసుకోవాలనే కుతూహలంతో ముడివిప్పి చేశాడు. ఆకు మీద 'శ్రీరామ' అని రాసిఉంది. దానిని చూసిన వెంటనే 'ఓహో! ఇంతేనా!' అని అనుకున్నాడు. అలా అనుకున్న మరుక్షణం అతను నీటిలో మునిగి పోయాడు. భగవన్నామంపై విశ్వాసం ఉంటే సాగరంలో నావపై ప్రయాణించినంత సునాయాసంగా భవసాగరాన్ని దాటవచ్చు అదే పై సారంశం. భగవన్నామాన్ని భజించమంటూ 'సర్వదా సర్వభావేన నిశ్చింతైః భగవానేవ భజనీయ ః ఓ మానవులారా భగవంతుని పట్ల విశ్వాసాన్ని సడలనీయకుండా చింతలన్నీ వీడి ఆయనను భజించండి. అని హితువు పలికారు. భగవంతుని పట్ల సంపూర్ణ విశ్వాసం కలిగినప్పుడు అనన్య ప్రేమ జనిస్తుంది. అప్పుడు భగవంతుని స్మరించకుండా ఒక్క క్షణమైన ఉండలేం. అలాంటి స్థితి ఎలా లభిస్తుంది. అంటే 'అఖండ భక్తి ద్వారా అనన్యభక్తి సిద్దిస్తుంది'. అని నారదమహర్షి వివరించారు. భగవన్నామస్మరణను భంగం కలిగించు వాటిని వదిలి నిరంతరం భగవంతుని స్మరించుట అనన్యభక్తి లక్షణం అలాంటి స్థితి పొందిన ఒకాకి కథను శ్రీ రామకృష్ణులు ఇలా ఓసారి శ్రీ రామలక్ష్మణులు పంపానది తీరాన నడుస్తూ వెళుతున్నారు. అప్పుడు లక్ష్మణుని దృష్టి ఓ కాకిమీద పడింది. ఆ కాకి దాహం తీర్చుకోవటానికి నది దగ్గరకు వెళ్లి నీటిని తాగకుండా తిరిగి వస్తుంది. ఆ కాకి మళ్లీ మళ్లీ అలాగే చేస్తుంది. ఆ కాకి వింత చర్యను చూసి లక్ష్మణుడు 'అన్నయ్యా! అదేమిటి ఆ కాకి దాహం తీర్చుకోడానికి నది దగ్గరకు వెళుతోంది. కానీ నీటిని తాగకుండా వెనుకకు వస్తుంది? అని రామున్ని అడిగాడు అప్పుడు శ్రీరాముడు 'లక్ష్మణా! ఆ కాకి రేయింబవళ్లు రామ నామాన్ని జపిస్తుంది. నీళ్ల తాగుతున్నప్పుడు రామ నామ జపం ఎక్కడ ఆగి పోతుందోనని దాని భయం అని కాకి అనన్యభక్తి గురించి వివరించాడు. ❑

ఆధ్యాత్మికం

# అభిషేక్‌కు చెప్పి మరీ సిక్స్‌కొట్టా!

## ఐపిఎల్‌లో సెంచరీ హీరో శుభ్‌మన్‌గిల్



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్‌తోజరిగిన మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ 58 బంతుల్లో 13 ఫోర్లుసిక్స్‌లో 101 పరుగులుచేసాడు. సెంచరీ నమోదుచేసిన గిల్‌కుఐపిఎల్‌లో ఇదే తొలిశతకం. తన సెంచరీతో గుజరాత్ విజయంలో కీలకపాత్రపోషించిన గిల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు.అవార్డు అందుకున్న సమయంలో తన ఇన్నింగ్స్‌పై గిల్ కొన్ని కామెంట్స్‌చేసాడు. ఎస్సార్‌హెచ్ టీమ్‌తో మ్యాచ్ ఆడితే తనకు పూనకాలు వస్తాయన్నాడు. సన్‌రైజర్స్‌తోనే ఐపిఎల్ అరంగేట్రం చేసిన తాను ఇపుడు సెంచరీకూడా అందుకున్నట్లు తెలిపాడు. భవిష్యత్తులో మరిన్ని సెంచరీలుచేస్తానన్నాడు. అభిషేక్‌శర్మ బౌలింగ్‌లోకొట్టిన సిక్స్ హ్యాపీ అనిపించింది. ఎందుకంటే ఆతనికి ముందే చెప్పాను. నువ్వు బౌలింగ్‌చేస్తే సిక్స్‌కొడతానని చెప్పినట్లే సిక్స్ కొట్టాను. దేశవాళీ క్రికెట్‌లో అభిషేక్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ పంజాబ్‌కుఓపెనర్లుగా ఉంటారు. ఈ చనువుతోనే గిల్ ఈ వ్యాఖ్యలుచేసాడు. తనకు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ ఆరాధ్య క్రికెటర్లని చెప్పినగిల్ వారివల్లనే తానుక్రికెటర్ అయ్యానన్నాడు. తనకు క్రికెట్ అర్థమైనప్పటినుంచి కోహ్లీ నాకు హీరో అన్నాడు. ఆటపై ఆతడికి ఉన్న పిచ్చి, అంకితభావం, ఎనర్జీ నన్ను చాలా ప్రోత్సహించాయన్నాడు. ఆటపై ఎంతో మక్కువచూపేలా చేసాయని శుభ్‌మన్‌గిల్‌చెప్పాడు.



## అర్జున్ టెండూల్కర్‌కు కుక్కకాటు

**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ ప్లేయర్ సచిన్‌తనయుడు అర్జున్ టెండూల్కర్‌ను కుక్కకరిచిందని తెలిపాడు. లక్నోసూపర్‌ఝెయింట్స్ ఒచుకున్న ఒక విడియోలోనే ఈ ఆసక్తికర సమాచారం వెల్లడి అయింది. యుధ్వీర్‌సింగ్; మోసిన్‌ఖాన్‌తో మాట్లాడుతూ అర్జున్ టెండూల్కర్ తనను కుక్కకరిచిన విషయం బయటపెట్టాడు. ఎలా ఉన్నావ్ అని యుద్వీర్‌సింగ్ అడగ్గా కుక్కకరిచిందని అర్జున్ వెల్లడించాడు.
దీనితో ఒక్కసారిగా షాక్ అయిన యుధ్వీర్ ఎప్పుడు అని అడిగాడు.
ఒకరోజు ముందు అని అర్జున్ టెండూల్కర్ బదులిచ్చాడు. ఈ విడియో ఇపుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనితో ఆతని ఫ్యాన్స్ గెట్‌వెల్‌సూన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.
కాగ ఆముంబయి ఇండియన్స్ మ్యాచ్‌తో ఈఐపిఎల్‌లో మంచి ఫామ్‌లోకి రావాలని అర్జున్ తహతహలాడుతున్నాడు. కొన్ని మ్యాచ్‌ల్లో అరంగేట్రంచేసినా ఫామ్‌లో మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతో ఉంది.

## ఆరెంజ్ ఆర్మీ పతనానికి ఆ మూడే కారణం!



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్ ఆరెంజ్ ఆర్మీకి కలిసిరాలేదు. జట్టుసభ్యులు మారినా, కెప్టెన్‌ను మార్చినా, కోట్లఖర్చుతో స్టార్ బ్యాటర్లను కొనుగోలుచేసినా జట్టుతీరు మారలేదు. రెండుసీజన్ల మాదిరిగానే పేలవమైన ప్రదర్శనతో కనీసం ప్లే ఆఫ్స్‌చేరకుండానే నిష్క్రమించింది. 12 మ్యాచుల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో తొమ్మిదోస్థానంలో నిలిచింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా సన్‌రైజర్స్‌కు మేలు లేదు. వేలంలో స్టార్ ఆటగాళ్లను కొనుగోలుచేసి కోచ్, కెప్టెన్లను మార్చినా ఒక్కడే పదిమ్యాచ్‌ల్లో 12 వికెట్లుతీసాడు.
సులువుగా గెలిచే మ్యాచ్‌ల్లోకూడా ఓడిపోయారు. ఢిల్లీకేపిటల్స్, లక్నోసూపర్‌జెయింట్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో విజయం చివరినిమిషంలో వెనక్కుపోయింది. ఢిల్లీకేపిటల్స్‌తో 145పరుగుల స్వల్పలక్ష్యాన్ని కూడా ఛేదించలేకపోయింది. చేతిలో ఐదు వికెట్లు ఉన్నా చివరి 30 బంతుల్లో 30 పరుగులుచేయలేక ఓటమికి తలవంచింది. ఈమూడు మ్యాచ్‌లు గెలిచి ఉంటే సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచి ఉండేది.
ఆరెంజ్ ఆర్మీ దశమారలేదు. వికెట్‌కీపర్ హెన్రిచ్‌క్లాసెన్ మినహా జట్టులోని ఓవరసీస్ ఆటగాళ్లు విఫలం అయ్యారు. హ్యారిబ్రూక్ పేలవంగా ఆడాడు.
కెకెఆర్‌పై సెంచరీ మినహా ప్రతిమ్యాచ్‌లోను విఫలం అయ్యాడు. కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ కూడా మారలేదు. గ్లెన్‌ఫిలిప్స్ సైతం ఆకట్టుకోలేదు. ఈ వైఫల్యాలు హెన్రిచ్‌పై ఎఫెక్ట్‌చూపాయి. స్టార్ బ్యాటర్లు రాహుల్‌త్రిపాఠి, మయాంక్ అగర్వాల్‌లవైఫల్యం ఆరెంజ్ ఆర్మీ కొంపముంచింది. బౌలింగ్‌లోకూడా ఏమాత్రం మెరుగుపడలేదు. సాధారణంగానే కనిపించింది. భువనేశ్వర్ మినహా మార్కోజాన్సన్, నటరాజన్; ఉమ్రాన్ మాలిక్, ఫజల్‌హక్, ఫరూఖీలు దారుణంగా విఫలం అయ్యారు. మయాంక్ మార్కొండే

## గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్‌పై కోచ్ సీరియస్

**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్‌నెహ్రా ఎస్‌ఆర్‌హెచ్ మ్యాచ్‌లో జట్టు బ్యాటింగ్‌తీరుపైఆగ్రహం వ్యక్తంచేసాడు. మ్యాచ్లఓ గిల్‌సెంచరీచేసినా గుజరాత్ గెలిచినా నెహ్రా మొహంలో మాత్రం సంతోషం కనిపించలేదు. అందుకు కారణం గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ చివరిలో కుప్పకూలడమేనట. తొలి విన్నింగ్స్ అనంతరం కెప్టెన్ పాండ్యాతో ఆశిష్‌నెహ్రాడగౌట్‌లో నిలిచి సీరియస్‌గా చర్చించడం కనిపించింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వాస్తవానికి ఎస్సార్‌హెచ్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. సాహా డకౌట్ అయ్యాడు. ఈక్రమంలో గిల్ సాయికిషోర్‌లు వేగంగా ఆడుతో రెండో వికెట్‌కు 14 ఓవర్లలోనే 147 పరుగులు తెచ్చారు. వీరి దూకుడుచూసి గుజరాత్ స్కోరు సులువుగా 220 లేదా 240 మధ్య ముగుస్తుందని అంతా భావించారు. కానీ సీన్ రివర్స్ అయింది.సెంచరీకోసం గిల్ మెల్లగా ఆడటం, అదేసమయంలో చివరి ఆరువోర్లలో కేవలం 41పరుగులుమాత్రమేచేసి ఎనిమిది వికెట్లు నష్టపోయింది. అందులో నాలుగు వికెట్లు చివరి ఓవర్‌లో నష్టపోవడం గుజరాత్ వీక్‌నెస్ బయటపెట్టింది. ఇదే ఆశిష్‌నెహ్రా కోపానికి కారణం అయింది. గిల్‌సెంచరీచేసినఅ భినందించకపోవడం కెమేరాలకు చిక్కింది. సాయికిశోర్, పాండ్యాలు ఔట్ అయ్యాక గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్ దెబ్బతినడంపై నెహ్రా సీరియస్ అయ్యాడు. బ్యాటింగ్ విఫలంపై పాండ్యాతో చాలాసేపు చర్చించాడు. ప్లే ఆఫ్స్ చేరే క్రమంలో ప్రతి మ్యాచ్ మరీముఖ్యం. అందునా ఎస్‌ఆర్ హెచ్ ఎప్పుడు ఎలా ఆడుతుందో తెలియదు కాబట్టే నెహ్రా అంత ఆగ్రహానికి లోనయ్యాడు.

ఆట

## నాకిష్టమైన ఫుడ్ ఇక్కడ లేదు!

### రవిశాస్త్రితో గుజరాత్ బౌలర్ మహ్మద్‌షమీ



**న్యూఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ మరో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో చెలరేగింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 34పరుగుల తేడాతో గెలిచి ప్లే ఆఫ్స్‌లోకి వెళ్లిన తొలిజట్టుగా నిలతిచింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ సెచరీతో వీరవిహారంచేస్తే బంతితో షమీ నాలుగు వికెట్లు తీసి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. మ్యాచ్ అనంతరం ఎలాంటి డైట్ పాటిస్తావు అని కామెంటేటర్ రవిశాస్త్రి మాట్లాడితే దానికి షమీ సరదా సమాధానం ఇచ్చాడు.
నేను గుజరాత్‌లో ఉన్నానని,నాకిష్టమైన ఫుడ్ ఇక్కడ దొరడంలేదు. అయితేనేను గుజరాత్ వంటకాలను ఆస్వాదిస్తున్నట్లు చెప్పాడు. ఈమ్యాచ్‌లో షమీ నాలుగు వికెట్లు తీసిన మరో సీనియర్ బౌలర్ మోహిత్‌శర్మపై ప్రశంసలు కురిపించాడు. నేను నా బలాలపై దృష్టిపెడతాను. ఎప్పుడూ గుడ్ ఏరియాస్‌లో బంతులు సంధించేందుకే కృషిచేస్తానని రవిశాస్త్రికి చెప్పాడు. మిడిల్‌ఓవర్లలో మోహిత్‌శర్మలాంటిపేసర్ ఉండటంజట్టుకు ఎంతో కలిసివస్తోంది. ఆతడు తెలివిగా వైవిధ్యాన్ని జోడించి బంతులు వేస్తుంటాడని షమీ అన్నాడు. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌లోకి చేరడంతో గుజరాత్ తన తర్వాత మ్యాచ్‌లో పలువురు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి నివ్వనున్నట్లు సమాచారం. బెంగళూరు ఆర్సీబితో ఈనెల 21న గుజరాత్ తన చివరిలీగ్‌మ్యాచ్ జరగనుంది.

## ఐర్లాండ్‌తో సింగిల్‌మ్యాచ్‌కు లండన్ టీమ్!



**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరగనున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్‌కు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. జూన్ ఒనటిన లండన్ వేదికగా ఈ టెస్టుమ్యాచ్‌ప్రారంభం కానుంది. ఈ టెస్టుమ్యాచ్‌కు ఇంగ్లండ్ స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా దూరం అయ్యాడు. అదేవిధంగా కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడుతూ గాయపడ్డ ఆ జట్టు వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పూర్తి ఫిట్‌నెస్‌సాధించాడు. దీనితో ఆతడికి ఐర్లాండ్‌తో టెస్టు జట్టులో చోటుదక్కింది. మరోవైపు కాలిగాయం కారణంగా సుమారు ఏడాదినుంచి జట్టుకు దూరంగా ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టోకూడా ఈ టెస్టుతో మైదానంలోకి వస్తున్నాడు. ఇక టెస్టుల్లో ఇంగ్లండ్ వైస్ కెప్టెన్‌గా ఆలీపోప్‌ను సెలక్షన్‌కమిటీ నియమించింది. ఇక జట్టుపరంగా కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్, జేమ్‌స ఆండర్సన్, జోనాథన్ బెయిర్‌స్టో, స్టువర్ట్‌బ్రాడ్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలే, బెన్‌డకెట్, డాన్ లారెన్స్, జాక్‌లీచ్, ఆలీపోప్, మాథ్యూపాట్స్ ఆలిరాబిన్సన్, జోరూట్ క్రిస్‌వోక్స్, మార్క్‌వుడ్‌లు జట్టుసభ్యులుగా ఉన్నారు.

## విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 16:** చమురు మార్కెటింగ్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. పెట్రోలియం క్రూడాయిల్‌పై విధించే విండ్‌ఫాల్ పన్నును కేంద్రం రద్దు చేసింది. విడ్‌ఫాల్ టాక్స్ రద్దు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకారం ఈ సమాచారం అందింది. గత యేడాది జులైలో తొలిసారిగా ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ టాక్స్‌ను విధించింది. అప్పటి నుంచి ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై విండ్ ఫాల్ టాక్స్ లేదు. ప్రతి 15 రోజులకు చమురు ధరల హెచ్చుతగ్గుల ఆధారంగా, ప్రభుత్వం చమురుపై విండ్‌ఫాల్ పన్నును సమీక్షించి మారుస్తుంటుంది. మే 1న ప్రభుత్వం పెట్రోలియం క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ టాక్స్‌ను టన్నుకు రూ.4100కి తగ్గించింది. దీనిని డాలర్ రూపంలో టన్నుకు 50.14డాలర్లుగా ఉంచారు. ఏప్రిల్ 19న క్రూడాయిల్‌పై రూ.6400 లేవీ పెంచారు. ఏప్రిల్ 4న ప్రభుత్వం క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ పన్నును టన్నుకు రూ.3500 నుంచి పూర్తిగా తగ్గించింది. వాస్తవానికి ప్రైవేట్ రిఫైనరీలు ఈ పెట్రోలియం ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించడం ద్వారా ఎక్కువ లాభం పొందుతున్నాయి. దేశీయ మార్కెట్‌కు బదులుగా చమురు ఉత్పత్తులను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని తగ్గించడానికి ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ పన్ను విధించింది. అంతేకాకుండా రష్యా నుంచి తక్కువ ధరకు చమురును దిగుమతి చేసుకుని ఎక్కువ ధరకు విదేశాలకు విక్రయించి లాభాలు పొందుతున్నారు. అయితే విండ్ ఫాల్ టాక్స్ తగ్గించడం వల్ల చమురు మార్కెటింగ్ సంస్థలకు లాభమని, ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం ఉండదని కొందరు చెబుతున్నారు.




## శాంటియాగో మార్టిన్‌పై ఇడి నజర్

**ముంబై, మే 16:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 2002 మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) నిబంధనల ప్రకారం లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ రూ.457 కోట్ల విలువైన చర, స్థిరాస్తులను స్తంభింప చేసింది. లాటరీ రారాజు నివాసాలు, కార్యాలయాల్లో మే 11, 12 తేదీల్లో సోదాలు జరిగాయి. మార్టిన్ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని ఈడీ ఆరోపించింది. మార్టిన్, ఇతరులపై పిఎంఎల్‌ఎ కింద కేసు నమోదు చేశారు. కోయంబత్తూరులోని ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ రిజిస్టర్డ్ ఆఫీస్ ప్రాంగణాన్ని, సిక్కిం లాటరీల మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ శాంటియాగో మార్టిన్ నివాస ప్రాంగణాన్నే కాకుండా చెన్నైలోని అతని కుటుంబసభ్యుల వ్యాపారం, నివాసాల్లో ఈడీ సోదా చేసింది. కేరళ రాష్ట్రంలో సిక్కిం ప్రభుత్వ లాటరీల విక్రయాలకు సంబంధించి వివిధ శిక్షార్హమైన నేరాలకు సంబంధించి సిబిఐ తుది నివేదిక ఆధారంగా మనీలాండరింగ్ దర్యాప్తు ప్రారంభించింది. పిఎంఎల్‌ఎ పరిశోధనల నుంచి ఎస్.మార్టిన్, అతని అసోసియేట్ కంపెనీలు అండ్ సంస్థలు సిక్కిం ప్రభుత్వానికి ప్రైజ్-విజేత టిక్కెట్ల క్లెయిమ్‌ను పెంచి రూ.910 కోట్ల మేరకు చట్టవిరుద్ధంగా లాభపడ్డాయని కనుగొన్నారు. విలువైన చరాస్తులను స్తంభింపచేయడానికి పిఎంఎల్‌ఎ కింద ఆదేశాలు జారీచేశారు. ఫిక్స్‌డ్‌డిపాజిట్లు, మ్యూచువల్‌ఫండ్స్‌తో సహా రూ.157.7 కోట్లు, రూ.299.16 కోట్లు విలువైన స్థిరాస్తి పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



## సెల్లర్ ఫీజులతో అమెజాన్ బాదుడు

**ముంబై, మే 16:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కొన్ని కేటగిరీ వస్తువులకు సెల్లర్ ఫీజును పెంచింది. దుస్తులు, బ్యూటీ, కిరాణా, ఔషధాలు వంటి వివిధ రకాల వస్తువులపై విదించే సెల్లర్ ఫీజును సవరించింది. మే 31 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ ఫీజు పెంచడం వల్ల ఆ భారాన్ని విక్రేతలు వినియోగదారుల నుంచి వసూలు చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమెజాన్‌తో తమ వస్తువులను విక్రయించినందుకుగానూ విక్రేతల నుంచి కొంత మొత్తాన్ని అమెజాన్ వసూలు చేస్తుంది. ఇది ప్రతి కేటగిరీలో ఒక్కోలా ఉంటుంది. అమెజాన్ ప్రస్తుతం రూ.300 లోపు ఉన్న హెయిర్‌కేర్, బాత్, బ్యూటీ, షవర్ ఐటమ్స్‌కు 7శాతంగా ఉన్న ఫీజును 22.5 శాతానికి పెంచుతున్నట్లు అమెజాన్ ప్రకటించింది. మూలికలు, మసాలా దినుసులపై తక్కువ మొత్తంలో కొనుగోళ్లకు ఫీజును తగ్గించింది. అదే ఎక్కువ మొత్తంలో కొనుగోళ్లపై మాత్రం ఫీజును పెంచింది. కస్టమర్లకు చేసే తిరిగి చెల్లింపుల ఫీజును కూడా కొన్ని సందర్భాల్లో 40శాతం వరకు సెల్లర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. భారత్‌లోని తనకున్న వివిధ వ్యాపారాల్లో 500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నివేదిక ప్రకారం తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్, మానవ వనరులు, సపోర్ట్ ఫంక్షన్‌ల నుంచి ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సమాచారం. ఈ తాజా తొలగింపులు మార్చి 2023లో చేసిన 9వేల ఉద్యోగాల కోత ప్రకటనలో భాగమని అమెజాన్ తెలిపినట్లు తెలిసింది. మార్చిలో అమెజాన్ తన క్లౌడ్ సేవలు, ప్రకటనలు, ట్విచ్ యూనిట్ల నుంచి మాంద్యం భయాల కారణంగా దాదాపు 9వేల ఉద్యోగాలను తగ్గించేందుకు నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత కంపెనీ సుమారు 18వేల మంది ఉద్యోగులను తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా కంపెనీ గణనీయమైన మొత్తంలో ఉద్యోగుల్ని తీసుకుంది. అయితే అనిశ్చిత ఆర్థిక వ్యవస్థతో ఉద్యోగుల కోత తప్పలేదని కంపెనీ తెలిపింది. 'మేము నివసించే అనిశ్చిత ఆర్థిక వ్యవస్థ, సమీప భవిష్యత్తులో ఉన్న అనిశ్చితి కారణంగా మేము మా ఖర్చులు, హెడ్‌కౌంట్‌లో మరింత క్రమబద్ధీకరించాలని ఎంచుకున్నాము' అని సిఇఒ ఆండీ జాస్సీ ఉద్యోగులకు జారీచేసిన మెమోలో పేర్కొన్నారు.




## కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించిన గూగుల్

**న్యూఢిల్లీ, మే 16:** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం కారణంగా దిగ్గజ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా గూగుల్ కూడా ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ చేపట్టింది. యూట్యూబ్ వివిధ సేవలకు మద్దతిచ్చే దాని కాంట్రాక్ట్ వర్క్‌ఫోర్స్‌ను గూగుల్ తగ్గిస్తోంది. బిజినెస్ ఇన్‌సైడర్ ప్రకారం ప్రభావితమయ్యే కార్మికులు ప్రధానంగా యూట్యూబ్‌కి పనిచేసేవారే అని తెలుస్తోంది. వీరంతా యూట్యూబ్ సోషల్ మీడియా ఖాతాలకు సంబంధించిన పనులను నిర్వహిస్తారు. గూగుల్ జనవరి నెలలో కంపెనీ పేరోల్‌లో ఉన్న తన ఉద్యోగులను తొలగించడం ప్రారంభించింది. సెర్చ్ దిగ్గజం దాదాపు 12వేల మంది ఉద్యోగుల ఉద్యోగాలను తొలగించింది. కాగ్నిజెంట్ తన మొత్తం శ్రామిక శక్తిలో దాదాపు ఒక శాతం ఉన్న 3,500 మంది ఉద్యోగులను రెండేళ్ల వ్యవధిలో తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఐటి కంపెనీ పొదుపును పెంచుకోవడానికి కార్యాలయ స్థలాన్ని కూడా ఆప్టిమైజ్ చేస్తుంది.




# వాణిజ్యం

## వొడాఫోన్‌లో 11వేల మంది ఇంటికి..

**ముంబై, మే 16:** అంతర్జాతీయ కంపెనీలు వరుసగా ఉద్యోగాలకు కోతలు పెడుతున్నాయి. అమెజాన్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 18వేల మందిని తొలగించగా, మరో 9వేల మందిని కూడా ఇంటికి పంపించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందులో భారత్ నుంచే 500 మంది ఉన్నారు. దీనికి తోడు ఇప్పుడు బ్రిటిష్ టెలికం జెయింట్ వొడాఫోన్ కూడా 11వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. కంపెనీ షేరు ధర రెండు దశాబ్దాల కనిష్ట స్థాయికి పడిపోయిన సమయంలో ఈ నిర్ణయం వెలువడడం విశేషం. పోటీతత్వాన్ని పెంచుకునేందుకు, కస్టమర్ల సేవల అనుభవాన్ని పెంచేందుకు పునర్ నిర్మాణంపై దృష్టిపెడతామని వొడాఫోన్ ప్రకటించింది. కంపెనీ వ్యయాలను పెద్ద మొత్తంలో తగ్గించుకోవడం ఉద్యోగుల తొలగింపునకు కారణంగా ఉంది. సులభంగా, చురుగ్గా సంస్థ నిర్మాణం ఉండాలని కోరుకుంటున్నట్లు వొడాఫోన్ నూతన సిఇఒ మార్గరిటా డెల్లా వల్లే తెలిపారు. ఆమె గత నెలలో వొడాఫోన్ కొత్త సిఇఒగా నియమితులయ్యారు. 'నా ప్రాధాన్యం కస్టమర్లు, సులభత్వరం, వృద్ధి. సంస్థను మరింత సరళంగా మార్చేస్తాం. సంక్లిష్టతలను తగ్గించి పోటీతత్వాన్ని పెంచుతాం. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడంపై వనరులను వినియోగిస్తాం అని ప్రకటించారు. 11వేల మందిని తొలగించడం అనేది వొడాఫోన్ చరిత్రలోనే అతిపెద్ద కోత కావడం విశేషం. వొడాఫోన్ నిర్ణయం భారత్‌లోని వొడాఫోన్ ఐడియా ఉద్యోగులపై ఎలాంటి ప్రభావం పడదు.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. ఏ దశలోనూ సూచీలకు కొనుగోళ్ల మద్దతు దొరకలేదు. చివరికి సెన్సెక్స్ 413.24 పాయింట్లు క్షీణించి 61,932.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 131.95 పాయింట్లు నష్టపోయి 18,266.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.21 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్‌కంపెనీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, సన్ ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నాలుగవ త్రైమాసికంలో వెసువియస్ ఇండియా ఫలితాలు ఇన్వెస్టర్లను మెప్పించడంతో మంగళవారం ఈ షేరు 20శాతానికిపైగా పెరిగి రూ.2,268.80 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుపై ఎంపిఎస్ లిమిటెడ్ రూ.20 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఈ షేరు 20శాతం ర్యాలీ తీసి 1082 రూపాయల వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.